మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే, మరొకటి పిశాచి. ఇందులో మరో వాదనకు తావు లేదు. మద్యపానాన్ని పోషిస్తూ ఆదాయవనరుగా మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొంతలో కొంత నియంత్రించేందుకు ప్రయత్నం చేయడం హర్షించదగ్గ పరిణామం. ధూమపానాన్ని నియంత్రించేందుకు చట్టాలు చేస్తున్నారు. నిబంధనలను విధిస్తున్నారు. కానీ అమలు గురించి అంతగా పట్టించుకోకపోవడంతో పరిస్థితి చేయిదాటిపోతున్నదేమోననిపిస్తున్నది. చుట్టా, బీడీ, సిగరెట్, గుట్కా, ఏ పేరుతో పిలిచినా పేర్లలో వ్యత్యాసాలే కానీ, వాటికి మూలం పొగాకు. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు,అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండోస్థానానికి చేరుకున్నదంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా పరిణమించిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పొగతాగేవారే కాదు, వారు పీల్చి వదిలేసిన పొగను పీల్చుతున్న పరిసరాల వారిపై కూడా ఈ ప్రభావం తీవ్రంగా చూపుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించినంత వరకు దాదాపు ఇరవై కోట్లమంది పొగాకుకు అలవాటు పడ్డట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం, సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదమూడు, పధ్నాలుగు ఏళ్ల వయసు నుండి ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా ఈ పొగాకు కారణంగా కోట్లాది మంది రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. పొగాకు వినియోగం కారణంగా ఆగ్నేయాసియాలో గంటకు 150 మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ గతంలో వెల్లడించింది. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విషవాయువులున్నట్లు గుర్తించారు. వీటి కారణంగా అనేకవ్యాధులు సంక్రమిస్తున్నాయి. పురుషుల్లో వచ్చే కేన్సర్‌లో నలభైశాతానికి, మహిళల్లో పదిహేను శాతానికి,నోటికేన్సర్లు అయితే డెబ్బైఐదు శాతానికి పొగాకే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడి ఆ తర్వాత మాను కున్నా దాని ప్రభావం రెండు, మూడుదశాబ్దాల పాటు కొనసాగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన పొగాకును పారద్రోలేందుకు కేంద్రపాలకులు 2003లోనే శ్రీకారం చుట్టారు. అప్పట్లో తెచ్చిన చట్టం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించడంతోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా పొగాకు ప్రకటనలకు బ్రేక్ వేసింది.ఇందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అవేమీ ఆలోచించకుండా బీడీ కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ,శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో లక్షలాది మంది కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగిరోడ్లపైకి వచ్చారు.బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తుందనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుసేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమే అనిపిస్తున్నది. దీంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఆ ఉత్తర్వులను అమలు చేయడం సాధ్యంకాదని, మహారాష్ట్ర, బీహార్, తదితర రాష్ట్రాలు తేల్చి చెప్పాయి. ఢిల్లీ, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాలు గడువును పొడిగించుకున్నాయి. చట్టంలో కూడా లోపాలున్నట్లు విమర్శలున్నాయి. ప్రభుత్వం నోటీసులో పేర్కొన్న బహిరంగ ప్రదేశాల్లో రోడ్లు లేకపోవడం పెద్ద లోపంగా కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నది. అంతేకాదు ఈ చట్టాన్ని అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం కూడా లేదు. అసలు ఒకవ్యవస్థే లేదని చెప్పొచ్చు. ఇక పొగాకు ఉత్పత్తులపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా యేటా ముప్ఫైవేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతుందని అంచనా.లక్షలాది మంది రైతులు పొగాకును సాగు చేస్తున్నారు. ప్రభుత్వమే ప్రోత్సాహకాలు ఇచ్చి మరీ పొగాకు పంటను రైతులతో సాగు చేయించే అలవాటు చేయించారు. రైతులతోపాటు మరెందరో రైతుకూలీలు దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అవేమీ పట్టించుకోకుండా చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై వివిధ పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు యేటా వసూలు చేసుకుంటున్నారు.ఎక్కడపడితే అక్కడ ఈ ఉత్పత్తులను అమ్ముతున్నారు. దేవాలయాలు, పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల సమీపంలో అమ్మకాలు జరుగుతున్నాయి. మంచినీళ్లు దొరకని ప్రదేశాలు ఉన్నాయేమోకానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు లేవు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను వినియోగాన్ని నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది.

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనెడీ

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

# ప్రజావాక్కు



## ముందు కిరాణం.. లోన మందు పురాణం

దేశానికి పల్లెలు పట్టుగొమ్మల లాంటివి.దేశ అభివృద్ధిలో వాటి భాగస్వామ్యం ఎనలేనిది.అలాంటి పచ్చని పల్లెల్లో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉపాధి పేరిట కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసి అందులో విచ్చలవిడిగా అర్థరాత్రిదాకా మద్యంవిక్రయిస్తున్నారు. ముందు కిరాణం, లోనమందు పురాణం నడిపిస్తున్నారు. దేశానికి వెన్నెముక అయిన యువత అత్యధికంగా దానికి బానిసవుతోంది. ఎప్పుడూ అందుబాటులో ఉండడంతో రాత్రి, పగలు తేడా లేకుండా తాగేసి ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు. అంతేకాక దానివల్ల కొన్నికుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తాగి ప్రమాదాల్లో గాయపడి,మరణించి తల్లిదండ్రులకు శోకం మిగులుస్తున్నారు. నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతామన్న తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో బెల్ట్‌షాపులను నిర్మూలించాలి. అదేవిధంగా ఎపిసర్కారు సైతంఇలాంటి చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జి.ఓ.లో రోడ్లపైన రోడ్డుకిరువైపులా ర్యాలీలు, సభలు జరపకూడదని చెప్పడం పాలకుల నిరంకుశ పోకడలకు పరాకాష్ఠ. అమరావతి రైతుల పాదయాత్రకూ ఇలాగే అడ్డంకులు సృష్టించి అభాసుపాలయ్యారు.గతంలో ఎన్నడూ, ఏ ప్రభుత్వంలో విధించని నిర్బంధాలు పాలకుల చేతకానితనం, వైఫల్యం, కుతంత్రపు ఆలోచనలకు అద్దంపడుతున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా పోలీసు నియామకాలు లేవు. ఉన్న పోలీసులు రాజకీయ ఒత్తిళ్లతో శాంతిభద్రతలు కాపాడడంలో చేష్టలుడిగి చేతులెత్తేశారు. ఈ జి.ఓ.ల ప్రహసనం ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం దిక్కుతోచక చేస్తున్న వెకిలి చేష్టలుగానే భావించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పన్నులు కట్టడమెందుకు?

కొద్దిరోజులు రోడ్లు బాగోలేకపోతే నష్టమేమీలేదని అధికార పార్టీ శాసనసభ్యులొకరు వ్యాఖ్యానించడం వారి బాధ్యతారాహిత్యానికి అద్దంపడుతున్నది. కొత్తరోడ్లు ఎలాగూ వేసే పరిస్థితిలేదు. ఉన్నరోడ్లు కూడా సరిగాలేకపోతే ప్రభుత్వం ఉన్నది ఎందుకు? ఇక ప్రజలు పన్నులు కట్టడమెందుకు? ఇటువంటి వారిని ప్రజలు ఎన్నుకోవడం పెద్ద తప్పు అని చెప్పాలి.అభివృద్ధికితోడ్పడని నాయకులను ఎన్నుకోకూడదు. ప్రజాధనం వృధా తప్ప ఒరిగేదేమీ ఉండదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నోట్లరద్దు పద్ధతిగానే జరిగిందన్న కోర్టు..

రెండువేలపదహారు నవంబరు 8న ప్రధాని ప్రకటించిన నోట్ల రద్దుపై వ్యాజ్యాలని విన్న అత్యున్నత న్యాయస్థానం ఆ ప్రక్రియలో ప్రభుత్వం పరిధి మీరడం లాంటిదేమీ లేదని, అంతా పద్ధతి ప్రకారమే జరిగిందని తీర్పు వెలువరించింది. నలుగురు న్యాయమూర్తులుఇదేఅభిప్రాయం వెలిబుచ్చగా,ఒక్కరు మాత్రం సరికాదంటూ విభేదించారు.న్యాయస్థానం మద్దతు ప్రభుత్వానికి కొంచెం ఊరట. ఒకవేళ ఆ ప్రక్రియని న్యాయస్థానం తప్పుపట్టి ఉన్నావాస్తవంలో పెద్దప్రభావం ఏమీఉండేది కాదు. కానీ ప్రభుత్వం వైపు నుండి తప్పు జరిగినట్లు భావన స్థిరపడిపోయేది. ఎప్పుడో జరిగిపోయిన నిర్ణయం. పర్యవసానాలు కూడా అనుభవమైపోయాక అది తప్పోఒప్పోఅన్నది కేవలం మేధో మధనం కోసమే. అయినా విధానపరమైన నిర్ణయాల్లో న్యాయస్థానం ఎటూజోక్యం చేసుకోదు. నోట్లరద్దు విషయంలో రిజర్వు బ్యాంకుని సంప్రదించకుండా ఏకపక్షంగా హఠాత్తుగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని పిటిషనర్ల వాదన.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## టిఆర్టీకై నిరుద్యోగుల పడిగాపులు

వివిధ రకాల ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం డి.ఎడ్ బి.ఎడ్ అభ్యర్థులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ నియామక పరీక్ష టిఆర్టీ విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంది. టెట్ అన్ని పరీక్షల కంటె ముందు నిర్వహించి టిఆర్టీకి మార్గం సుగమం చేసామని పేర్కొని ఎనిమిది నెలలు కావస్తున్నా టిఆర్టీ జాడే లేదు. వివిధ రకాల ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇస్తూ నోటిఫికేషన్లు కూడా జారీ చేస్తున్నారు. కానీ ఇంతవరకు టిఆర్టీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం బాధాకరం.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, జనగాం జిల్లా

## ప్రభుత్వ ఆస్పత్రులను పునరుద్ధరించాలి

ప్రస్తుత సమాజంలో ప్రజలు దేవుడిగా భావించే వైద్యులు కార్పొరేట్ ఆస్పత్రులలో అనవసరమైన మందులు, పరీక్షల పేరుతో లూటీ చేస్తున్నారు. వైద్యులు సైతం దళారులను నియమించుకొని వైద్యాన్ని దందాగా మార్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అంటే ప్రాణాలతో చెలగాటంగా మారింది. ప్రైవేట్ ఆస్పత్రులపై ఉన్న నమ్మకాన్ని ఆసరాగా తీసుకుని అందిన కాడికి దండుకుంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్పత్రులను పునరుద్ధరించాలి.

-పుప్పాల నవీన్ పటేల్, మహబూబాబాద్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పంచాయతులు బలపడితేనే గ్రామస్వరాజ్యం

*స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది. తద్వారా ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని చెప్పకతప్పదు. అది జరగాలంటే 2018లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని పునః పరిశీలించి 73వ రాజ్యాంగ సవరణస్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న నిబంధనలను తొలగించాల్సిందే. ఆదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం దేశానికి వెన్నెముకగా కొనసాగుతున్న గ్రామాల అభివృద్ధిని పణంగా పెట్టరాదు.*



నీలం సంపత్

భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌ను సవరిస్తూ చేసిన 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలలో మొదటిదైన గ్రామపంచాయతీ వ్యవస్థ బలోపేతానికి 1992లోనే పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. 1993 నుండి అమలు చేస్తున్న సదరు చట్టం ద్వారా గ్రామస్థాయిలో 29 రకాల మౌలిక సదుపాయాల కల్పన బాధ్యత రాష్ట్రాలదే. ఈ చట్టానికి తోడుగా రాష్ట్రాలకు సైతం పంచాయతీ రాజ్ చట్టాలను రూపొందించుకునే వెసులుబాటు ఉన్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్రం 2018లో నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని జారీ చేయడం జరిగింది. ఈ చట్టం 73వ రాజ్యాంగ సవరణకు తూట్లు పొడుస్తూ జిల్లాపరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని పంచాయతీరాజ్ రంగ నిపుణులనుకుంటున్నారు.ఎందుకంటే ఈ చట్టం ప్రత్యక్ష ఎన్నికలద్వారా ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లపై అధికారులు హరితహారంలో మొక్కలు నాటలేదనో, నర్సరీలు పెంచట్లేదనో మరో కారణంతోనో వారి చెక్‌పవర్ రద్దుచేయడం, సస్పెండ్ చేయడం, శాశ్వతంగా పదవి నుండి తొలగించడం లాంటి అప్రజాస్వామిక చర్యలు తీసుకునే చట్టపరమైన వెసులుబాటును కలిగిస్తూ వారి గౌరవానికి భంగం కలిగిస్తున్న వైనం ప్రజాస్వామ్యవ్యవస్థ స్ఫూర్తికే విరుద్ధంగా చెప్పకతప్పదు. కలెక్టర్ లోకల్ బాడీస్ (అడిషనల్ కలెక్టర్) రూపంలో ఓ ప్రత్యేక అధికార వ్యవస్థను సృష్టించి వారిని నేరుగా కలెక్టర్లకు అనుసంధానం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తితో ఏర్పాటైన పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి అవసరమైన భూసేకరణతోపాటు నర్సరీలపెంపకం, రైతువేదికల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, స్వర్గధామాలు, చెత్త డంపింగ్ యార్డులూ, చెత్తశుద్ధి ప్లాంట్లు,ఎండబెట్టే కల్లాల కోసం అవసరమైన భూములనూ, లక్షలాది రూపాయల నిధులను ప్రభుత్వం సమకూర్చకుండానే నిర్దిష్ట కాలవ్యవధితో వాటిని పూర్తి చేయాలని, లేనిపక్షంలో మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని లేదా పదవుల్లో నుండి తొలగిస్తామని అధికారులు సర్పంచ్‌లపై చేస్తున్న ఒత్తిడితోనే సర్పంచ్‌లు తమ వ్యక్తిగత ఆస్తులను సైతం తాకట్టు పెట్టి వారి వారి గ్రామపంచాయతీలలో సదరు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి అధికారులు వారికి పెట్టిన టార్గెట్లను పూర్తి చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో తమ కుటుంబాలను అప్పులపాలు చేసుకుంటూ గ్రామపంచాయతీల అభ్యున్నతికి వెన్నెముకగా మారి వాటి పురోభివృద్ధికి ఊపిరులూదుతున్న సర్పంచ్‌లకు నెలలు, సంవత్సరాలు గడిచినా వారు ఖర్చు చేసిన పదేసి, ఇరవైయేసి లక్షల రూపాయల నిధులను తిరిగి వారికి చెల్లించకపోవడం బాధాకరం. ఫలితంగా సర్పంచ్‌లు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నియామకం జరిగి నాలుగైదేళ్లయినా తమ సర్వీసులు రెగ్యులరైజ్ కాక రోజూ 33 రిజిష్టర్లలో తగు నమోదులతో తమపై రాజకీయ నాయకులు, బ్యూరోక్రసీ చేస్తున్న ఒత్తిళ్ల మూలంగా అధిక పనిభారంతో ఉద్యోగ భద్రత కొరవడి విపరీతమైన మానసిక ఒత్తిళ్లతో కొంతమంది, విధి నిర్వహణను కొనసాగించే క్రమంలో రహదారి ప్రమాదాలకు గురవుతూ మరికొంతమంది ఇప్పటికి దాదాపు 37 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రాణాలు కోల్పోయిన వైనం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరికి దర్పణంగా భావించకతప్పదు. రాజకీయ పార్టీల ప్రమేయమే లేకుండా రాజకీయాలకు అతీతంగా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడే సర్పంచ్ ఆ గ్రామ స్థానికుడిగా, నాయకుడిగా రాజకీయాలకతీతంగా ఆప్రాంత అభివృద్ధి కోసంకృషి చేయాలంటే రాష్ట్రంలో పాలనాపగ్గాలను చేపట్టిన రాజకీయ పార్టీలు రాజ్యాంగ స్ఫూర్తితో అందుకు సహకరించాలి. కాని ఆచరణలో ఏ గ్రామాల సర్పంచులైతే తమ పార్టీతో సఖ్యతలో ఉంటున్నారో వారి గ్రామాల అభ్యున్నతికి మాత్రమే ప్రభుత్వాలు సహకరిస్తున్నాయనిమిగతా వారికి అవసరమైన నిధులివ్వక వేధింపులకు గురిచేస్తున్నాయని స్థానిక సంస్థల నిపుణులంటున్నారు. మరోవైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయలోపం, రాజకీయ వైరుధ్యాలు కూడా గ్రామాల అభివృద్ధికి శాపంగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.ఎన్ని రాజ్యాంగ సవరణలు చేసినాసర్పంచులే కేంద్ర బిందువుగా గ్రామ సభల తీర్మానాలతో గ్రామాల అభివృద్ధికి పునాదులు పడడం లేదు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, మంత్రులే గ్రామపంచాయతీల పాలనలోచక్రం తిప్పుతున్న వైనంతో గ్రామ పంచాయతీలు పరాన్నజీవులుగా కాలం వెళ్లిబుచ్చాల్సి వస్తోంది.



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గుర్తించిన పనుల స్థానంలో రైతుకల్లాలు, రైతు వేదికలు,నర్సరీలకు సంబంధించిన పనులు చేయడమే కాకుండా గ్రీన్ కాంపొనెంట్ పేరుతో సదరు నిధులలో 10 శాతాన్ని హరితహారం పనుల కోసం ఉపయోగించుకోవడం కోసం డిజిటల్ కీ ద్వారా చేసిన నిధుల మళ్లింపు నిబంధనల ఉల్లంఘనేనని తెలంగాణ గ్రామపంచాయతీ సర్పంచుల ఛాంబర్ ఆరోపిస్తోంది.అటవీశాఖ అధికారుల లెక్కలప్రకారమే తొలి మూడు సంవత్సరాలలో హరితహారం కోసం ఖర్చు 2,359 కోట్ల రూపాయలలో 1479 కోట్ల రూపాయలు అంటే 62 శాతం నిధులు చట్టవిరుద్ధంగా బదలీ చేయబడిన వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో నిన్నగాక మొన్న నిబంధనలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ నిధుల నుండి రైతు కల్లాల నిర్మాణం కోసం మళ్లించిన 153 కోట్ల రూపాయలను తమకు రీయింబర్స్ చేయాల్సిందిగా కేంద్రప్రభుత్వం తెలంగాణరాష్ట్ర ప్రభుత్వానికి తాఖీదులు పంపడం గమనార్హం. 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపు కన్నా ముందు రాష్ట్ర ప్రభుత్వ నిధుల మళ్లింపు వ్యవహారాన్ని పసిగట్టిన కేంద్రం తాము గ్రామీణాభివృద్ధికి కేటాయించబోయే నిధులను కేటాయించడానికి పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో భాగంగా ప్రత్యేక ఖాతాలను తెరిస్తేనే నేరుగా నిధులను నిర్దేశిత లక్ష్యాల సాధనకోసం సదరు ఖాతాలలోకి చేరేలా చర్యలు తీసుకుంటామని ఎనిమిది నెలల క్రితమే తేల్చిచెప్పింది. రాష్ట్రంలో 33 జిల్లాల్లో విస్తరించి ఉన్న 12751 గ్రామపంచాయతీలు వివిధ కారణాల వల్ల ఈ ఖాతాలను తెరవనందున ఈ రోజువరకు నిధులు కేటాయింపులు జరగలేదు. అయినప్పటికీ 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి గ్రామపంచాయతీలు చేసిన తీర్మానాల ఆధారంగా ఎన్ఆర్ఇజిఎస్‌లో భాగంగా చేయాలనుకున్న సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి 60 శాతంగా ఉన్న లేబర్ కాంపోనెంట్‌కు సమన్వయం చేయడానికి 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌తో పనులు పూర్తి చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనొచ్చుననే సదుద్దేశంతోపాటు అధికారులు, రాజకీయనాయకుల ఒత్తిళ్లతో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులను సర్పంచ్‌లే తమ వ్యక్తిగత నిధులతో ప్రారంభించడం అనివార్యమైంది. కేంద్ర ప్రభుత్వం తమ నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వకుండా నేరుగా గ్రామపంచాయతీల ఖాతాలకు చేరవేయాలని తీసుకున్న నిర్ణయానికి ప్రతిచర్యగా స్టేట్ ఫైనాన్స్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ద్వారా గ్రామపంచాయతీలకు సమకూర్చాల్సిన నిధులను నిలిపివేయడం ప్రతీకార చర్యగా పరిగణించకతప్పదు. మరోవైపు ఆర్థిక వనరుల కొరతతో సతమతమవుతున్న సదరు గ్రామపంచాయతీలు వివిధ పన్నులను విధించడం ద్వారా రాబడిని పెంచుకునే అవకాశమే లేకుండా రాష్ట్రప్రభుత్వమే టి.యస్-బి.పాస్ ద్వారా గ్రామాలలో భవనాల నిర్మాణాలకు సంబంధించిన అనుమతి పన్నులతోపాటు స్టాంప్‌డ్యూటీ, మినరల్ ఫీజులను సైతం నేరుగా సేకరిస్తూ గ్రామపంచాయతీల ఆదాయవనరులకు గండికొడుతోంది.ఇక గ్రామ పంచాయతీలకు రాబడి మార్గంగా కేవలం ఇంటిపన్ను తప్ప ఇంకో మార్గం లేదు.ఈ నేపథ్యంలో జాతిపిత మహాత్మాగాంధీ గారన్నట్లు స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది. తద్వారా ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని చెప్పకతప్పదు. అది జరగాలంటే 2018లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని పునః పరిశీలించి 73వ రాజ్యాంగ సవరణస్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న నిబంధనలను తొలగించాల్సిందే. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం దేశానికి వెన్నెముకగా కొనసాగుతున్న గ్రామాల అభివృద్ధిని పణంగా పెట్టరాదు. ప్రజాక్షేత్రంలో గ్రామాలకు ప్రథమ పౌరులుగా వ్యవహరించే సర్పంచుల స్వయం పాలన అధికారాన్నిగౌరవిస్తూ వారి నేతృత్వంలోనే గ్రామాల అభ్యున్నతికి జరుగుతుందనే సత్యాన్ని గ్రహిస్తూ అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చాల్సిన బాధ్యతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. ●

# చైనా,రష్యా కొత్త ఒరవడులు

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, చైనాకు దగ్గర కావడమా లేక చైనాయే రష్యాకు దగ్గర అవుతుందా అని తెలియాలంటే ఇద్దరి స్నేహం ఎంత కాలం ఉంటుందో చెప్పలేం. రష్యా చైనాతో ఒప్పందాలు చేసుకోవడం దరిమిలా భారత్ ప్రయోజనాలు దెబ్బతినవు. ఎటొచ్చి చైనాతోనే రష్యాకు ఇబ్బందులు పరిణమించే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే రష్యా, భారత్‌ల స్నేహం ఎన్నో ఏళ్ల నుంచి కొనసాగుతోంది. భారత్‌ను వదులుకోవడం సుతారము రష్యాకు ఇష్టం ఉండదు. కానీ చైనా అలా కాదు భారత్‌తో కయ్యానికే కాలుదువ్వే పరిస్థితి. రెండు దేశాల మధ్య ఎన్నో ఉద్రిక్తతలు వచ్చాయి. సరిహద్దుల్లో అలజడులు, చొరబాటు చర్యలు ఉన్నాయి. ఒక్కోసారి దేశాల మధ్య కాల్పులు కూడా జరుగుతుంటాయి. రెండు దేశాలు కాల్పులు కాని, అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోమని పంచశీల ఒప్పందం 1954 లో చేసుకున్నాయి. అయితే చైనా ఒప్పందాన్ని తుంగలో తొక్కి భారత్‌పైకి దాడికి ఉపక్రమించి భారత్‌ను దెబ్బతీసింది. ఇది భారత్‌తో చైనా చేసుకున్న ఓ ఒప్పందం. అయితే రష్యా,చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఎంతవరకు మెరుగుపడతాయో చెప్పలేం. 2023లో రెండు అగ్రరాజ్యాలు వీడియో లింక్ ద్వారా సమావేశం కావడం ఇదే ప్రథమం. ఈ సందర్భంగా పుతిన్‌రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారం, స్థిరత్వం, సైనిక మొదలగు అంశాలు చర్చకు వచ్చాయని వాటిని బలోపేతం చేస్తామని చెప్పారు. రెండు దేశాల సహకారమే మా ముందున్న లక్ష్యం అని ఇరువురు పేర్కొన్నారు. ఈ దిశలో సమన్వయం పెంచుకోవాలని, దేశ ప్రజలకు ఉపయుక్తమైన ప్రయోజనాలు, సంబంధాలు మెరుగుపరుచుకోవాలని పునరుద్ఘాటించారు. పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడం దృష్ట్యా సైనికసహకారాన్ని విస్తరించుకోవాలనే కోరిక వ్యక్తం చేశారు.



విశ్వంలో దేశాల మధ్యపెరుగుతున్న ఉద్రిక్తతలు నేపథ్యంలో రష్యా,చైనాలు ముందుకు వచ్చి శాంతిస్థాపనకు కృషి చేయడమే మా లక్ష్యం అని చెప్పారు. రష్యా, చైనా సంబంధాలలో సైనిక కూటమి అనేది ఒక ప్రత్యేకతను సంతరించుకుందని ఇరువురి మధ్య సాయుధ దళాల సహకారం, దృఢతరం కావాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. చైనా అందుకు ఒక అడుగు ముందుకు వేసి రష్యాతో వ్యూహాత్మక సహకారాన్ని పెంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్‌పై దాడి చేయడం సబబేనని పేర్కొంది. ఆ దాడిని ఖండించడానికి కూడా నిరాకరించింది. ఉద్రిక్తతలు సృష్టించి ఇప్పుడు శాంతి చర్చలు అంటే సమస్య పరిష్కారం కాదని చైనా పేర్కొంది. రష్యా, ఉక్రెయిన్ దేశాలను నిశితంగా పరిశీలిస్తే ఇక శాంతి చర్చలు ఉండవని స్పష్టమవుతోంది. ఉక్రె యిన్‌కు చెక్ పెట్టాలని రష్యా, చైనాతో సంబంధాలు పటిష్ట పరుచుకుందని తెలుస్తోంది. అదేవిధంగా చైనా కూడా అమెరికా తో విభేదించి రష్యాను మిత్ర దేశంగా పేర్కొంటూ రెండు దేశాల సహాయ సహకారాలు అంతర్జాతీయ ఒరవడి కొత్త పుంతలు తొక్కుతాయని పేర్కొన్నారు. క్రెమ్లిన్, బీజింగ్ రెండు కూడా కొత్త ఒరవడి సృష్టించడానికి ఏర్పాటైన సహకారాన్ని దృఢతరం చేస్తామని ప్రకటించారు. రష్యా, చైనా ఒప్పందం, సహకారం భారత్ నిశితంగా గమనిస్తోంది. అటు రష్యా కూడా, చైనాతో సహకారాన్ని ఆశించినా పూర్తి నిబద్ధత చూపలేదు.చైనా మాటలకు అంతుపొంతు ఉండదని రష్యాఆలోచన.ఎందుకంటే భారత్‌తో చేసుకున్న పంచశీల ఒప్పందం తుంగలోకి తొక్కింది. స్నేహమంటే భారత్‌తోనే కొనసాగిస్తామని, రష్యా, భారత్ స్నేహం తిరుగులేదని రష్యా అభిప్రాయంగాఉంది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో రష్యా, ఉక్రెయిన్‌ల యుద్ధం పర్యవసానంగా చైనా ఎటువంటి సహకారం అందిస్తుందోనని రష్యాకు కాసింత అనుమానంగా ఉంది. ఏదిఏమైనా రెండు దేశాలు ఓ కొత్త ఒరవడిని సృష్టించుకున్నాయని చెప్పకతప్పదు. ●

# పింఛన్లు, రేషన్ కార్డులుంటేనే ప్రజాసంక్షేమం

బి.బి.రామకృష్ణారావు

వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది అంటారు. అలాంటి వృద్ధులకు నిబంధనల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది సామాజిక పింఛనులు, రేషన్‌కార్డులు రద్దు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం బాధాకర విషయం. నోటిదగ్గర కూడు లాగేసుకోవడం లాంటిదని లబ్ధిదారులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ మేరకు పింఛను రూ. 2500 నుంచి రూ.2750 వరకు జనవరి నుంచి పెంచడం అభినందించతగ్గదే. పింఛనుదార్లు ఎక్కువగా పేదలు, కింది మధ్యతరగతి వృద్ధులే ఎక్కువగా ఉంటారు. వృద్ధులందరూ ఆత్మగౌరవంతో జీవించడానికి తమ పిల్లల మీద ఆధారపడకుండా అందరికీ పింఛన్లు ఇవ్వాలని సామాజిక వేత్తలు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామ,వార్డు సచివాలయాల అధికారులు జనవరి నుంచి పింఛను రాదని లబ్ధిదారులకు నోటీసులు అందచేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక మందులు లాంటివి ఎలాకొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 300 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నారనో, వెయ్యి చదరపు అడుగుల స్థలంలో ఇల్లు ఉన్నదనో, తమ పిల్లలకు నాలుగు చక్రాల మోటారు వాహనం ఉందనో లాంటి కారణాలతో వచ్చే నెల నుండి పింఛన్లు ఇవ్వమని సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. తమకు సంపాదనే లేనప్పుడు ఈ నిబంధనలు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ నిబందనలు హేతుబద్ధంగా, న్యాయంగా, ధర్మంగా లేవంటున్నారు. పేద, కింద మధ్యతరగతికి చెందిన వారికి సాధారణంగా సొంత ఇండ్లు ఉండవు. ఒకవేళ ఉంటే లబ్ధిదారుల పిల్లలు అంతా ఒకే ఇంట్లో ఉంటే కరెంటు బిల్లు ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. అలాగే శిధిలావస్థలో ఉన్న పురాతన ఇళ్లు సామాన్యులకు ఉంటాయి. ఇల్లు పెద్దదే ఉండవచ్చు. కానీ వాటివల్ల అద్దెలు లాంటి ఆదాయాలు పెద్దగా రావు. పిల్లలు అంతా ఆ ఇంట్లోనే నివాసం ఉండవచ్చు. అలాంటప్పుడు వారు ఎలా అనర్హులు అవుతారనే ప్రశ్న ఉదయిస్తోంది. లబ్ధిదారుల పిల్లలకు నాలుగు చక్రాల మోటారు వాహనాలు ఉంటే పింఛను రద్దు చేస్తామని నోటీసులు ఇస్తున్నారు. ఫీజులు ప్రభుత్వం చెల్లించడంతో సామాన్యులు పిల్లలు కూడా ఏవిధంగా డిగ్రీ పూర్తి చేస్తున్నారు. వారికి ప్రభుత్వాలు ఉద్యోగం ఇవ్వకపోయినా ఏదో



ఒక ప్రైవేట్ ఉద్యోగం వెతుక్కుంటున్నారు. లేనియెడల నాలుగు చక్రాల పాత మోటారు వాహనాన్ని అద్దెకు తిప్పి జీవనం సాగిస్తున్నారు. లక్షో, రెండు లక్షల రూపాయలతో పాత చిన్నకారో, పాతలారీయో, పాత గూడ్స్ వాహనమో కొని లబ్ధిదారులు రిజిస్టర్ చేయించుకుంటున్నారు. వారి పిల్లలకు పెళ్లయి, పిల్లలున్నా పింఛను లబ్ధిదారులు రేషన్ కార్డులోనే వారి పేరు ఉండటంతో పింఛనుకు, రేషన్ కార్డుకు అనర్హులని నోటీ సులు ఇస్తున్నారు. మా పిల్లలు పేరు మీద మోటారు వాహనాలు ఉంటే తమ పింఛనుతోపాటు రేషన్‌కార్డు రద్దు అవడమేమిటో లబ్ధిదారులకు అర్థంకావడం లేదు. ఏదో ఒక పనిచేస్తూ పెళ్లి అయిన తర్వాత రేషన్‌కార్డును పొంది, వృద్ధాప్యంలో రద్దు చేస్తే ఆత్మగౌరవంతో ఎలా బతకాలని అంటున్నారు. రేషన్‌కార్డు రద్దు చేస్తే ఆరోగ్యశ్రీకార్డు కూడా రద్దవుతుంది. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకోవడం సాధ్యంకాదు. ఈ విధంగా హేతుబద్ధంగా లేని నిబంధనల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందికి పింఛన్లు రద్దయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఒక్కో జిల్లాలో సుమారు 10వేల వరకు పింఛను రద్దయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కొన్ని పార్టీలు పింఛన్లు, రేషన్ కార్డులు రద్దుచేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నవరత్నాలకు చెందిన 95 శాతం హామీలు అమలు చేసిన నిబంధనలు పేరుతో కొంత మంది వృద్ధులు పింఛన్లు, రేషన్‌కార్డులు రద్దు చేస్తే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. ఇంతవరకూ ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. అలాంటి కీర్తి పొందిన ప్రభుత్వం వృద్ధుల పింఛన్లు రద్దు చేయడం న్యాయం కాదు. సుమారు 50 సంవత్సరాలు ఏదో ఒక పనిచేసి ఉత్పత్తిలో పాలుపంచుకుని దేశానికి సేవ చేసిన వారికి చివరి దశలో పింఛను, రేషన్‌కార్డు రద్దు చేయడం సంక్షేమ ప్రభుత్వం చేయవలసిన పనికాదు. ధనికులైన ప్రజాప్రతినిధుల పింఛన్లు రద్దు చేసి పేద, మధ్యతరగతి వృద్ధులకు పింఛన్లు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. పింఛను రద్ద చేస్తే పిల్లలు సరిగ్గా చూడక మనో వ్యధతో త్వరగా వృద్ధులు చనిపోయే అవకాశం ఉంది. పింఛను ఇవ్వడం వల్లనే కొంత వరకు పిల్లలు వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూస్తున్నారు. అందరికి పింఛన్లు ఇచ్చి మానవాభివృద్ధి సూచికలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుంటుందని ఆశిద్దాం. ●

# ఆదర్శవంతురాలు సావిత్రిబాయి పూలే: విసి రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 4, ప్రభాతవార్త : మహాత్మాజ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.వర్సిటిలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి, సావిత్రిబాయి పూలే



చిత్రపటానికి వైస్ చాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్,రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి ఆచార్య ఎం.త్రిమూర్తిరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా విద్యకు,సాధికారతకు పునాది వేసిన ప్రప్రదమ మహిళా సంఘ సంస్కర్త అని కొనియాడారు.కార్యక్రమానికి వర్సిటీ వివిధ విభాగాల అచార్యులు పాల్గొన్నారు.

# గుంటూరు సిటీలో అభివృద్ధి పనులు వేగవంతం

## జిఎంసి కమిషనర్ కీర్తి

గుంటూరు నగరపాలకసంస్థ, జనవరి 4, ప్రభాతవార్త : గుంటూరు నగరంలోని 57వార్డుల్లో రూ.150కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అందులో డ్రైన్లు,రోడ్ల నిర్మాణాలకే రూ.70కోట్లు కేటాయించామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు.బుధవారం కమిషనర్ బ్రాడీపేట 1వ లైన్‌లో రూ.50లక్షలతో 600మీటర్ల నిర్మాణం చేసిన సిసిరోడ్డును పరిశీలి ంచి, నాణ్యత, కొలతలను తనికీ చేసి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమీషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతివార్డులో సుదీర్ఘ కాలం నుండి పెండింగ్‌లోఉండి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న పలు రోడ్లు,మెరుగైన ప్రజారోగ్యం కోసం సిసి డ్రైయిన్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.పనుల్లో నాణ్యతా లోపాలు గుర్తిస్తే కాంట్రాక్టర్‌తోపాటు ఇంజనీరింగ్ అధికారులు,ఎమినిటి కార్యదర్శులపై చర్యల తప్పవని హెచ్చరించారు.టెండర్ పొంది అగ్రిమెంట్



ప్రకారం పనులు పక్కాగా జరగాలని,నిర్ధేశిత గడువులోగా పనులు పూర్తిచేసేలా ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని,రఫ్‌ఎం బుక్ ని ఎమినిటి కార్యదర్శులే సిద్ధం చేయాలని ఆదేశించారు.సచివాలయాల వారీగా పనులను ఏమినిటి సెక్రటరీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇంజనీరింగ్ అధికారులకు పనుల పురోగతిపై వివరాలు అందించాలన్నారు.అనంతరం బృందావన్ గార్డెన్స్ మెయిన్‌రోడ్డు ఆక్యుపెన్సీకి దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి,ప్లాన్ ప్రకారం నిర్మాణం ఉంది,లేనిది తనిఖీ చేశారు.సెట్ బ్యాక్‌లు,ర్యాంప్,సెల్లార్,మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు వైడెనింగ్ పోర్షన్ పరిశీలించారు.సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ కార్యదర్శులు ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు టీమ్‌వర్క్‌తో విధులు నిర్వహించాలన్నారు.పర్యటనలో సిటి ప్లానర్ మూర్తి,ఈఈ సుందరామిరెడ్డి,డిఈఈ మహ్మద్ రఫీక్,ఎసిపి బాబురావు,టిపిఎస్ హృదయరాజు,ఏఈలు సునీల్‌కుమార్,అనుష,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ పథకాలు మాకొద్దు ..విద్యుత్ బిల్లులు తగ్గించాలి'



ఎ కొండూరు, జనవరి 4, ప్రభాతవార్త :ఎ కొండూరు మండలం పెద్ద తండా (ఎస్టీ) మహిళ నూతన గ్రామ పంచాయతీలో బుధవారం మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు జారీ చేస్తున్న విద్యుత్ బిల్లులు వేలల్లో వస్తున్నాయని, దీని వల్ల తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని, పింఛన్లు రద్దు చేస్తామని, పింఛన్లు నిలిపివేస్తున్నారని గిరిజన (లంబాడాలు) లబ్దిదారులు నాయకుల ముందు ఆందోళన చెందారు. మాకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాకపోయిన పర్వాలేదు. కరెంటు బిల్లులు మాత్రం తగ్గించండి – మాకు ఇదేం ఖర్మ అంటూ గిరిజన (లంబాడాల) వినియోగదారులు కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు అమర్‌సింగ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జోగిరమేష్ జన్మదిన వేడుక



ఎ కొండూరు, జనవరి 4, ప్రభాతవార్త : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం సందర్శనకు వెళుతున్న సందర్భంగా చీమలపాడు మెయిన్‌రోడ్డు సెంటర్‌లో జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్, వైసిపి సీనియర్ నాయకులు, మోర్ల సాంబశివరావు, చీపు సత్యనారాయణ, గ్రామ వైసిపి అధ్యక్షుడు బెజవాడ నాగకృష్ణ (బాబు), కొంగల రవి, కార్యకర్తలు బుధవారం ఉదయం మంత్రికి స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గంపలగూడెంలోని తోటమూల సెంటర్‌లో నెమలి పర్యటన ముగించుకొని విజయవాడ తిరుగు ప్రయాణంలో భాగంగా రాష్ట్రమంత్రి జోగి రమేష్‌కు గంపలగూడెం జడ్పీటిసి మెంబర్, కోట శామ్యూల్, తిరువూరు ఎమ్మెల్యే పర్సనల్ సెక్రటరీ దద్దనాల రాంబాబు బాలు తదితరులు పాల్గొని స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# గుంటూరు సిఐడి కోర్టు పిపిగా శివప్రసాద్‌రెడ్డి



గుంటూరు లీగల్, జనవరి 4, ప్రభాతవార్త : రాష్ట్రంలో పలు సంచలనమైన కేసులు విచారించే గుంటూరు సిఐడి కోర్టుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గుంటూరు బార్ అసోసియేషన్‌కు చెందిన యువ న్యాయవాది గొట్టం శివప్రసాద్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి హరీష్‌కుమార్ గుప్త ఉత్తర్వులు జారీచేశారు.2002 సంవత్సరం నుండి గుంటూరు జిల్లా కోర్టుల్లో క్రిమినల్,సివిల్,మోటారు వాహన ప్రమాదాల చట్టపరిధిలోని కేసులు,వినియోగదారుల చట్టపరిధిలోని కేసులు చేయడంలో దిట్టగా ప్రసాద్‌రెడ్డి పేరు సంపాదించారు.ఆయన తండ్రి గొట్టం నర్సిరెడ్డి కూడా న్యాయశాఖకు చెందినవారే. ఏలూరు ప్రధాన జిల్లా కోర్టులో పరిపాలనాధికారిగా పనిచేస్తూ ఆయన పదవీ విరమణ చేశారు.సిఐడి కోర్టుకు పిపిగా మూడేళ్ళపాటు ప్రసాద్‌రెడ్డి కొనసాగుతారు.ఈ కోర్టుకు సమర్ధవంతమైన న్యాయవాదిని నియమించారని పలువురు న్యాయవాదులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# విజయవాడ వార్త



# 'స్వాములోరు' పొదుపు పేరుతో రూ.3లక్షలకు టోకరా!

ఎ కొండూరు, జనవరి 4, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం కేంద్రంగా చేసుకొని "స్వాములోరు పొదుపు" పేరుతో ఎ కొండూరు మండలం చీమలపాడు హరిజనవాడకు చెందిన సుమారు 75 మంది దళిత మహిళలకు స్వాములోరు పొదుపు నిర్వాహకులు రూ.3లక్షలకు పైగా టోకరా పెట్టి పత్తా లేకుండా పోయిన స్వాములోరు పొదుపు నిర్వాహకులను బుధవారం దళిత మహిళలు అడ్డగించి పట్టుకున్నారు. ఈ స్వాములోరు పొదుపు నిర్వాహకులు 2019లో ఒక్కో దళిత మహిళ నుండి నెలకు రూ.100 చొప్పున 3 సంవత్సరాల పాటు 75మంది మహిళల వద్ద పొదుపు



స్వాములోరు పొదుపు నిర్వాహకులను నిలదీస్తున్న దళిత మహిళలు

పేరుతో డబ్బు వసూలు చేసి తర్వాత రుణం ఇస్తామని నమ్మబలికి సుమారు 3 సంవత్సరాల తర్వాత ఈ నిర్వాహకులను పొదుపు బాధిత మహిళలు హరిజన వాడ వద్ద పట్టుకొని పొదుపు డబ్బుల విషయమై స్థానిక అంగన్‌వాడీ కేంద్రం వద్ద కూర్చోబెట్టి నిర్వాహకులను నిలదీసి బాధిత మహిళలు ఎదురుతిరిగి తాము రూపాయి రూపాయి పోగు చేసి తాము కట్టిన పొదుపు సొమ్ము చెల్లించి కదలాలని బాధిత మహిళలు ఆగ్రహించారు. తీరా నిర్వాహకులు దళిత మహిళల వద్ద వసూలు చేసిన పొదుపు సొమ్ముపై లెక్కలు వేస్తూ తిరిగి పొదుపు సొమ్ము చెల్లిస్తామని బాధిత దళిత మహిళలకు భరోసా కల్పించారు. కొందరు దళితులు ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. "ఈ స్వాములోరు" గ్రూపు నిర్వాహకులు తిరిగి మాపై కేసులు పెడతామని బెదిరండం ఎంతవరకు సబబని, ఈ విషయంలో తమకు న్యాయం చేసి తమ పొదుపు డబ్బు, స్వాములోరు నిర్వాహకులు తిరిగి చెల్లించే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేసి ఆదుకోవాలని ఎం.మరియమ్మ, సిహెచ్ కౌశల్య తదితర బాధిత దళిత మహిళలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు, జిల్లా పోలీస్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## 'పెద్దనోట్ల రద్దుపై సుప్రీంకోర్టు తీర్పు సరికాదు'

గుంటూరు కల్చరల్, జనవరి 4, ప్రభాతవార్త : చాలాకాలంగా ఎదురుచూస్తున్న పెద్దనోట్ల రద్దుపై సుప్రీంకోర్టు తీర్పు సరికాదని,నోట్లరద్దు సక్రమమేనని ఏ ప్రాతిపదికన నిర్ణయించారో అర్థం కాకుండా ఉందని అవగాహన సంస్థసభ్యులు విమర్శించారు. .పెద్దనోట్ల రద్దును సవాల్ చేస్తూ మొత్తం 58 పిటిషన్లు దాఖలు అయ్యాయని ఈ నిర్ణయం అనాలోచిత నిర్ణయమని కనుక దీన్ని కొట్టివేయాలని పిటీషన్లు పెట్టుకున్న వారికి నిరాశే మిగిలిందని పేర్కొన్నారు.

## పాతవాహనాలకు ఆన్‌లైన్ ద్వారా ఇ-వేలం

గుంటూరు మెడికల్, జనవరి 4, ప్రభాతవార్త : జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఖండమై పనికిరాని 43పాత వాహనాలకు ఆన్‌లైన్ వేలం నిర్వహించనున్నట్లు జిల్వా వైద్య ఆరోగ్యాధికారిణి డాక్టర్ సుమయాఖాన్ ఓ ప్రకటనంలో పేర్కొన్నారు.ఈనెల 10,11,12తేదీల్లో ఆన్‌లైన్ ద్వారా ఈ ఆక్షన్ నిర్వహిస్తామన్నారు. వివరాలకు కొనుగోలు ఏపి.జీఓవి.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

# కుప్పంలో వైకాపా కుతంత్రాలు

## -తెదేపా కోటలోనా మీ కుప్పిగంతులు?: -నారా లోకేష్ ధ్వజం



అమరావతి,జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి రాష్ట్రం నీ జాగిరా జగన్‌రెడ్డి అంటూ.. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేష్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైకాపా పోలీసులు బ్రిటీషు చట్టానికి బూజు దులిపి అర్ధరాత్రి జీఓ విడుదలచేస్తారని, తెల్లారేసరికి ఉల్లంఘిస్తున్నారని చట్టం మీ ఎదుగూరి సందింటికి ఎదురింటి చుట్టమా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు తన నియోజకవర్గంలో పర్యటించేందుకు జగన్‌రెడ్డి ఆక్షలేందని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం కుతంత్రాలన్నింటినీ కుప్పంలో ప్రయోగిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు ప్రచారరథం స్వాధీనం చేసుకున్నారని, తెదేపా కార్యకర్తలను కొట్టిస్తున్నారని విమర్శించారు.. అంతేకాకుండా తెదేపా నేతలను కూడ నిర్బంధించటం హేయమని అన్నారు. తమపై ఎన్నిఅరాచకాలకు పాల్పడినప్పటికీ ప్రభుత్వంపై ఇపుడున్న ప్రజావ్యతిరేకత తగ్గదని అన్నారు. తమ పార్టీ అధినేతకు జనాదరణ ఇంకా పెరుగుతూనే ఉంటుందన్నారు. 35ఏళ్లుగా కుప్పం జగన్‌రెడ్డి లాంటి కుట్రదారులను ఎంతోమందిని చూసిందన్నారు. తెలుగుదేశం కోట కుప్పంలో మీ కుప్పిగంతులు చెల్లవన్నారు. పసుపు సైన్యం కదం తొక్కుతోందని, జగన్‌రెడ్డి తల్లకిందులుగా తపస్సు చేసినా తమ పార్టీ అధినేత చంద్రబాబు కుప్పం పర్యటన ఆపలేవని పేర్కొన్నారు.

## విఘ్నేష్ ఫెర్టిలిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్‌లో అరుదైన ఐవిఎఫ్ చికిత్సలు



విజయవాడ, జనవరి 4, ప్రభాతవార్త : విజయవాడ నగరంలో గత 15 సంవత్సరాలుగా మాతృమూర్తులకు ఎన్నో రకాల సేవలనందిస్తూ వారి ఆదరాభిమానాలను చూరగొన్న విఘ్నేష్ ఫెర్టిలిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్లో అరుదైన ఐవిఎఫ్ పద్ధతి ద్వారా ఇద్దరు మహిళలు బిడ్డలకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి ఫెర్టిలిటి వైద్య నిపుణులు డా॥ కొడాలి వల్లి మాట్లాడుతూ గణపవరం'కు చెందిన ఎం.సంధ్యారాణి, కబేళా సెంటర్‌కు చెందిన ఎం.సరిత"లకు 10 సంవత్సరాల క్రితం పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ జరిగిన తరువాత దురదృష్టవశాత్తు పిల్లలు మరణించడం వల్ల వీరికి ఐవిఎఫ్ ప్రక్రియ ద్వారా పిల్లలు జన్మించారని, ఇదొక గొప్ప వరంగా భావిస్తున్నామన్నారు. 10 సంవత్సరాల తర్వాత మాతృమూర్తులై పిల్లలు ఆరోగ్యంగా ఉన్నందున, వైద్యుల శ్రద్ధకు ఇరువురు మహిళలు హాస్పిటల్‌కు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# యోగా సాధనతో రోజంతా ఉత్సాహం

## గుంటూరుజిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి

గుంటూరు, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి: చక్కని ఆరోగ్యం వల్ల ఉద్యోగ బాధ్యతలు చురుగ్గా నిర్వర్తించగలరనే ఆలోచనతో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిగారి చొరవతో ఉద్యోగులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నుంచి ప్రారంభించటం జరిగిందని సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం ఉదయం





కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం వద్ద ఉద్యోగులకు యోగా శిక్షణ కార్యక్రమం ఉదయం 6.30 నుంచి 7.30 వరకు హృషికేష్‌లో తర్ఫీదు పొందిన యోగా మాస్టర్ల శిక్షణ కింద జరిగింది.. శిక్షణా తరగతుల అనంతరం జెసి మాట్లాడారు.. జిల్లా కలెక్టర్ వారి చొరవతో ఉద్యోగులకు యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన తర్వాత రక్తపోటు, డయోబెటిస్, హైపెర్ టెన్షన్, బ్యాక్ పెయిన్, స్పాండిలైటిస్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి, వాటి నుంచి ఉపశమనం కల్పించటానికి యోగ ఒక మంచి సాధనంగా ఎందుకుని ప్రతి రోజు శిక్షణా తరగతులు చేపట్టం జరుగుతుం దన్నారు. ఉద్యోగులందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు.. జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్ర శేఖరరావు



మాట్లాడుతూ, యోగాను రోజు వారీగా చేయటం వల్ల ఉద్యోగులు పనిఒత్తిడి నుంచి ఉపశమనం పొంద వచ్చన్నారు. ఇందువల్ల ఉద్యోగులు తమ దైనందిన కార్యక్రమాలతో పాటు ఉద్యోగ బాధ్య తలను కూడ చురుగ్గా చేయగలుగు తారని అన్నారు. ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడ యోగా శిక్షణలో పాల్గొనవచ్చన్నారు. ఈ యోగా శిక్షణను బుద్ధ యోగ ఫౌండేషన్ స్వచ్ఛందంగా వచ్చి నెల రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఉన్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, డిఆర్డీఏ, డ్వామా, ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డాక్టర్ సుమయాఖాన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ లక్ష్మీ, పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్ బ్రహ్మయ్య, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, తదితర జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా

యం.వి.పి కాలనీ బ్రాంచ్, డి.నెం.1-68-1, ప్లాటు నెం.86, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017, మొబైల్: 79955 65147; ఫోన్: 0891-2530002, 2711825,

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు(లు)**లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క బకాయి మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

| వ. నెం. | ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారుల పేర్లు మరియు చిరునామా | స్థిరాస్తి వివరములు | మొత్తము బకాయి | ఇ-వేలం తేది మరియు సమయం | స్వాధీనత స్వభావం: | ఆస్తి తనిఖీ తేదీ: | రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| 1. | **ఋణగ్రహీత: జగుపిల్ల దూండి ప్రియ,** తండ్రి: శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణరావు వీధి, భీమనవారిపేట, విజయవాడ-520009, | **ఐటెమ్ నెం-1:** కృష్ణా జిల్లా, డిఆర్‌ఓ, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ గ్రామ పోర్షన్ అజిత్ సింగ్ నగర్, సమీప డోర్ నెం.43-106/1-56, ఆర్.యస్.నెం.19/2లోని 403.2 చ॥గ॥లు లేదా 337.12 చ॥మీ॥ల ఖాళీ స్థలం అందు 40.32 చ॥గ॥లు లేదా 33.71 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్ధేశపు ఉమ్మడి వాటాతో గల స్థలం అన్ని సదుపాయాలు మరియు అఇన్న ఈజీమెంట్రీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** తిరుమలరాజు మూర్తి రాజు గారి ఆస్తి, **దక్షిణం:** పాటిబందల అప్పారావు గారి ఆస్తి, **పడమర:** 33 అ॥ల రోడ్డు, **ఉత్తరం:** గొట్టిముక్కల నారాయణమ్మ గారి ఆస్తి. **ఐటెమ్ నెం-2:** పైన తెలిపిన ఐటెమ్ నెం.1 షెడ్యూల్ ఆస్తిలోని కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అజిత్ సింగ్ నగర్, డా॥బి.ఆర్.అంబేద్కర్ ఇన్నర్ రింగు రోడ్డు, సమీప డోర్ నెం.43-106/1-56, ఆర్‌యస్ నెం.19/2, ప్లాటు నెం.7లోని 40.32 చ॥గ॥ల కొలతలో "శ్రీ సాయి యూనిక్ అపార్ట్‌మెంట్", మూడవ అంతస్తులోని 750 చ॥అ॥లు ప్లింత్ ఏరియా, 150 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.401 జగుపిల్ల దూండి ప్రియ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.టిఎఫ్-402. | తేది.31-03-2021 నాటికి రూ.31,09,065/- (అక్షరాల ముప్పై ఒక లక్షల తొమ్మిది వేల అరవై అయిదు రూపాయలు మాత్రమే) + తేది.01-04-2021 + ఛార్జీలు మొదలగునవి. | 07-02-2023 మ॥ 01.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) | నిర్మాణాత్మక | 04-02-2023 ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు | రిజర్వు ధర: రూ.24,92,000/- ధరావతు: రూ.2,49,200/- బిడ్ పెంపుదల రూ.8,000/- |
| 2. | **ఋణగ్రహీత: శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు, తండ్రి: జగుపిల్ల పోతన్న,** డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణరావు వీధి, భీమనవారిపేట, విజయవాడ-520009. | **షెడ్యూల్-ఎ** కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియా, ఆర్‌యస్.నెం.405/1లోని 420.71 చ॥గ॥లు లేదా 351.76 చ॥మీ॥లలో 42.071 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్ధేశపు ఉమ్మడి వాటాతో గల స్థలం అన్ని సదుపాయాలు మరియు అన్ని ఈజీమెంట్రీ హక్కులుతో కలదు. **హద్దులు: తూర్పు:** పాటిబండ్ల వెంకట సత్యనారాయణ గారి ఆస్తి, **దక్షిణం:** ఎంవిడి నాగేశ్వరరావు మరియు ఎం.శ్యామల గారి ఆస్తి, **పడమర:** 33 అ॥ల రోడ్డు, **ఉత్తరం:** రైల్వే పోరంబోకు. పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి. **షెడ్యూల్-బి: ఆస్తి నెం.1, టి.ఎల్-1.అక్కౌంట్ నెం.26170600021481:** కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, గొల్లపూడి గ్రామం మరియు పంచాయితీ, వాసవి సదన్ ఎదురుగా, కబేలా సెంటర్, రామరాజ్య నగర్, సమీప డి.నెం.26-165, ఆర్‌యస్ నెం.405/1లోని "శ్రీ లక్ష్మి వెంకటేశ్వర నిలయం", మొదటి అంతస్తులోని 1063 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి మరియు 212.53 చ॥అ॥లు కార్‌పార్కింగ్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.2 శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** మెట్లు మరియు కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై **షెడ్యూల్-బి: ఆస్తి నెం.2, టి.ఎల్-2.అక్కౌంట్ నెం.26170600021482:** కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, గొల్లపూడి గ్రామం మరియు పంచాయితీ, వాసవి సదన్ ఎదురుగా, కబేలా సెంటర్, రామరాజ్య నగర్, సమీప డి.నెం.26-165, ఆర్‌యస్ నెం.405/1లోని "శ్రీ లక్ష్మి వెంకటేశ్వర నిలయం", రెండవ అంతస్తులోని 1063 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి మరియు 212.53 చ॥అ॥లు కార్‌పార్కింగ్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.2 శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** మెట్లు మరియు కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై | తేది.31-03-2021 నాటికి రూ.47,31,912/- (అక్షరాల నలభై ఒక లక్షల ముప్పై ఒక వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయలు మాత్రమే) + తేది.01-04-2021 + ఛార్జీలు మొదలగునవి. | 07-02-2023 మ॥ 01.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) | నిర్మాణాత్మక | 04-02-2023 ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు | **ఆస్తి నెం-1** రిజర్వు ధర: రూ.20,13,000/- ధరావతు: రూ.2,01,300/- బిడ్ పెంపుదల రూ.2,000/- **ఆస్తి నెం-2** రిజర్వు ధర: రూ.20,13,000/- ధరావతు: రూ.2,01,300/- బిడ్ పెంపుదల రూ.2,000/- |

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు https://ibapi.in కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు **అధీకృత అధికారి పేరు : దిలీప్ కుమార్ దాస్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.79955 65147 నందు** సంప్రదించగలరు.

తేది : 04-01-2023, ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

# కోడిపందాలు,పేకాట అసాంఘీక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**బాపట్ల, జనవరి4,ప్రభాతవార్త :**



పండుగల సందర్భంగా జిల్లాలో ఎవరైనా కోడిపందాలు, పేకాట, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే పేకాట, కోడిపందాలు, అసాంఘీక కార్యక్రమాలు నిర్వహించే స్థావరాలను గుర్తించామన్నారు. అ ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఉంటుందన్నారు. జిల్లాలో గతంలో కోడి పందాలలో పాల్గొన్న వారిని గుర్తించి వారు మరళా కోడి పందెలో పాల్గొనకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో రెవిన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రేపల్లె సబ్ డివిజన్ పరిదిలో 431 మందిని, బాపట్ల సబ్‌డివిజన్ పరిదిల ఓ 112 మందిని, చీరాల సబ్ డివిజన్ పరిదిలో 102 మందిని మొత్తం జిల్లాలో ఇప్పటివరకు 645 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఇంకా మరికొంతమందిని బైండోవర్ చెయ్యవలసి ఉందన్నారు. కోడి పందేలలో ,ఇతర అసాంఘీక కార్యక్రమాల్లో పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని, పేకాట, కోడిపందేలు, ఇతర అసాంఘీక కార్యక్రమాలల్లో ఎవరైనా పాల్గొంటే వారిని ఉపేక్షించేదిలేదన్నారు, జిల్లాలోని వేటపాలెం పోలీస్‌స్టేషన్ పరిదిలోని రామచంద్రాపురం పంచాయితీ శివారులో కోడిపందేల స్థావరాలపై వేటపాలెం ఎస్సై సురేష్ సిబ్బ ందితో కలిసి దాడులు నిర్వమించాన్నారు. ఈ దాడుల్లో కోడి పండాలు అడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని 10బైక్‌లు రూ.1200 నగదును స్వాదీనం చేసుకున్నారన్నారు. జె.పంగులూరు పోలీసు స్టేషన్ పరిదిలో కొండమంజులూరు గ్రామ అంగన్వాడీ పాఠశాలలో జూదం అడుతున్న సమాచారంతో ఎస్సై కెకె.తిరుపతిరావు తమ సిబ్బ ందితో దాడులు నిర్వహించి పేకాట అడుతున్నవ 6గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2870 నగదు స్వాదీనం చేసుకున్నారన్నారు. చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామ ఈఎస్‌ఆర్ నగర్ రైస్ మిల్లు వెనుక జరగుతున్న పేకాట స్థావరం పై సెబ్ అదికారులు దాడులు చేసి పేకాట అడుతున్న వారిని అదుపులోకి తీసుకుని రూ.2500 నగదు స్వాదీనం చేసుకున్నారన్నారు. జిల్లాలో కోడి పందెలు, జూదం ఇతర అసాంఘీక కార్యక్రమాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ విధానాలు నచ్చకే టిడిపిలోకి వలసలు

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త:** ప్రభుత్వ విధానాలు నచ్చకే వైకాపాకు చెందిన నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలు 10వ వార్డు చెందిన వైకాపా కార్యకర్తలు జాగర్లమూడి సుధీర్‌బాబు నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ యువకులకు పార్టీ కండువాలను కప్పి



పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్త సేవలను గుర్తించుకొనే పార్టీ ఒక్క టిడిపియేనన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నరేంద్రకుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీలో చేరినవారిలో డి.శ్రీనివాసు, రాఘవేంద్ర, గోపికృష్ణ, ఇస్సాకు, రవి, వంశీ, ప్రిన్స్, సూర్య ప్రకాష్, వంశీ, చరణ్, ప్రేమ్, నరేంద్ర, తిరుయాకోబు, సన్నీ, అఖిల్, కోటేశ్వరరావు, సంతోష్, విజయ్, కన్నా, బాలాజి, సుబ్బారావు, గోపి కళ్యాణ్ రాకేష్, శ్రీనివాస్, సురేష్, గోపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సుఖవాసి సుధీర్‌చంద్, పాల్గొన్నారు.

# అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం

**పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త:** అర్హులైనవారందరికీ సామాజిక పెన్షన్లు ఇవ్వడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పద్మలీల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అవ్వా, తాతమ్మలకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతోనే రూ.వెయ్యి ఉన్న పెన్షన్లను రూ.2,750కి పెంచి అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పెన్షన్లు ఇవ్వాలంటే జన్మభూమి కమిటీల అనుమతి పొందాల్సి ఉండేదన్నారు. అయితే జగన్ సిఎం అయ్యాక కుల, మతాలు, పార్టీలకు అతీతంగా పెన్షన్ల పంపిణీ



జరుగుతుందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకమూ సమాజంలో 80శాతం ఉన్న పేదల కోసమేనన్నారు. జడ్పీటీసీ కర్లపూడి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందన్నారు. పేదవారికి దూరంగా ఉన్న విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి పాలన చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కూడా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి జగన్మోహనరెడ్డికి మళ్ళీ అవకాశం ఇవ్వాలని కోరారు. సభలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, కోఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ షరీఫ్ తదితరులు ప్రసంగించారు. నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచులు, ఎంపిటీసిలు, సిచివాలయ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ అధ్యాపకుడికి జాతీయస్థాయి పేటెంట్

**పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్ అండ్ హ్యూమనిటీస్ విభాగంలోని ఇంగ్లీషు డిపార్టుమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ గోమఠం మోహనాచార్యులకు జాతీయస్థాయి పేటెంట్ మంజూరైందని వర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం బుధవారం తెలియజేసింది. లాంగ్ టర్మ్ ఎడ్యుకేషనల్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండియన్ క్లాస్‌రూమ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్



అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ప్రముఖ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీస్ ఇండియన్ అథారిటీ పెటేంట్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిందని వెల్లడించింది. విజన్-2030 ఆధారంగా నిర్ధేశించిన లక్ష్యాలను సాధించేదిశలో తరగతి గదిలో నిర్వర్తించాల్సిన భాష పాఠ్య ప్రణాళికలు, ఆచరణాత్మక తీరు తెన్నులు స్వరూప స్వభావాలను వివరించడం వల్ల పేటెంట్ లభించిందని తెలియజేసింది. ఈ పేటెంట్ రూపకల్పనలో జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, విద్యాజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాశాలల్లోని అధ్యాపకులతో సంయుక్తంగా ఇండియన్ పేటెంట్‌ను పొందారని పేర్కొంది. జాతీయస్థాయి పేటెంట్‌ను పొందిన ప్రొఫెసర్ గోమఠం మోహనాచార్యులును విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# పైపులను తగులపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త:** అందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా నిడుబ్రోలులో టిడ్కో ఇళ్ళ నిర్మాణం పూర్తయింది. చిన్నపాటి మరమ్మత్తులు చేసి లబ్దిదారులకు అందజేయాల్సి ఉంది. అయితే టిడ్కో ఇళ్ళ సముదాయానికి మునిసిపల్ అధికారులు మంచినీటి పైపులైన్లను ఏర్పాటు చేశారు. ఇంకా కనెక్షన్ ఇచ్చి నీటిని విడుదల చేయాల్సి ఉంది. ఈ లోగా గుర్తు తెలియని వ్యక్తులు నూతనంగా అమర్చిన మంచినీటి పైపులను తగులబెట్టారు. పైపులు



తగులబడిపోతున్నాయి. ఆ త్వరాత చుట్టు ప్రక్కల వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. సంబందిత కాంట్రాక్టర్ అర్బన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# ఎపి జిఈఎ నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కొల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త:** ఎపిజిఈఎ అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా మౌఖిక ఆదేశాల ప్రకారం దుగ్గిరాల యూనిట్ అధ్యక్షుడు అందె బాలచంద్రమౌళి , సహఅధ్యక్షుడు వంకధార సుబ్బారావు ఆధ్వర్యంలో కొల్లూరు తహశీల్థార్ ఎ శ్రీనివాసరావు చేతులమీదుగా గుంటూరు జిల్లా టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ బుధవారం జరిగింది.



తహశీల్థార్ శ్రీనివాసరావు ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ అందరూ అంకిత భావంతో పనిచేయాలని , అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ అధ్యక్షుడు అందె బాలచంద్రమౌళి, సహాధ్యక్షుడు వంకదార సుబ్బారావు, ఉపాధ్యక్షుడు దమ్ము ఆశీర్వాదమ్మ, ఆర్ఐ బి శివత్రివేణి, పుట్టగుంట శ్రీనివాసరావు, గంగవరపు శ్రీనివాసరావు, మండలరెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో లక్ష్యం మేరకు పక్కాగృహాల నిర్మాణాలు జరిగేలా చూడాలి

**బాపట్ల,జనవరి4,ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో లక్ష ం మేరకు పక్కాగృహాల నిర్మాణాలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో బుధవారం డిఆర్‌డిఏ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు గృహ నిర్మాణాలు ప్రారంబించిన లబ్ధిదారులందరికి రుణ సదుపాయం కల్పించాలన్నారు. సిమెంట్, ఇసుక, నీటికొరత రానివ్వకుండా ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పునాది దిగువున ఉన్న గృహాలు లెంటల్ దశకు చేరుకునేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. శ్లాబ్ ముగిసిన గృహాలను త్వరగాపూర్తి చేసేలా చూడాలన్నారు. గృహ నిర్మానాలలో ప్రతివారం పురొగతి కనిపించాలన్నారు. ప్రభుత ్వం ప్రజలకోసం పనిచేస్తుందనే విషయాన్ని మీ పని అధారంగా తెలుసుకునేలా చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలనా ్నరు. మండలస్థాయి అదికారులను సమన్వయం చేసుకుంటూ పురోగతిదిశగా పనిచేయాలని అమె సూచించారు. వైఎస్ఆర్ చేయూత పదకం కింద పొదుపు మహిళలకు



డిఆర్‌డిఎ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

రుణాలు ఇప్పించాలన్నారు. ముఖ్యంగా పెరటికోళ్ళ పెంపకం, డెయిరీఫాం, గొర్రెలు, మేకలపెంపకానికి అధికంగా రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 25 మండలాలగా, ఒక్కో మండలం పరిదిలో 500 పెరటికోళ్ళు యూనిట్ల స్థాపించేలా చూడాలన్నారు .మేకలు, గొర్రెలు, పొటేళ్ళయూనిట్లు మరో 2,500 మంజూరు చేయించాలన్నారు. ఈ పథకాల ద్వారా మహిళల ఆర్థిక పరిస్థితిమెరుగు పడుతుందన్నారు. యూనిట్ల సత్వరమే విడుదల చేస్తే పొదుపు మహిళలు త్వరగా లబ్ధిపొందే వెలుసుబాటు ఉంటుందన్నారు. జనవరి మాసంలో 305 గేదెల యూనిట్లు పంపిణికి సిద్ధంగా ఉన్నామనిఅధికారులు కలెక్టర్ దృష్టికితెచ్చారు. బడుగు వికాసం పదకంకింద జిల్లాలో 625 యూనిట్లు స్థాపించాలన్నారు. 910 దరఖాస్తులు రాగా 206 మందికి వివిధ రకాల యూనిట్లు గ్రౌండింగ్ చేయడానికి బ్యాంకులు అనుమతించడం పై కలెక్టర్ అరాతీశారు. 45 శాతంప్రభుత్వం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని లక్ష్యాలు నిర్దేశించుకుంటూ అధికారులుపనిచేయాలని తెలిపారు. పొదుపు మహిళల అదాయ వనరులు పెంచదానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏజిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, పిఆర్ ,డిజిటల్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే వైకాపా లక్ష్యం

**బాపట్ల,జనవరి4,ప్రభాతవార్త :** కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయ అవరణలో పట్టణ, మండల పరిదిలో వైఎస్ఆర్ ఫించన్ కానుక పథకంలో లబ్ధిదారులకు నూతనంగా

**-పవన్ కళ్యాన్ కలలో కూడా ముఖ్యమంత్రి కాలేడు**

**-టిడిపి పాలనలో బాపట్లకు చేసిందేమి లేదు**

మంజూరైన ఫించన్‌ల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ పాలనలో ఫించన్ మంజూరు కావాలంటే అర్హత ఉన్నా నానా పాట్లు పడాల్సి వచ్చేదన్నారు. మంజూరైన ఫించన్ నెలనెలాసరిగా వస్తుందో రాదో అని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాని వైసిపి ప్రభుత్వం పాలనలో ం నేరుగా ప్రతి నెలా 1వ తారీకున లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వాలంటీర్లు అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వైఎస్ జగన్ తన మానస పుత్రికైన సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి ప్రభుత్వ పథకాన్ని లబ్ధిదారుని చెంతకు అందిస్తున్నారన్నారు. అంతేకాక సంక్షేమ పదకాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ వారు లబ్ధిపోందే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. పేదల పక్షాన నిలబడే పార్టీ వైసిపి పార్టీ అన్నారు. ఏవరైతే పేదల పక్షాన నిలబడతారో, పేద ప్రజల



లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఫించన్‌లను పంపిణి చేస్తున్న మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి

అభివృద్ధికి పాటు పడతారో ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇటివల బాపట్ల పర్యటనకు మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చిన సందర్భంగా జగన్ పప్పుబెల్లాలు పంచుతున్నాడన్నారు .పేదలకు సంక్షేమ పథకాలు అందించటం పప్పుబెల్లాలు పంచడమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలను పట్టించుకోని చంద్రబాబు ఒక వైపు, పేద ప్రజల సమస్యలే తెలియని పవన్ కళ్యాన్ మరో వైపు నిత్యం ప్రజలకు సంక్షేమ పదకాలను అందిస్తున్న సిఎం జగన్‌ను తిట్ట డమే పనిగా పెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో 175 స్థానాలు ఉంటాయిని వాటిలో అభ్యర్ధులను నిలబెట్టడానికి కూడా లేని జనసేన అదినేత పవన్‌కళ్యాణ ్ మాత్రం నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. కేవలం జగన్‌ను తిట్టడానికే పవన్ పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా రంజకమైన పాలన సిఎం వైఎస్ జగన్ అద్వర్యంలో నడుస్తుందన్నారు. అదే విధంగా బాపట్ల జిల్లా ప్రజల చిరకాల వాంచ బాపట్లజిల్లా సాధించటమే కాకుండా జిల్లా కేంద్రంగా బాపట్లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. రానున్న రెండేళ్ళలో 550 కోట్లతో నిర్మితమవుతున్న 500 పడకల వైద్యశాలను నిర్మాణం పూర్తి చేసుకుంటున్నా మన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరళా వైఎస్ జగన్ అద్వర్యంలో వైసిపి ప్రభుత్వం వచ్చే విధంగా అశీర్వదించాలన్నారు. అనంతరం లబ్ధిదారుల కు ఫించన్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అద్యక్షులు నరాలశెట్టి ప్రకాషరావు, మండల పార్టీఅధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, జడ్పీటీసి పిన్నిబోయిన యేస్తేరురాణి, ఎంపిపి చిన్నపోతుల హరిబాబు, మార్కెట్‌యార్డుకమిటి మాజి చైర్మన్ గవిని కృష్ణమూర్తి, వడ్డిముక్కల దేవిడ్, మండల ఉపాధ్యక్షురాలు కుర్రా రమాదేవి, మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్, ఎంపిడివో రాధాకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**బాపట్ల, జనవరి4, ప్రభాతవార్త :**

గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించే బాధ్యత డిజిటల అసిస్టెంట్‌ల పై ఉందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో బుధవారం డిజిటల్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశాన్నినిర్వహించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పదకాలన్నిటిపై కనీసం అవగాహన ఉండాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ సేవలన్నిటిని ప్రజలకు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్‌ల పై ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత ్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల వద్దకి పరిపాలన వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని గుర్తించి విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో మీ బాధ్యతలు పరిది తెలుసుకో వాలన్నారు. ముఖ్యంగా వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలపై సర్వేలు చేయించటం అర్హులైన వారిని గుర్తించి పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. వారితో దరఖాస్తులు నమోదు చేయించాలన్నారు. ప్రభుత్వం నుంచి జారీ చేసిన జనన, మరణ ,వివాహ, నివాస, కుల, దృవీకరణ పత్రాలు సకాలంలో పౌరులకు అందించాలన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులు సచివాలయంలోనే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని సచివాలయాల్లో విద్యుత్ బిల్లులు నమోదు కాకపోవడంపై అమె అగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఉద్యోగం పోంది ప్రజలకు సేవలందించకుండా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. మీ పనితీరులో ప్రభుత్వానికి చెడ ్డ పేరు రానీవద్దన్నారు. పౌరులతో మంచిగా మెలగాలని, మీ పనితీరు మార్చుకుని మంచిపేరు పొందాలన్నారు.



సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్‌ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

సకాలంలో సచివాలయాలకు చేరాలని పనివేళ్లలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పరిపాలన వ్యవస్థ ప్రభుత్వ సేవలన్నీ సచివాలయాల ద్వారానే జరుగుతున్నందున నిబద్దతతో పనిచేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబంధిత శాఖ అధికారులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

**-ప్రజా స్వామ్యంలో నియంత పోకడలు తగవు-మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జనవరి 4,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలపై వివిధ రకాల పన్నులు వేసి ఇబ్బందులు పాల్జేస్తున్నారని, ఈ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక 21వ వార్డులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొన్న ఇసుక విధానం వల్ల వేలాదిమంది జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంతో మంది లారీ యజమానులు టాక్సులు కట్టలేక వీధిన పడ్డారన్నారు. పెద్దలు ఇచ్చిన నాలుగు సెంట్లు ఇళ్ళ స్థలం ఉంటే దాన్ని సాకుగా చూపించి పెన్షన్‌లను తొలగిస్తున్నారన్నారు. నాలుగు సెంట్లు స్థలం ఉన్నంతమాత్రన ఆస్థిమంతులవుతారా? అని ప్రశ్నించారు. 21వ వార్డులో ఎన్నో సమస్యలున్నప ్పటికీ పట్టించుకొన్న పాపాన పోలేదన్నారు. ఉన్న పెన్షన్లను కుంటి సాకులతో తొలగించి నూతనంగా పెన్షన్లు ఇస్తున్నామంటూ వారోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించుకోవడం సర్వసాధారణమన్నారు. అలాంటి జగన్మోహనరెడ్డి జీవో నెం.1తీసుకొచ్చి పోలీసులు, ప్రభుత్వంతో ప్రతిపక్ష పార్టీలను అడ్డుకొంటున్నారన్నారు. విద్యాశాఖామంత్రి బొత్సా సత్యనారాయణ విజయనగరంలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తే అక్కడ రాని నిబంధనలు ప్రతిపక్ష నేత నారాచంద్రబాబునాయుడు కుప్పంలో నిర్వహించే సభకు ఆంక్షలు గుర్తుకు వస్తాయా? అని ప్రశ్నించారు. పోలీసులు లాఠీలను ఝులిపిస్తున్నారని, కార్యకర్తలు కూడా లాఠీలు తీసుకొంటే ఏం జరుగుతుందో పోలీసులు కూడా తెలుసుకోవాలన్నారు. కొంత మంది పోలీసులు వైకాపాకు అనుకూలంగా పార్టీ కార్యకర్తల కంటే ఎక్కువగా పనిచేస్తున్నారన్నారు. వారందరినీ తాము గుర్తుంచుకొంటామన్నారు. పోలీసులు పోలీసు పాత్ర వహించాలని సూచించారు. జగన్ మోహనరెడ్డి నియంతపోకడలకు వెళ్తున్నారని, ఇది ప్రజాస్వామ్యం అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీవో నెం1 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ అహమ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, లక్ష్మీనారాయణచౌదరి, యరసాని శ్రీరామమూర్తి, చీమకుర్తి నాగభూషణరావు, పిన్నమనేని కోటేశ్వరరావు, మాదల వెంకటేశ్వరరావు, కారుమూరి ప్రకాష్, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, గరిగంటి సాయిబాబు, జానీబాషా, షేక్ జానీ, రాచపూడి విఘ్నేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

**కొల్లిపర, జనవరి 4 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ డాక్టర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన కళావేదికను గోపాలరావు మాస్టారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎంతో మంది పూర్వ విద్యార్థుల ముందస్తుకు వస్తున్నారని



వారి సహాయ సహకారాలను ఎల్లప్పుడు గుర్తించుకోవాలన్నారు. ఎన్ఆర్ఐ డాక్టర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హైస్కూల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, ఏఆర్ఆర్ కళాశాల కోశాధికారి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, గ్రామ పెద్దలు ఆరిగ కోటిరెడ్డి, వంగా లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో హమాలీలకు వస్త్రాలు పంపిణీ

**తెనాలి, జనవరి 4, ప్రభాత వార్త :** తెనాలి పట్టణ సుల్తానాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం అక్కడ పని చేస్తున్న హమాలీలకు ఎమ్మెల్యే శివకుమార్ నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ అవుతు సీత, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, యార్డు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి పార్టీలో చేరిక

**ఎమ్మెల్యే పీఆర్కే**



**వెల్దుర్తి, జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు వైసీపీలోకి చేరుతున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి మండలం శిరిగిరిపాడుకు చెందిన టీడీపీ నేతలు యడపు సూరి, ఆరుమూల కోటయ్య తదితరులు ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు ఎమ్మెల్యే పీఆర్కే సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ప్రజలు వీటిని నమ్మే పరిస్థితిలో లేరని, రానున్న రోజుల్లోనూ వైసీపీని గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

**పోలీసుల అదుపులో భర్త**



**మాచర్ల క్రైం, జనవరి 4 ప్రభాతవార్త:** అనుమానంతో భార్యను భర్త హత్య చేయగా, అతడ్ని పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి పట్టణ పోలీస్‌స్టేషన్లో సీఐ బాలకృష్ణ కేసు వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన లక్ష్మయ్య, రామాంజమ్మ దంపతులకు రెండేళ్లుగా గొడవలు పడుతున్నారన్నారు. రామాంజమ్మపై అనుమానంతో తరచూ లక్ష్మయ్య గొడవ పడుతుండే వారన్నారు. ఇటీవల వీరివురికి గొడవ జరగడంతో వారు తమ తల్లిదండ్రుల గృహాలకు వెళ్లారన్నారు. అయితే రామాంజమ్మను చంపేస్తానని లక్ష్మయ్య శపదం చేశారన్నారు. గత నెల 31వ తేదీన 31వ వార్డు చర్చిలో చీరలు పంపిణీ చేస్తున్నారన్న విషయం తెలుసుకొని రామాంజమ్మ అక్కడకు వెళ్లిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మయ్య కూడా అక్కడకు చేరుకొని రామాంజమ్మ తలపై, గొంతుపై నాపరాయితో మోదారన్నారు. తీవ్ర గాయాలపాలైన రామాంజమ్మ మృతిచెందిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పట్టణ శివారులోని కొత్తపల్లి జంక్షన్ వద్ద లక్ష్మయ్యను అదుపులోకి తీసుకున్నామన్నారు. సీఐ వెంట ఎస్ఐలు సౌందర్‌రాజన్, అరుణ తదితరులు ఉన్నారు.

# యాచకులకు ధనం దానం చేయవద్దు

**మాచర్ల, జనవరి 4 ప్రభాతవార్త:**
యాచకులకు ధన రూపేణా దానం చేయవద్దని, ఆహారం, దుస్తులు సాయం చేసి ఆదుకుందామని శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద కొత్త సామాజిక మార్పునకు నాంది పలుకుదాం పేరిట రూపొందించిన కరపత్రాలను ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటి తహసీల్దార్ వాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. యాచకులకు నగదు దానం చేయడం వలన వారు మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో టేబుల్, కుర్చీలు అందజేత



**బొల్లావల్లి, జనవరి4, ప్రభాతవార్త:** మండలంలోని పేరూరుపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రానికి గంగినేని ఫౌండేషన్ అధినేత రాఘవ ఆధ్వర్యంలో టేబుల్, కుర్చీలు సుమారు 6వేలు విలువ చేసే అందజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సోమేపల్లి శ్రీనివాసరావు, చింత పేరయ్య, గోవిందయ్య, అంగన్‌వాడీ కార్యకర్త పి. కుమారిలు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం చేసిన గురుకుల జాయింట్ సెక్రటరీని విధుల నుంచి తొలగించాలి



**వినుకొండ, జనవరి4, ప్రభాతవార్త:** ఏపీ గిరిజన గురుకుల జాయింట్ సెక్రటరీని విధుల నుంచి తొలగించాలి ట్రైబుల్ ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ విష్ణునాయక్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తపేటలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ క్రీడల నిర్వహణలో నిధులు దుర్వినియోగం చేసిన గురుకుల జాయింట్ సెక్రటరీని తక్షణమే విధులు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. క్రీడాకారులకు నాసిరకం ఆహారం పెట్టి ఎటువంటి మెనూ పాటించకుండా నిధులు స్వాహా చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, గుంటూరు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లునాయక్, రమణ, పండు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపుతో లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు



**బొల్లాపల్లి, జనవరి4, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయడంలో వైకాపా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పింఛన్ వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రమైన బొల్లాపల్లి ఎంపిడివో కార్యాలయం వద్ద పెరిగిన, కొత్త పింఛన్లును లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొల్లా అందజేశారు. ఈ సందర్భంగా సంతృప్తి స్థాయిలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపాదే అన్నారు. పింఛన్ల పెంపుతో అవ్వాతాతలు, వితంతువులుల జీవితాల్లో వెలుగు వచ్చాయన్నారు. అభివృద్ధికి అడ్డుపడే జీ.వీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.

# గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపు

**నూజెండ్ల, జనవరి4, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఉన్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షల క్యాంపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూజెండ్ల పిహెచ్‌సి ఆరోగ్య వైద్యాధికారి జి.ఎం కొండయ్య, పిహెచ్ఎన్ జయకుమారి, ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం నాగవాణి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్ మస్తాన్, సుభాని, గౌసియా సరితా ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. స్కూల్ ప్రిన్సిపల్ ఎం. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం జగన్, ఎమ్మెల్యే బొల్లా చిత్రపటాలకు పాలాభిషేకం



**నూజెండ్ల, జనవరి4, ప్రభాతవార్త:** మండలంలోని వి. అప్పాపురం గ్రామంలో ఇనామ్ భూముల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చిత్రపటాలకు మండల వైకాపా నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నక్కానాగిరెడ్డి ఎంపిపి మేడం జయరామిరెడ్డి, జెడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య, మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయియాదవ్, నూజెండ్ల సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, ఒంగూరి ప్రసాద్, మార్కాపురం అల్లూరెడ్డి, గదే నాగార్జునరెడ్డి, కనపర్తి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# రాష్ట్రంలో అందరికి ఇళ్లు జగనన్న ప్రభుత్వ లక్ష్యం

**: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**



**చిలకలూరిపేట, జనవరి4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అందరికి ఇళ్లు జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని 32వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. వార్డు మహిళలు, యువకులు, వైసిపి నాయకులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ గత మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన సంక్షేమపథకాలు బుక్‌లెట్‌ను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇళ్లులేని పేదల కోసం జగనన్న కాలనీలు, ఇళ్లు, విద్యాభివృద్ధికోసం నాడూనేడు, విద్యా కానుక, వసతిదీవెన, ఆరోగ్యశ్రీ, అమ్మఒడి, గోరుముద్ద, రైతు భరోసా, వైయస్ఆర్ చేయూత, కాపునేస్తం, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. జగనన్నకు అందరూ రాబోయే రోజులలో అండగా నిలబడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు, పార్టీలో వివిధహోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి సర్కారుకు కాలం చెల్లబోతుంది- జివోనెంబరు1 రద్దుచేయాలి

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, జనవరి4, ప్రభాతవార్త:** వైసిపి సర్కారుకు కాలం చెల్లబోతుందని, జివోనెంబరు1 రద్దుచేయాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, ఉభయగోదావరి జిల్లాల ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్‌చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ర్యాలీలు, బహిరంగసభలు, రోడ్‌షోలు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం జివో-1 విడుదల చేయటం దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనమని వెంటనే జివోను రద్దుచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. బుధవారం ప్రత్తిపాటి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల టిడిపి అధినేత, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలకు, రోడ్‌షోలకు ప్రజలు ప్రాంతాలకు అతీతంగా వెళ్లిన ప్రతిచోట బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ఏంచేయాలో దిక్కుతోచని స్దితిలో ఉన్నారని అబిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య ంలో ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేకంగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించే హక్కు ప్రతిపక్ష పార్టీలకు, పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. భావస్వేచ్ఛ, ప్రాథమిక హక్కులను కాదని ర్యాలీలు, రోడ్‌షోలకు అనుమతులు లేకుండా చేయటం సిఎం జగన్మోహన్‌రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రధానంగా చంద్రబాబు కుప్పం పర్యటనను నిలుపుదల చేసేందుకు ఆ ప్రాంత టిడిపి నాయకులకు జగన్ ప్రభుత్వం భయానక వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. నారా చంద్రబాబునాయుడు ఎక్కడ సభలు పెట్టినా ప్రజల నుంచి స్పందన అనూహ్యంగా వస్తుందని ముఖ్యంగా జనవరి 27నుండి యువనేత నారా లోకేష్‌బాబు సుధీర్ఘ పాదయాత్ర చేపట్టబోతున్న సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో వణకుపుట్టి కావాలనే జగన్‌రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఎపిలో నియంతృత్వ, అరాచకపాలన కొనసాగుతందని, కందుకూరు, గుంటూరు ప్రమాద సంఘటనలు సాకుగా చూపిన జగన్‌సరా ్కర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముందుగా అనుమతి తీసుకొని ఏర్పాటుచేసుకున్న సభలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. తొక్కిసలాటలో జరిగిన మరణాలకు కారణం ప్రభుత్వ నిర్లక్ష వైఖరేనని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రతిపక్ష పార్టీలకు, పౌరులకు కల్పించిన హక్కులను అమలు చేయ్యవలసిన భాద్యత అధికారులపై ఉందని ప్రత్తిపాటి స ్పష్టం చేశారు. జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన జివోను రద్దుచేయాలని ప్రతి ్తపాటి డిమాండ్ చేశారు.



# నూతన పింఛన్లు పంపిణీ



**నాదెండ్ల, జనవరి4, ప్రభాతవార్త:** గణపవరం నందు ప్రభుత్వం నూతనంగా మంజూరుచేసిన పింఛన్లను బుధవారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు పంపిణీచేశారు. గణపవరంలోని 4 సచివాలయాల పరిధిలో మొత్తం 63 పింఛన్లు నూతనంగా మంజూరు అయ్యాయి. గణపవరం నందు మొత్తం పింఛన్‌దారుల సంఖ్య 2,250కి చేరిందని వలేటి వివరించారు. ఈ సందర్భంగా వలేటి మాట్లాడుతూ జగన్‌పాలనలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని నాయకత్వ ంలో కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అరు ్హలైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్ ఆదంవలి, తులం సుదాకర్, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# గణపవరం గ్రామంలో "ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం




**నాదెండ్ల, జనవరి4, ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని 15వ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు పాల్గొని వీధి, వీధిలో పార్టీనాయకులు, కార్యకర్తలతో కలసి తిరుగుతూ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదికార వైసిపి ప్రజావ్యతిరేక పాలన గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ హుస్సేన్, గాత్రం గగారిన్, బాబావలి, మిషన్ మస్తాన్, సయ్యద్ మస్తాన్‌వలి, షేక్ సుబాని, లక్ష్మణరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓయాసిస్ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**చిలకలూరిపేటటౌన్, జనవరి4, ప్రభాతవార్త:**
ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని కెజె ఆసుపత్రి ప్రాంతంలో పట్టణంలోని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణానికి చెందిన మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓయాసిస్ సంస్థ అధ్యక్షురాలు, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, సంస్థ ఇసి మెంబర్ కోలా విజయలక్ష్మీలు పండుగ ప్రాముఖ్యత, సంస్కృతి గురించి వివిరించారు. ఈ పోటీలలో సంస్థకు చెందిన సభ్యులుకూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులను సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అందచేశారు. ప్రధమ, ద్వితియ, తృతియ బహుమతులు వరుసగా 3వేలు, 2,500, 2వేలు నగదును విజేతలకు అందచేశారు. అదేవిధంగా పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. ఈ కార్య క్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, డైరక్టర్లు డాక్టర్ ప్రత్తిపాటి ప్రఫుల్లాదేవి, మారెళ్ల ఇందిర, టి లక్ష్మీరాజ్యం , తూబాటి నాగమల్లేశ్వరి, సంధ్య, శ్రీనివాసరావు, ఓయాసిస్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**చిలకలూరిపేట, జనవరి4, ప్రభాతవార్త:** ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి పురస్కరించుకొని మంగళవారం రాత్రి పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో 40మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మహిళలకు సావిత్రిబాయి పూలే జీవితం ఒక ఆదర్శమని తెలిపారు. ఉపాధ్యాయులకు ఏమైనా సమస్యలు ఉంటే ఫౌండేషన్‌కు తెలియచేస్తే అండగా ఉంటామని జాన్‌సైదా హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు జాఫర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మాష్టర్‌మైండ్ తమిన్, వైసిపి నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి, షేక్ అబ్దుల్ రవూఫ్, గొంటు శ్రీనివాసరెడ్డి, బివి రెడ్డి, షేక్ కరిముల్లా, కారసాల బాస్కరరెడ్డి, షేక్ జబ్బార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హుదాసొసైటి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్‌కు ఘన సత్కారం



**చిలకలూరిపేట, జనవరి4, ప్రభాతవార్త:** స్వచ్ఛంద సేవాసంస్థ హుదాసొసైటి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గుర్రాలచావడి యందు ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఛైర్మన్ షేక్ రఫానిని సొసైటి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, సయ్యద్ బషీర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, సిహెచ్ విజయకుమార్, సొసైటి అధ్యక్షులు అబ్బాస్‌ఖాన్, షేక్ యాసీన్, నేత్ర కేంద్రం జి నాగేశ్వరరావు, హోమియో డాక్టర్ డి నవీన్, ఆయుర్వేద డాక్టర్ వి పతంజలి తదితరులు పాల్గొన్నారు.

## బీసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్ షేక్ మీరాబికి ఘనసత్కారం



**చిలకలూరిపేట, జనవరి4, ప్రభాతవార్త:** జాతీయ బీసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ముదిరాజ్ కళ్యాణమండపంలో మంగళవారం రాత్రి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని 13వ వార్డు వైసిపి కౌన్సిలర్ షేక్ మీరాబీని ఘనంగా సత ్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాల నూకాలమ్మ, రాష్ట్ర మహిళా నాయకులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిం మైనారిటి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య విద్యానిధి ఆధ్వర్యంలో విద్యార్ధినికి స్కాలర్‌షిప్ అందచేత



**చిలకలూరిపేట, జనవరి4, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఆర్యవైశ్య విద్యానిధి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆర్యవైశ్య కళ్యాణ మండ పంలో టి వెంకటసాయి, టి దీప్తిలకు రూ17వేలు ఉపకార వేతనాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములు, కార్యదర్శి మాజేటి నరేంద్ర, పొట్టి బదరినాద్, కెవిఎస్ కృష్ణుడు, నాయుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు తనిఖీచేసిన ఎంఇవో



**యడ్లపాడు, జనవరి 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు, ఉన్నవ గ్రామాలలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలను, యూపి పాఠశాలలను మండల ఇన్‌చార్జ్ విద్యాశాఖాధికారి అబ్బరాజు శ్రీనివాస్ బుధవారం తనిఖీచేసారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ఉన్నవ, వంకాయలపాడు పాఠశాలలో విద్యార్దులకు అందజేస్తున్న మధ్యాహ్నభోజనం పరిశీలించటం జరిగిందని, అయితే వంకాయలపాడు పాఠశాలలో వేరేచోట వంట వండి పాఠశాలకు తీసుకు వస్తున్న విదానాన్ని పరిశీలించి వెంటనే పాఠశాలలోనే వండి విద్యార్దులకు అందజేయాలని తెలపటం జరిగిందని తెలిపారు. వంకాయలపాడు పాఠశాలలోని విద్యార్దుల అభ్యాసనను పరిశీలించి ఉపాధ్యాయులకు తగుసూచనలు అందజేయటం జరిగిందని, అదేవిధంగా పాఠశాలలో నిర్వహించుతున్న నాడు-నేడు పనులను పరిశీలించటం జరిగిందన్నారు.

# పంట కాలువలను యధేచ్ఛగా ఆక్రమిస్తున్నారు

**నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త :** పంట కాలువలను యధేచ్ఛగా ఆక్రమిస్తున్నారని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదని ప్రజా సంఘాల నాయకులు బుధవారం ఆర్డీవో ఎం.శేషిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, అబ్రహం, నల్లపాటి రామారావు, వై.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. కేసానుపల్లి వద్ద ఎల్‌టినగర్ పేరుతో ఐదు వెంచర్లను వేసి పంట కాలువలను ఆక్రమించారని తెలిపారు. ఈ నెల 2వతేదీన కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ఇచ్చామని తెలిపారు. అయినా రియల్‌ఎస్టేట్ మాఫియా అక్రమాలకు పాల్పడుతుందన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులతో కొందరు అధికారులు కుమ్మకై పెద్ద ఎత్తున పంట కాలువలు, వాగులు, ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని తెలిపారు. రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ఉన్న సి.సి.కెమేరాలను పరిశీలిస్తే సదరు డాక్యుమెంట్ రైటర్స్ రిజిస్ట్రర్ కార్యాలయంలో చేసే దందాలను తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఆర్డీవోకు వివరించారు.

# జీవో నెంబర్ 1 ని రద్దు చేయాలి

**నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యాక్ట్ 1861 ఆధారంగా తెచ్చిన జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, వైదన వెంకట్, సత్యనారాయణ, ఉప్పలపాటి రంగయ్య, హర్ష, శ్రీనివాసరెడ్డి తదితరులు స్థానిక గాంధీపార్కు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును నొక్కుతుందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు జీవో నెంబర్ 1 ని తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని దీనిపై పోరాటం చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాయవద్దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# డాక్టరేట్ సాధించిన ఎంఏఎం అధ్యాపకురాలు



**నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు సూదిరెడ్డి రజని డాక్టరేట్ సాధించారు. వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ సేలం నుంచి డాక్టరేట్ ఆమె పొందారు. కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఎం.ఆర్.శేషగిరిరావు అధ్యాపకురాలు రజనిని అభినందించారు. పెయిన్ ఎసెస్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ కోస్ట్ ఆపరేటివ్ పేషెంట్స్ ఇన్ వేరియస్ డిపార్ట్‌మెంట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆమెకు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాదరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డాక్టరేట్ సాధించిన రజినికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'టైటానిక్' నటి ప్రశంసలు...



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్‌ఎన్టీఆర్ హీరోలుగా నటించిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్.గత ఏడాది మార్చి 24న భారీస్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అనూహ్య స్పందన అందుకోవటంతోపాటు బాక్సాఫీసు రికార్డులను బద్దలుకొట్టి కొత్త రికార్డులు సృష్టించింది. ఈ మూవీ పెద్ద సక్సెస్ అందుకోవటంతో హాలీవుడ్ సహా అనేక దేశాల ప్రేక్షకులు, సినీ ప్రముఖులు ప్రశంసలు కూడ అందుకుంది. అంతేకాకుండా ఆస్కార్ వంటి పలు ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ అవార్డులకు సైతం నామినేట్ అవుతూ దూసుకెళ్తోంది.. కాగా ప్రముఖ హాలీవుడ్ నటి , ఫ్రాన్సెస్ ఫిషర్ తన ట్విట్టర్ వేదికగా ఈచిత్రంపై ప్రశంసల జల్లుకురిపించారు.. కొన్నేళ్ల తర్వాత రిలీజ్ అయి ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద విజయం అందుకున్న 'టైటానిక్' మూవీలో హీరోయిన్ కేట్ విన్స్‌లెట్‌కు తల్లిపాత్రలో ఫ్రాన్సెస్ ఫిషర్ నటించారు. తనకు ఆర్‌ఆర్‌ఆర్ మూవీలో రామ్‌చరణ్ నటన డ్యాన్స్ ముఖ్యంగా కీలక సీన్స్‌లో ఆయన పెర్ఫామెన్స్ బాగా నచ్చిందని పోస్ట్‌చేశారు. ప్రస్తుతం ఆమె పెట్టిన ట్విట్టర్ పోస్ట్ ట్రెండింగ్ మారి వైరల్ అవుతోంది.

# 'ధూమ్ ధామ్' ఫ్యాన్స్‌మీట్



టాలీవుడ్ నాచురల్‌స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'దసరా'.. ఈచిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ చిత్రాన్ని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ అయినఫస్ట్‌లుక్‌తోపాటు ధూమ్ ధామ్ దోస్తాన్.. సాంగ్ యూట్యూబ్‌లో



మంచి స్పందన రాబట్టుకుంది.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. కాగా ఈమూవీని సమ్మర్ కానుకగా ఈ ఏడాది మార్చి 30న భారీ ఎత్తున రిలీజ్ చేయనున్నారు.. కాగా బుధవారం నాని తన ఫ్యాన్స్‌తో 'ధూమ్ ధామ్ ఫ్యాన్స్ మీట్' నిర్వహించారు. తనని కలవటానికి వచ్చిన ప్రతి ఒక్క అభిమానితో ఎంతో ఓపికగా ఫొటోలు దిగారు.. మరికొందరితో కాసేపు ముచ్చటించారు. దీంతో ఆయన అభిమానులుఎంతో ఆనందం వ్యక్తంచేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# పవర్‌ఫుల్ యాక్షన్ మూవీగా 'వరిసు'



ఇళయదళపతి విజయ్ నటించిన తాజా చిత్రం 'వరిసు'.. ఈచిత్రానికి వంశీపైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు ఈచిత్రాన్ని భారీవ్యయంతో నిర్మిస్తున్నారు. తొలి నుంచి విజయ్ అభిమానులతోపాటు ప్రేక్షకుల్లో మంచి అంచనాలు న్నాయి.. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్లు , సాంగ్స్ అన్నింటికీ మంచి స్పందన వస్తోంది.. ఇప్పటి వరకు మూవీపై ఉన్న అంచనాలను మరింతగా పెంచేశాయి.. కాగా బుధవారం ఈచిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌లో విజయ్ పవర్‌ఫుల్ డైలాగులు, స్టైల్, యాక్టింగ్ ఎంతో బాగు న్నాయి. యాక్షన్ సీన్స్‌తో పాటు థమన్ సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ అదరిపోయేలా ఉన్నాయి. కార్తీక్ విజువల్స్ ఆకట్టుకున్నాయి.. యూట్యూబ్‌లో ఈ ట్రైలర్ భారీ వ్యూస్ తో దూసుకుపోతోంది.. ఈ మూవీ తెలుగు డబ్బింగ్ వెర్షన్ 'వారసుడు' ట్రైలర్‌ను బుధవారం రాత్రి విడుదల చేశారు. తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతి కానుకగా ఈనెల 12న ప్రేక్షకుల వద్దకు ఈచిత్రం రాబోతోంది.




న్యూ ఫొటో లుక్
జాన్వీకపూర్

# కింగ్ నాగార్జునచే 'పాప్ కార్న్' ట్రైలర్ రిలీజ్

ముఖ పరిచయం లేని అబ్బాయి, అమ్మాయి ఓ షాపింగ్ మాల్‌లోకి ఎంటర్ అవుతారు. అక్కడ షాపింగ్ పూర్తిచేసుకుంటారు. లిఫ్ట్ ఎక్కుతారు. ఎక్కగానే ఆ అమ్మాయి తాను లిఫ్ట్ నుంచి బయటకు వెళ్లిపోవాలనుకుంటుంది.. ఆ అబ్బాయి తనని లాగి పెట్టి ఒకటి కొడతాడు.. అడిగితే ఫ్రాంక్ చేశానంటాడు.. అలాంటి ఈజీ గోయింగ్ మైండ్ సెట్ ఉన్న అబ్బాయి తనొక మ్యూజీషియన్.. ఇక అమ్మాయి విషయానికొస్తే.. తనొక ఎద్ద అందగత్తెననే కాన్ఫిడెనన్స్‌తో ఉంటుంది. ఇలాంటి భిన్నమైన మనస్తత్వాలున్న వీరిద్దరు అనుకోకుండా షాపింగ్ మాల్‌లోని లిఫ్ట్‌లో ఇరుక్కుంటారు. ఆతర్వాత ఏం జరిగిందనేది తెలియాలంటే పాప్‌కార్న్ సినిమా చూడాల్సిం




దేనని మేకర్స్ అంటున్నారు.. అవికా గోర్, సాయి రోన్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్ కార్న్... ఎంఎస్ చలపతి రాజుసమర్పణలో ఆచార్య క్రియేషన్స్, అవికా స్క్రీన్ క్రియేషన్స్ బ్యానర్లపై బోగేంద్ర గుప్తా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ గంధం దర్శకత్వం వహిస్తున్నారు. బుధవారం ఈ మూవీ ట్రైలర్నుఉ కింగ్ నాగార్జున విడుదల చేశారు. సినిమా పెద్ద హిట్ కావాలని యూనిట్‌కు అభినందనలు తెలిపారు. రొటీన్‌కు భిన్నంగా దర్శకుడు మురళి గంధం పాప్‌కార్న్ మూవీని తెరకెక్కించినట్టు ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందని దర్శక, నిర్మాతలు తెలిపారు.

**ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'నటసింహ' నందమూరి బాలకృష్ణ -గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో 'వీరసింహారెడ్డి', మెగాస్టార్ చిరంజీవి-బాబి కొల్లి కాంబినేషన్‌లో 'వాల్తేరు వీరయ్య' చిత్రాలు సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్నాయి.. వీరసింహారెడ్డి ఈనెల 12న విడుదల కానుండగా, ఈనెల 13న 'వాల్తేరు వీరయ్య' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈరెండు చిత్రాల్లోని పాటలు ఇప్పటికే అనూహ్య స్పందన రాబట్టుకున్నాయి.. ఈ పాటలకు ప్రముఖ రచయిత రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. ఈసందర్భంగా రామజోగయ్యశాస్త్రితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



# ప్రతి పాటకు సవాల్ ఉంటుంది...

ప్రతి పాటకు సవాల్ ఉంటుందండీ.. ఉదాహరణకు ఒక ప్రేమ పాటే రాస్తున్నాం అనుకోండి.. మనమే ఇప్పటికి బోలెడు ప్రేమ పాటలు రాసుంటాం.. ఈ పాటలో ఏం కొత్తగా చెప్పాలనే ఒత్తిడి కచ్చితంగా ఉంటుంది. బాలయ్యగారికి ఇదివరకే కొన్ని పాటలు రాశాం.. ఈ సారి ఏం కొత్తగా చెప్పాలనే ఒత్తిడి, సవాల్ ఉంటుంది..

**మా బావ మనోభావాలు.. ఐడియా ఎవరిది?**

మా బావ మనోభావాలు ఐడియా నాదే.. ఒకసారి తమన్‌తో చెబితే దాచిపెట్టమని చెప్పాడు.. తర్వాత దర్శకుడు గోపీచంద్‌కు చెప్పటం పాట చేయటం జరిగింది. మనోభావాలు అందరూ సమకాలీనంగా వాడే మాటే.

**మాస్ మొగుడు..పాట గురించి?** మాస్ మొగుడు పాట మంచి ఊపుతో ఉంటుంది. క్లైమాక్స్‌కి తగ్గట్టుగా ఉంటుంది.

**వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య ఈరెండు చిత్రాలు ఎలా ఉండబోతున్నాయి?**

వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య రెండు సినిమాలు ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్‌తో పాటు మంచి మ్యూజికల్ ట్రీట్ ఇస్తాయి. ఈ రెండు చిత్రాలు బూమ్ బద్దలు రికార్డులు సృష్టిస్తాయి.

**బాలకృష్ణ, చిరంజీవి చిత్రాలకు పాటలు రాస్తుననపుడు ప్రత్యేకంగా ఎలాంటి శ్రద్ధ తీసుకుంటారు? వాళ్ల నుంచి మీరు అందుకున్న కాంప్లిమెంట్స్?**

బాలకృష్ణ, చిరంజీవి గార్ల ఇమేజ్ పాట రాయటానికి ఒక ఊతమిస్తుంది.. కొన్ని మాటలు వాళ్ల ఇమేజ్‌కే రాయగలం.. చిరంజీవిగారికి రాసిన పాట విని చాలా బావుందని అన్నారు. అలాగే మనోభావాలు పాట షూటింగ్ జరిగినపుడు సెట్‌కి వెళ్లాను. బాలకృష్ణగారు కూడ బావుందని అభినందించారు. మనోభావాలు పాట విజువల్‌గా కూడ చాలా కిక్ ఇచ్చింది.

**ట్యూన్‌కి లిరిక్స్ రాస్తారా? లిరిక్స్‌కి ట్యూన్ చేస్తారా?**

సంగీత దర్శకుడికి, లిరిక్ రైటర్‌కి కేంద్ర బిందువు దర్శకుడు.. ఆయన కథ, సందర్భం, విజన్‌కి తగ్గట్టు పనిచేయాల్సి ఉంటుంది.. ఎక్కువ సమయాల్లో ట్యూన్‌కే లిరిక్స్ రాస్తాను.

**యువ గేయరచయితలకు మీరిచ్చే సలహా?**

మనలో ఆసక్తి, పాటకు రాసే లక్షణం ఉందో లేదో చూసుకోవాలి.. కొందరు చాలా మంచి కవిత్వం రాసే ప్రతిభ కలిగి ఉంటారు. కానీ ఇక్కడ ట్యూన్‌కి రాయటం ప్రధానం.. అలాగే కొన్ని సార్లు ట్యూన్ లేకుండా కూడ రాయాలి.. ఎంతగొప్పగా రాసినా సింపుల్‌గా రాయటం ఇక్కడ ప్రధానం.. బాగా చదవాలి.. అన్నికంటే ముఖ్యంగా ఓర్పు, పట్టుదల, సహనం ఉండాలి

**'నీకేమో అందమెక్కువ.. నాకేమో తొందరెక్కువ'.. పాట గురించి చెప్పండి?**

ఈ లిరిక్స్‌లో సౌండింగ్ సరదాగా అన్పించింది.. దేవిశ్రీ ప్రసాద్‌తో చెప్పాను.. దాని చుట్టూ ఒక కాన్సెప్ట్ అనుకుని ఒక ట్యూన్ ఇచ్చారు. పాట చాలా అద్భుతంగా వచ్చింది.

**ఈ రెండు సినిమాల్లో యాక్టర్‌గా ఎక్కడైనా మెరిశారా?**

'వీరసింహారెడ్డి' మా భావ మనోభావాలు పాటలో ఓ చోట కన్పిస్తా.

**సంక్రాంతి సినిమాలన్నిటికీ లిరిక్స్ రాశారు కదా.. ఈ సంక్రాంతి మీదే అన్పిస్తోంది?**

అనుకుంటే జరగదు. అలా కుదిరిందంతే.

**చాలా పాటలు రాస్తూనే ఉంటారు కదా.. ఎక్కడైనా రైటర్స్ బ్లాక్ ఉంటుందా?**

అలా ఏమీ ఉండదు.. ఇన్నాళ్ల అనుభవంతో టెక్నిక్, అలవాటు ప్రకారం కంటెంట్ ఇవ్వటం జరిగిపోతుంది.. అయితే గొప్ప పాట రావాలి.. నెక్ట్స్ లెవల్ కంటెంట్ కావాలంటే మాత్రం కొంత సమయం పడుతుంది.

**'వీరసింహారెడ్డి','వాల్తేరు వీరయ్య'లో అలా నెక్ట్స్‌లెవల్ కంటెంట్ అనుకునే పాటలు ఏంటి?**

వీరసింహారెడ్డి వాల్తేరు వీరయ్య చిత్రాల్లో అన్ని పాటలు నెక్ట్స్‌లెవల్‌లో ఉంటాయి.. ఏ పాటకు ఆ పాటే ప్రత్యేకంగా ఉంటుంది.. పెద్ద సినిమాలకు వచ్చేసరికి కావాల్సిన సమయం ఇస్తారు. పైగా అఖండ సినిమాకు రాయలేదు.. ఆ పట్టుదల ఉంటుంది.. క్రాక్ తర్వాత గోపీచంద్‌తో మళ్లీ కలిసి పనిచేస్తున్నాను.. వీరసింహారెడ్డి సింగిల్ కార్డ్ రాశాను.. మొదటి నుంచి కథ చెప్పారు. కథ చెప్పిన తర్వాత బలంగా రాసే అవకాశం ఉంటుంది. తమన్‌తో కలిసి అన్ని పాటలు అద్భుతంగా చేశాం.. విడుదలైన మూడు పాలు సూపర్‌హిట్ అయ్యాయి.. నాలుగోపాట కూడ అంతకు మించి ఉంటుంది.

**సింగిల్ కార్డ్ రాస్తున్నపుడు మీపై ఒత్తిడి ఉంటుందా?**

సింగిల్ కార్డ్ అయినా, ఒక్క పాట అయినా, దర్శ:కుడి కల కోసమే గేయరచయిత పనిచేస్తాడు.. దర్శకుడు విజన్‌కితగ్గట్టు అడుగులు వేయటంలోనే గేయ రచయిత గొప్పదనం ఉంటుంది.. అయితే సింగిల్ కార్డ్ రాయటంలో ఒక సౌలభ్యం ఉంటుంది.. పాటలన్నీ ఒకరే రాస్తారు కాబట్టి ఏ పాటలోఎలాంటి మాట వాడాం.. ఏభావం చెప్పాం.. ఫ్లో సరిగా ఉందోలేదో చెక్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆరు పాటలు ఆరుగురు రాస్తే మాత్రం ఈ కోఆర్డినేషన్ పని దర్శకుడు చూసుకోవాల్సి వస్తుంది.

**పెద్ద హీరోల సినిమాలకు రాస్తున్నపుడు అభిమానుల అంచనాలు అందుకోవటం సవాల్‌గా ఉంటుందా?**



'వీరసింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' బూమ్ బద్దలు రికార్డులు సృష్టిస్తాయి..

# నేటి కాలంలో సనాతన ధర్మాన్ని మనం కాపాడుకోవాలి

## 'ఏ జర్నీ టు కాశీ' రిలీజ్ డేట్

వారణాసి క్రియేషన్స్ పతాకంపై చైతన్య రావు, అలెగ్జాండర్ సాల్ని కోవ్, ప్రియా పాల్వాయి, కేటలిన్ గౌడ ముఖ్య తారాగణంగా ముని కృష్ణ దర్శ కత్వంలో కెపి లోకనాథ్, దొండ్ల బాలాజీ, శ్రీధర్ వారణాసి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఏజర్నీ టు కాశీ... ఈచిత్రం జనవరి 6న విడుదల అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ప్రముఖ దర్శకుడు శేఖర్ సూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు,. టైటిల్ చాలా బాగుంద"న్నారు.. కాశీతో నాకు మంచి అనుబంధం ఉందన్నారు. 2014 లో షూటింగ్ కోసం నేను కాశీలో 60 రోజులు ఉన్నానని, ట్రైలర్ చూశానని అన్నారు. బాగా బాగుందన్నారు. దర్శకుడి ఉద్దేశ్యం అద్భుతంగా ఉంద న్నారు.. నేటి కాలంలో మన సనాతన ధర్మాన్ని మనం కాపాడుకోవా లన్నారు. ఇలాంటి మంచి కథ తీసిన దర్శకుడు , నిర్మాతలకు నా కృతజ్ఞతలు అని తెలిపారు. ప్రేక్షకులు ఇలాంటి సినిమాలు చూడాలన్నారు. జనవరి 6న విడుదల అవుతుందన్నారు. అందరూ తప్పకుండా చూడాలన్నారు. దర్శ కుడు ముని కృష్ణ మాట్లాడుతూ, ఈచిత్రం కాశీ యాత్రకు సంబంధించిన కథ అన్నారు. కాశీ బ్యాక్‌డ్రాప్‌లో ఒక కుటుంబ కథ అన్నారు. మేం ఈచిత్రాన్ని చాలా ఎంటర్‌టైన్‌మెంట్‌గా



తీర్చిదిద్దామన్నారు. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా కథగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో దొరడ్ల బాలాజీ, సింగర్ గోమతి అయ్యర్. సంగీత దర్శకుడు ఫణికళ్యాణ్, హీరోయిన్ కేటలిన్ గౌడ తదితరులు మాట్లాడారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: 'జగమే మాయ' యూనిట్

ధన్య బాలకృష్ణ, చైతన్యరావు, తేజ ఐనంపూడి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం 'జగమే మాయ'.. సునీల్ పుప్పాల దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని జ్యాపి స్టూడియోస్ బ్యానర్‌పై ఉదయ్ కోలా, శేఖర్ అన్నే నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈచిత్రం ఘన విజయం సాధించింది.. తెలుగు, తమిళ, హిందీ, అన్ని




భాషల్లో ప్రేక్షకులను అలరించింది ఈ నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఉదయ్ కోలా మాట్లాడుతూ, తెలుగుతో పాటు హిందీ, మలయాళ, కన్నడ, తమిళ భాషల్లో విడుదల చేశామన్నారు. అన్ని భాషల్లో టాప్ ట్రెండింగ్‌లోఉందన్నారు. హాట్‌స్టార్ టీంకు కృతజ్ఞతలు అని తెలిపారు. సునీల్ అద్భుత స్క్రిప్టుతో వచ్చాడని, చాలా హార్డ్‌వర్క్‌చేశాడన్నారు. ధన్య బాలకృష్ణ, చైతన్యరావు, తేజ అందరూ వండర్‌ఫుల్‌గా నటించారన్నారు. వంశీ శేఖర్‌గారు, హాస్‌టాగ్ మీడియా ఎంతో సపోర్ట్‌చేసిందన్నారు. అందరికీ ధన్యవాదాలు అన్నారు. సునీల్ పుప్పాల మాట్లాడుతూ నిర్మాతగారు నాపై నమ్మకంతో ఉన్నారని, ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ గొప్ప ఆనందాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో చైతన్యరావు, తేజ ఐనంపూడి తదితరులు మాట్లాడారు.

# కొత్త వెబ్ సిరీస్ టైటిల్

అందాల భామ రెజీనా కసాండ్రా ఇటీవల 'శాకిని డాకిని' చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే.. ఈ సినిమాలో ఆమె ట్రైనీ పోలీసు పాత్రలో మెప్పించారు.. ఇపుడు ఆమె 'జాన్‌బాజ్ హిందుస్తాన్ కే' అనే



వెబ్‌సిరీస్‌లో పవర్‌ఫుల్ ఐపిఎస్ అధి కారిణిగా కన్పిం చనున్నారు. ప్రముఖ ఓటిటి ఫ్లాట్‌ఫామ్ జీ5 ఈ ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్‌ను ప్రకటించింది.. ఈ వెబ్‌సిరీస్‌లో రెజీనా కసాండ్ర హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసిరీస్ సంబంధించిన ప్రకటన వీడియో ఆన్‌లైన్‌లో విడుద లైంది.. శ్రీజిత్ ముఖర్జీ దీనికి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇందులో బరున్ సోబ్తి, మితా వశిష్ట్ , సుమిత్ వ్యాస్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈసిరీస్ అందుబా టులోకి రానుంది. ప్రీమియర్ తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

# డెహ్రాడూన్ నుంచి ముంబై ఆసుపత్రికి
# రిషబ్ తరలింపు



**డెహ్రాడూన్, జనవరి 4:** రోడ్డు ప్రమాదంలో గాయపడి డెహ్రాడూన్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ప్రముఖ క్రికెటర్ రిషబ్‌ను ముంబైలోని ఓ ఆసుపత్రికి తరలించనున్నారు. గత శుక్రవారం పంత్ నడుపుతున్న కారు ఘోర రోడ్డు ప్రమాదానికి గురవడం తెలిసిందే. మోకాలులో లిగమెంట్ కట్ అయిపోవడంతో పాటు, నుదురు, వీపుపై గాయాలయ్యాయి. అప్పటి నుంచి అతడికి డెహ్రాడూన్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు. మెరుగైన చికిత్స కోసం పంత్‌ను ముంబైలోని ఓ ఆసుపత్రికి తరలించాలని బిసిసిఐ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా బిసిసిఐ ప్యానెల్ వైద్యులు రిషబ్ పంత్ వైద్య రిపోర్ట్‌లను పరిశీలించి, అతడి తాజా పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. దీని ఆధారంగా అవసరమైతే మెరుగైన చికిత్స కోసం అతడ్ని విదేశానికి తరలించే ఆలోచన చేస్తున్నట్లు, ముఖ్యంగా లండన్‌కు తరలించొచ్చని సమాచారం. మరోవైపు చికిత్స తో పంత్ క్రమంగా కోలు కుంటున్నా డన్నది తాజా సమాచారం. మళ్లీ పంత్ బ్యాట్ పట్టాలంటే మోకాలు లిగమెంట్ సమస్య పూర్తిగా నయం కావాలి. ఈ విషయంలోనే అతడికి మెరుగైన వైద్యం అందించాలన్నది బిసిసిఐ యోచనగా తెలుస్తోంది. చికిత్సతో పంత్ కోలుకోవడాన్ని బిసిసిఐ పర్యవేక్షించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పంత్ త్వరగా కోలుకోవాలని తోటి క్రికెటర్లు, అభిమానులు కూడా కోరుకుంటున్నారు.

# 67 కోట్లను దాటేసిన మహమ్మారి మరణాలు
## ప్రపంచంలో 66.62 కోట్ల కరోనా కేసులు

**జెనీవా, జనవరి 4:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ ఉధృతమవుతూనే ఉంది. చిన్న చిన్నదేశాల్లో వైరస్ మరోసారి ప్రజలను భయకంపితులను చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 66.62 కోట్లమందికికరోనాసోకి 67.01 లక్షలమంది చనిపోయారు. మరో 42,196 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.32 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.83 లక్షలమంది చనిపోయారు. మరో 7527 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.34 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.16 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.79 లక్షలమంది చనిపోయారు. మరో 9648 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.40 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తంకరోనా బాధితులు 20.79 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 13,696 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.23 కోట్లమందిఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తూనే ఉన్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 20.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 13,696 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.23 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.70 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.42 లక్షలమంది చనిపోయారు. మరో 10,333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.45కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,366 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లమందికిపైగా రికవరీకాగా మరో 4,44,196 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.36 కోట్లమందికికరోనాసోకి వారిలో 23,474 మందిచనిపోయారు. రికవరీలు 1.33కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2,59,693 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చికిత్సలుపొందుతున్నట్లు తేలింది.

# గ్రీన్ హైడ్రోజెన్ మిషన్‌కు రూ.19,744కోట్లు
## కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ,జనవరి 4:** కేంద్ర కేబినెట్ జాతీయ హరిత హైడ్రోజెన్ మిషన్‌కు 19,744 కోట్లరూపాయలు కేటాయించింది. స్వచ్ఛ ఇంధన ఉత్పత్తిరంగంలో ప్రపంచ హబ్‌గా భారత్‌ను తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ మొత్తం కేటాయించినట్లు ప్రభుత్వంప్రకటించింది. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాలకేబినెట్ ఈమేరకు ఆమోదించినట్లు కేంద్రమ ంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ప్రాథమికంగా ఈ మిషన్‌కు 19,744 కోట్లు కేటాయించామని, సైట్ పథకంకోసం ఇందులోనే 1466 కోట్లు కూడా ఉన్నట్లు తెలిపారు. పైలట్‌ప్రాజెక్టులకు ఈమొత్తం వినియోగిస్తారు. పరిశోధన అభివృద్ధిరంగాలకు 400 కోట్లు, మిషన్ ఇతర విభాగాలకు రూ.388 కోట్లు కేటాయించారు. పునరుత్పత్తి విద్యుత్ మంత్రిత్వశాఖ ఈస్కీం అమలుకోసం మార్గదర్శకాలురూపొందిస్తుంది. హరిత హైడ్రోజన్ ఉత్పత్తిసామర్థ్యం కనీసం ఐదు ఎంఎంటి అంటే పదిలక్షల మెట్రిక్‌టన్నులు సాలీనా ఉత్పత్తి చేసేటట్లు ఉండాలి. 2030నాటికి భారత్‌లో పునరుత్పత్తి ఇందన సామర్థ్యం 125 గిగావాట్లకు చేర్చేటట్లుగా ఈ ఉత్పత్తిరంగం సామర్థ్యం పెరగాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆరుక్షల మందికి ఉద్యోగాలతోపాటు ఎనిమిదిలక్షలకోట్ల పెట్టుబడులు కూడా అందుతాయని కేబినెట్ అంచనావేసింది. ఇప్పటివరకూ దిగుమతిచేసుకుంటున్న శిలాజ ఇంధనాలకు లక్షకోట్లవరకూ వ్యయం అవుతోంది. ఈపథకం వల్ల 2030నాటికి హరితవాయు ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నులవరకూ తగినంచేందుకు వీలవుతుందని కూడా కేబినెట్‌లో చర్చించారు. అంతేకాకుండా ఈ మిషన్‌వల్ల ఎగుమతి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. గ్రీన్ హైడ్రోజెన్‌తోపాటు సహ ఉత్పన్నాలు, పారిశ్రామిక, మొబిలిటీ, ఇంధనరంగాల్లో కర్బన ఉద్గారాలను కూడా తగ్గిస్తుంది. ఇక ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. దేశీయంగా ఉత్పత్తిరంగ సామర్థ్యాలను పెంపొందిస్తుంది. మరింతగా ఉపాధి అవకావాలను కల్పిస్తుంది. అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడంతో పాటు ఈ రంగంలో మరింత పెట్టుబడులను పెంచుతుందని అంచనావేసారు. డిమాండ్ సృష్టితో పాటు, ఉత్పత్తి, వినియోగం, గ్రీన్ హైడ్రోజెన్ ఎగుమతులకు కూడా తోడ్పడుతుంది. అన్ని సంబంధిత మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వశాఖలు, ఏజెన్సీలు, సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపరిధిలో సమన్వయంతోకూడిన కార్యాచరణ అమలుచేయాలని మిషన్ లక్ష్యాలను చేరుకోవాలని కేబినెట్ సూచించింది.

ఈ మొత్తం వ్యవస్థకు కేంద్ర పునరుత్పత్తి ఇంధన వనరులశాఖ పర్యవేక్షణచేస్తుందనినిర్ణయించారు.

అంతేకాకుండాప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాన్ని కూడాపెంపొందించేందుకునిర్ణయించారు. వ్యూహాత్మక హైడ్రోజెన్ ఇన్నొవేషన్ భాగస్వామ్యం(షిప్) పథకం కూడా ఈ మిషన్‌లో ఒక అంతర్భాగం. ఆర్‌అండ్‌డి ప్రాజెక్టులు లక్ష్యసాధన దిశగా, నిర్ణీత వ్యవధిలో పూర్తయ్యేటట్లు మంత్రిత్వశాఖ చూస్తుంది. అంతర్జాతీయంగా అమలవుతున్న టెక్నాలజీలను అనుసంధానం చేసి సమన్వయంతోకూడిన వృత్తినైపుణ్య విధానం ఈ మిషన్‌లో అంతర్భాగంగా ఉంటుంది.

# పశువుల అక్రమ రవాణా కేసులో
## టిఎంసినేత అనుబ్రతా మండల్‌కు బెయిల్ నిరాకరణ



**కోల్‌కత్తా,జనవరి 4:** పశువులఅక్రమరవాణా కేసులో టిఎంసి నేత అనుబ్రతా మండల్ బెయిల్‌పిటిషన్‌ను కోల్‌కత్తా హైకోర్టు తిరస్కరించింది. మండల్ తరపున సీనియర్ న్యాయవాది కేంద్ర మాజీ మంత్రి కపిల్‌సిబాల్ వాదనలు వినిపించారు. తృణమూల్ కాంగ్రెస్‌నేతగానుభీర్‌భుమ్ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న మండల్ 145 రోజులుగా కస్టడీలోనే ఉన్నట్లు ఆయన కోర్టుకు నివేదించారు. అయితే ఈకేసులో ప్రధాన నిందితుడు బిఎస్ఎఫ్ అధికారి సతీష్‌కుమార్‌కు కేవలం 33 రోజుల్లోనే బెయిల్‌మంజూరుచేసారని ఆయన తెలిపారు. పశువుల అక్రమరవాణాకేసుకు సంబంధించి కేంద్రదర్యాప్తుసంస్థ సిబిఐ మండల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అయితే సిబిఐ ఈ వాదనను వ్యతిరేకించింది. విచారణకు ఆటంకం కలిగిస్తారని, పశువుల అక్రమరవాణాకేసులో సాక్షులను ఒత్తిడిచేసే ప్రమాదం ఉందని వాదించింది. జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, ఎకె గుప్తాలతోకూడిన డివిజన్ బెంచ్ బెయిల్ అభ్యర్థనను తిరస్కరించింది. ఈ తరుణంలో కోర్టు నిందితుడి అభ్యర్థనను పరిగణనలోనికి తీసుకోలేదని స్పష్టంచేసింది. సిబిఐ తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి బీర్‌భుమ్‌జిల్లానుంచి బంగ్లాదేశ్‌కు పశువుల అక్రమరవాణాను సజావుగా సాగేందుకు పావులు కదిపారని వాదించింది. అయితే మండల్ తరపు న్యాయవాది ఇందుకు సంబంధించి సిబిఐ ఎలాంటి ఆధారాలను సాధించలేకపోయిందన్నారు.

# ఢిల్లీలో మరో యువతికి కత్తిపోట్లు

**న్యూఢిల్లీ,జనవరి 4:** ఢిల్లీలోమరో విషాదఘటన చోటుచేసుకుంది. 21 ఏళ్ల యువతిని ఆమె స్నేహితుడే కత్తితోపొడిచాడు. ఒకటిరెండుసార్లుకాదు సుమారు ఐదారుసార్లు కత్తితోపొడిచినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆదర్శనగర్‌లో జరిగిన ఈసంఘటన వివరాల్లోకి వెళితే తనతో స్నేహాన్ని కట్‌చేసిందన్న కోపంతో ఆతడు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు సుఖ్వందర్‌ను అరెస్టుచేసారు. ఆతడిపై ఐపిసి 307 కింద కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. వారిద్దరూ చాలాకాలంగా స్నేహితులని, ఇటీవలే వారిద్దరిమధ్య మాటలు లేవని, దీనితో ఆతడు ఆగ్రహానికి లోనయ్యాడని కత్తితో దాడిచేసిన సుఖ్వందర్ అక్కడినుంచి పారిపోయాడన్నారు. అంబాలాకు పరారైన ఆతడినిపోలీసులు పట్టుకున్నారని, కత్తిపోట్లతోప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ యువతిని బాబు జగజ్జీవన్‌రామ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

# మద్యం మత్తులో మహిళపై మూత్రవిసర్జన

**న్యూయార్క్, జనవరి 4:** పీకల దాకా మద్యం సేవించిన వ్యక్తి ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లో ఓ అసహ్యకరమైన పని చేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడగా, ఎయిర్ ఇండియా కూడా ఇది నిజమేనని అంగీకరించింది. నవంబరు 26న జరిగిన ఈ ఘటన వివరాలను పరిశీలిస్తే, న్యూయార్క్ నుంచి న్యూఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఎఐ102, బిజినెస్ క్లాస్‌లో ఓ సీనియర్ సిటిజన్ మహిళ ప్రయాణిస్తోంది. విమానంలో లైట్స్‌ను ఆఫ్ చేసిన తర్వాత, అదే తరగతిలో ప్రయాణిస్తున్న ఓ తాగుబోతు వ్యక్తి లేచి సదరు మహిళ సీటు వద్దకు వచ్చి మూత్ర విసర్జన చేశాడు. ఆ తర్వాత కూడా అతడు అక్కడే నిలుచుని ఉండడంతో, తోటి ప్యాసింజర్ ఒకరు అక్కడి నుంచి వెళ్లాలని కోరాడు. ఈ చెత్త పని గురించి సదరు బాధిత మహిళ నేరుగా టాటా గ్రూప్ చైర్ పర్సన్ చంద్రశేఖరన్ దృష్టికి తీసుకెళ్లారు. జరిగిన ఘటన పట్ల క్యాబిన్ క్రూ సిబ్బందిలో ఏ మాత్రం చలనం లేదని, ఓ జత పైజామా ఇచ్చి మార్చుకోవాలని సూచించారే కానీ, సదరు ప్యాసింజర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి పోలీసు, నియంత్రణ సంస్థకు తెలియచేశామని, సదరు బాధిత మహిళతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. విచారణ అనంతరం నిందితుడిపై తగిన చర్య తీసుకుంటామని ప్రకటించింది. సదరు ప్రయాణికుడిని నో ఫ్లై జాబితాలో చేర్చేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసింది.

# మధ్యప్రదేశ్ బిజెపి బహిష్కృత నేత
## హోటల్ కూల్చివేత!

**భోపాల్, జనవరి4:** నేరారోపణలు ఎదుర్కొంటున్న బహిష్కృత బిజెపి నేతకు చెందిన అక్రమ కట్టడాన్ని మధ్యప్రదేశ్ సర్కార్ కూల్చివేసింది. అనుమతుల్లేకుండా, రోడ్డును ఆక్రమించి కట్టిన హోటల్‌ను నేలమట్టం చేసింది. మధ్యప్రదేశ్‌లో అధికారులు డైనమేట్స్ పెట్టి హోటల్‌ను కూల్చి వేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన బిజెపి బహిష్కృత నేత మిశ్రి చాంద్ గుప్తా తన ప్రత్యర్థి జగదీశ్ యాదవ్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కిందటి యేడాది డిసెంబర్ నెల 22వ తారీఖున తన కారుతో యాదవ్‌ను తొక్కించి చంపారని ప్రచారం జరుగుతోంది. అప్పటి నుంచి గుప్తా పరారీలో ఉన్నారు. గుప్తాపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే గుప్తాను ఇంతవరకు పట్టుకోకపోవడంపై స్థానికంగా విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇండోర్‌లోని చాంద్ గుప్తాకు చెందిన హోటల్ జైరామ్ ప్యాలెస్‌ను అధికారులు కూల్చేశారు. గుప్తా ఈ హోటల్‌ను రోడ్డును ఆక్రమించి కట్టారని ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 60 డిటోనేటర్లు అమర్చారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని జైరామ్ ప్యాలెస్‌ను కూల్చిశారు.

# 18 యేళ్ల వరకు లెక్కలు చదవాల్సిందే!
## బ్రిటన్లకు తప్పనిసరి చేయనున్న సునాక్



**లండన్, జనవరి4:** ద్రవ్యోల్బణం, వైద్య సేవల్లో సంక్షోభం, జీతాలు పెంచాలని సిబ్బంది సమ్మెకు దిగడం వంటి పలు సమస్యలు బ్రిటన్ అధికార కన్జర్వేటివ్ పార్టీని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో కొత్త సంవత్సరంలో ఆ దేశ ప్రధాని రిషిసునాక్ మొదటి ప్రసంగం చేయనున్నారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపడానికే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇది నా అనుభవపూర్వకంగా గ్రహించాను. జీవితంలో నేను పొందిన ప్రతి అవకాశం విద్య వల్లనే లభించిందది. అందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి చిన్నారికి అత్యుతన్న ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చాను. సరైన ప్రణాళికతో దీనిని అందించాలనుకకుంటున్నాను. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యావ్యవస్థలతో మనం పోటీ పడలేకపోవడానికి నాకు కారణం కనిపించడం లేదు. ప్రస్తుతం 16 నుంచి 19 యేళ్ల మధ్య వయసులో ఉన్న సగం మంది యువత గణితాన్ని పాఠ్యాంశంగా ఎంచుకోవడం లేదు. మన పిల్లలకు ఇంతకుముందుతో పోలిస్తే భవిష్యత్తులో ఉద్యోగాలకు అనలిటికల్ నైపుణ్యాల అవస రం తప్పనిసరి. ఆ నైపుణ్యాలు లేకుండా వారిని బయ టకు పం పిం చడం వారిని నిరాశ పరచడమే అవు తుంది అని మెరుగైన బ్రిటన్‌ను తీర్చిదిద్దడంపై సునాక్ దృష్టి పెట్టారని తెలుస్తోంది. 18 యేళ్ల వయసులో ఉన్న విద్యార్థులు గణితాన్ని ఎంచుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే దేశం పట్ల గర్వంగా ఉండాలని, ద్రవ్యోల్బణం, ఇంధన బిల్స్, వైద్య సేవల సంక్షోభం గురించి ఆందోళన చెందవద్దని చెప్పారు. అక్రమ వలసల సమస్యకు పరిష్కారం ఉపకరిస్తుందన్నారు. గత కొద్దికాలంగా కన్జర్వేటివ్ పార్టీ అనేక వివాదాలతో సతమతమవుతోంది. నెలల వ్యవధిలో ముగ్గురు ప్రధానులు మారడంతో ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత మొదలైంది. దేశంలో ప్రస్తుత ఆర్థిక, ఇంధన సమస్యలు కూడా దీనికి తోడయ్యాయి.

# అంధకారంలోకి దాయాది పాక్
## విద్యుత్ ఆదా కోసం మాల్స్ మూసివేత



**ఇస్లామాబాద్, జనవరి 4:** కొత్త సంవత్సరం పాకిస్థాన్‌కి కన్నీటిని తెచ్చింది. ఇప్పటికే పాక్ ఆర్థికం శ్రీలంక బాటలో నడుస్తోంది. ఏ క్షణంలోనైనా అప్పుల ఊబిలో కూరుకున్న దాయాది అంధకారంలోకి జారుకుంటుందని ఇప్పటికే ఆర్థిక వేత్తలు పలు మార్లు హెచ్చరించారు. ఆర్థిక రంగం కుదేలవడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్ ప్రభుత్వం వీలు కుదిరిన చోటల్లా పొదుపు మంత్రం పాటిస్తోంది. విదేశాల్లో నిరుపయోగంగా ఉంటున్న ఆస్తులను గుర్తించి అమ్మకానికి పెడుతోంది. దేశంలోనూ పొదుపు చర్యలు పాటించడంలో కఠినంగా వ్యవహరిస్తోంది. తాజాగా విద్యుత్ ఖర్చును తగ్గించుకోవడానికి వినూత్న నిర్ణయం తీసుకుంది. షాపింగ్ మాల్స్, మ్యారేజీ హాళ్లు రాత్రిపూట తెరిచి ఉంచడంపై ఆంక్షలు విధించింది. రాత్రి 8:30 గంటలకల్లా షాపింగ్ మాల్స్, రాత్రి పది దాటేలోగా మ్యారేజీ హాళ్లు మూసేయాలని ఆదేశాలు జారీచేసింది. నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ ప్లాన్‌లో భాగంగా పాకిస్థాన్ కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఆయిల్‌పైనా ఆంక్షలు విధించాలని నిర్ణయించింది. మార్కెట్లు, మ్యారేజీ హాళ్లు, షాపింగ్ మాల్స్‌ను రాత్రిపూట తొందరగా మూసేయడం వల్ల దాదాపు 6 వేల కోట్లు పొదుపు చేయొచ్చని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి క్వాజా ఆసిఫ్ పేర్కొన్నారు. పాత తరం విద్యుత్ బల్బుల ఉత్పత్తిని ఫిబ్రవరి 1 నుంచి, కొన్ని రకాల ఫ్యాన్ల ఉత్పత్తిని జులై నుంచి ఆపేయనున్నట్లు మంత్రి చెప్పారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై రూ.2.2 వేల కోట్ల భారం తగ్గుతుందని మంత్రి వివరించారు. వంట గ్యాస్ వాడకాన్ని తగ్గించేందుకు కోనికల్ గీజర్ల వాడకాన్ని తప్పనిసరి చేయనున్నట్లు తెలిపారు. దీంతో మరో 9.2 వేల కోట్ల రూపాయలు ఆదా చేయాలని, వీధి లైట్లను ఆల్టర్నేటివ్‌గా ఉపయోగించడం ద్వారా రూ.4వేల కోట్లు పొదుపు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి క్వాజా ఆసిఫ్ వివరించారు. అయితే పాక్ వద్ద తగినంత ఇంధనం, బొగ్గు లేకపోవడంతో దాని పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిని చూస్తుంటే అచ్చం శ్రీలంక పతనం సమయంలో జరిగిన విషయాలు గుర్తుకువస్తున్నాయి. నిల్వలు అడుగంటడం వల్ల అక్కడ విద్యుత్ ఉత్పత్తి తీవ్రంగా ప్రభావితం అవుతోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లో కరెంటు కొరత పెరగడంతో పాక్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. కరెంటు కష్టాలు తీవ్రరూపం దాల్చడంతో దాయాది ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇది కేవలం పాక్ ప్రజలను మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాక్ దివాళా తీయడం కాయం అన్నట్లు వార్తలు కూడా పెద్దఎత్తున వస్తున్నాయి. దిగజారుతున్న తన ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు, తన విదేశీ మారక నిల్వలను కాపాడుకునేందుకు పాక్ రంగంలోకి దిగింది. డిసెంబర్ మాసనంలోని లెక్కల ప్రకారం పాక్ వద్దకేవలం నెల రోజులకు సరిపడా దిగుమతుల చెల్లింపుకు సరిపోయే విదేశీ మారకం మాత్రమే ఉంది. అందుకే కొన్ని నెలల నుంచి పొదుపు దారిలో దిగిన పాక్.. ఇండియా, చైనా నుంచి టీ దిగుమతిని తగ్గించింది. దీనికి బదులు లస్సీ వంటి ఇతర దేశీయ పానీయాలను త్రాగాలని ప్రజలను కోరింది. దాదాపు అలాంటి ప్రకటనే ఇప్పుడు వెలువడింది. అదేవిధంగా పాకిస్థాన్ అన్ని ప్రభుత్వ సంస్థలు, విభాగాలు తక్షణమే విద్యుత్ వినియోగాన్ని 30శాతం తగ్గించాలని పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ కూడా ఆదేశించారు.

పైగా పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం 24.5శాతానికి పెరిగిన తర్వాత తాజాగా ప్రజలపై విద్యుత్ పిడుగు పడడంతో ఆందోళనలో ఉన్నారు. ఇది పెరిగిన మాంద్యానికి సంకేతం అని కూడా మరికొందరు భావిస్తున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 175
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,79,131

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 175కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,131 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,854 మంది కోలుకోగా 2570 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,707కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,709కి చేరగా, 79,88,156 మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,609కి చేరింది. అందులో 67,55,632మంది కోలుకున్నారు. 71,558మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,110 చేరింది. అందులో 40,31,494మంది కోలుకున్నారు.

# ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధక్షేత్రం
## సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్ నియామకం




సియాచిన్, జనవరి4: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధభూమిగా పేరొందిన సియాచిన్‌లో భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లోని హిమాలయ పర్వత సానువుల్లో మొదటిసారి భద్రతా విధుల నిర్వహణకు తొలిసారిగా ఓ మహిళా ఆఫీసర్ నియమితులయ్యారు. సైన్యంలోని ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ విభాగానికి చెందిన కెప్టెన్ శివ చౌహాన్ రక్షణ బాధ్యతలు చేపట్టారు. దీనికంటే ముందు కొన్ని నెలల పాటు సియాచిన్ బ్యాటిల్ స్కూల్లో ఆమె శిక్షణ పొందారు. ఇక్కడ అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో, అధిక మంచు, మైనస్‌డిగ్రీల ఉష్ణోగ్రత నడుమ విధులు నిర్వహించడం అంత సులభం కాదు. ఈ ప్రాంతం సముద్ర మట్టానికి 15632 అడుగుల ఎత్తులో ఉంటుంది. కఠోర శిక్షణ అనంతరం కుమార్ పోస్ట్ వద్ద శివ చౌహాన్‌ను నియమించినట్లు ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ ప్రకటించింది. కెప్టెన్ శివ చౌహాన్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి. 11 ఏళ్ల వయసులో తండ్రి మరణించగా, తల్లి కుటుంబ బాధ్యతలు చేపట్టి, శివను చదివించింది. భారత సాయుధ దళాల్లో చేరి దేశానికి సేవలు అందించాలన్న అభిలాషతో ఆమె సైన్యంలో ప్రవేశం పొందారు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీలో శిక్షణ పొందారు. అసాధారణ ప్రతిభా సామర్థ్యాలు ప్రదర్శించడంతో సియాచిన్‌లో బ్యాటిల్ స్కూల్ శిక్షణకు ఎంపికయ్యారు. దీన్ని సైతం విజయవంతంగా పూర్తి చేసుకుని సియాచిన్‌లోని ఓ పోస్ట్ వద్ద తాజాగా నియమితులయ్యారు.

# 6465 విద్యుత్ బస్సుల కొనుగోలుకు టెండర్
## కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ,జనవరి 4:** దేశంలోని ఆరురాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో నడిపేందుకుగాను కేంద్ర ప్రభుత్వం పరిధిలోని కన్వర్జన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ 6465 విద్యుత్ బస్సుల కొనుగోలుకు ఆర్డరు ఇచ్చింది. ఈ టెండరు విలువ 30,800 కోట్లుగా ఉంది. ఏకీకృత టెండర్‌ద్వారా విద్యుత్ బస్సులు ఢిల్లీ, తెలంగాణ, హర్యానా, గుజరాత్‌లోని సూరత్, కేరల, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ బస్సులను నడపాలని నిర్ణయించారు. సిఇఎస్ఎల్ కేంద్రప్రభుత్వ పరిధిలోని ఇంధన సంరక్షణ సేవలసంస్థకు అనుబంధ సంస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. జాతీయ విద్యుత్ బస్సుల పథకం కింద మొట్టమొదటి టెండర్ ఇదే అవుతుంది. 12 మీటర్ల బస్సు ఇంట్రాసిటీకి, 12 మీటర్ల బస్సు ఇంటర్‌సిటీ, తొమ్మిది, ఏడు మీటర్ల బస్సులను కూడా వివిధ కేటగిరీల్లో నడిపించారు. దేశవ్యాప్తంగా జాతీయ విద్యుత్ బస్సులపథకం కింద 50 వేల బస్సులను నడపాలని కేంద్రం నిర్ణయించింది. రవాణాశాఖలో డీజిల్‌బస్సుల స్థానంలో వీటిని నడుపుతారు. రాష్ట్రరవాణా శాఖలు కూడా వీటిలో భాగస్వాములుగా ఉంటాయి. అలాగే రాష్ట్రాల డిస్కమ్‌లు కూడా ఈ విద్యుత్‌బస్సులకోసం ఛార్జింగ్ సౌకర్యాలు ఏర్పాటుచేయాలని కేంద్రం సూచించింది. దేశంలో డీజిల్ వ్యయాన్ని తగ్గించేందుకు విద్యుత్ బస్సులను అమలుకు తీసుకురావాలని నీతి ఆయోగ్ సిఫారసులుచేసింది జాతీయ పథకం కింద 50 వేల బస్సులను కొనుగోలు చేయాలని సిఇఎస్ఎల్‌కు అప్పగించింది. ఏకీకృత టెండర్‌ను 5450 బస్సుల కొనుగోలుకు జారీచేసింది. ఫేమ్2 సబ్సిడీ పథకం అమలుతో పాటు డీజిల్, సిఎన్‌జితోపోలిస్తే ఇంధనం 27శాతం, 25శాతం తక్కువగా ఉంటుందని అంచనా వేసారు. అలాగే ఎలాంటి సబ్సిడీలు లేకపోయినా ఇబస్సుల్లో ఇందన ఆదాకారణంగా వీటిని ప్రనయోగాత్మకంగా పైలట్‌ప్రాజెక్టుకింద అమలు చేయాలని నిర్ణయించారు. ప్రక్రియను 2021జులైలోనే ప్రారంభించారు.

## పశువుల కాపరిపై జిల్లా కలెక్టర్ దురుసు ప్రవర్తన

# గేదెలు అడ్డువస్తే నిరుపేదకు జరిమానా

### సెల్ ఫోన్ తీసుకుని కలెక్టర్ బెదిరించారన్న బాధితుడు

### కలెక్టర్ తీరుపై జిల్లా ప్రజల విమర్శలు

**మంగపేట జనవరి4, ప్రభాతవార్త :** మంగపేట మండలంలో వింత సంఘటన చోటు చేసుకుంది. రోడ్డుకు గేదెలు అడ్డు వచ్చాయని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య పశువుల కాపరిపై తన ప్రతాపాన్ని చూపారు. భోరునర్సాపురం నుండి ములుగు జిల్లా కేంద్రం వైపుకు జిల్లా కలెక్టర్ వెళ్ళుతున్న క్రమంలో అదే రోడ్డు మీదుగా గేదెలు వెళ్ళుతున్న క్రమంలో కలెక్టర్ వాహనానికి ఆటంకం కలిగిందని కలెక్టర్ వస్తుంటే గేదెలను రోడ్డు మీదుగా తోలు కెళ్ళుతా, ఇటురా అని కలెక్టర్ గల్లా పట్టు కోవడానికి ప్రయత్నించగా పశువుల కాపరి బయపడి దూరంగా వెళ్ళడంతో ఇటురా అని కోపంగా అరవడంతో బయపడిన బోయిన యాకయ్య(పశువుల కాపరి) ఆయన వద్దకు రావడంతో నీకు ఫోన్ ఉందా అని అడగ్గా లేదని చెప్పడంతో బయటకు తీయి లేకుంటే బొక్కలు ఇరుగుతాయని బెదిరించడంతో ఆయన సెల్ ఫోన్ తీసుకుని స్థానిక పంచాయితీ అధికారులను పిలిపించి ఇతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో వెంటనే స్పందించిన పంచాయితీ అధికారులు పశువుల కాపరి యాకయ్యకు నోటీసు అందించారు. రూపాయలు 75వందలు జరిమానా విధించారు. తనకు ఉన్న చిన్నపాటి ఇంటికి నెంబర్‌ను రద్దు చేశారు. నీటి సరఫరాను బంద్ చేశారు. సారూ నన్ను క్షమించండి ఆసారు కలెక్టరు అని తెలియదు ఆయన వస్తున్నారని తెలిస్తే నేను గేదెలను రోడ్డు ప్రక్క నుండి రానీయక పోదును ఆయన వెళ్ళే వరకు అడవిలోనే ఉండే వాడినని బాదితుడు అధికారులను వుడుకున్నాడు. తనది రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి అని మాది నిరుపేద కుటుంబమని తెలిపినా అధికారు ఆయన మాటను లెక్క చేయ లేదు. తనకు నెలకు కనీసం 3నుండి4వేల వరకు వస్తాయని 7500 రూపాయలు కట్టాలంటే 2నెలలు కడుపు కట్టుకుని మాకుటుంబం అంతా పస్తులుండాలని ఆయన వుడుకునాన ఉపయోగం లేక పోయింది. జిల్లా కలెక్టర్ చర్యకు జిల్లా వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి పిచుకపైన బ్రహ్మాస్త్రం అంటే ఇదేనని జిల్లా పరిపాలన అధికారి ఈవిధంగా ప్రవర్తించడంతో అక్క ఉన్న వారు నివ్వెర పోయారు.

## జాతీయ గుర్తింపునకు పిహెచ్‌సిని తనిఖీ చేసిన కేంద్ర వైద్యనిపుణుల బృందం

**రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జాతీయ ఆరోగ్య భద్రతా ప్రమాణాల పరిశీలన బృందం తనిఖీలు చేసారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఇవ్వడానికి అన్ని వైద్యసేవలుపై త్రిపుర నుండి వచ్చిన వైద్యనిపుణులు డా.అలక్‌దాస్, పశ్చిమ బెంగాల్ నుండి వచ్చిన డా. రంజిత్‌కుమార్‌లు సంయుక్తంగా పిహెచ్‌సిలో ఓపి సేవలు, ల్యాబ్, జనరల్ వార్డు, టాయిలెట్లు, బెర్త్‌వెయింటింగ్ హాలు, ఫీడర్‌అంబులెన్స్‌తో బాటు ప్రతీ దానికి క్షుణ్ణంగా చూసారు. బెర్త్‌వెయింటింగ్ హాలులో వైద్యసేవలు పొందుతున్న గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలు, బోజనాలు, మందులు అడిగి తెలుసుకున్నారు. ప్రసవాంతరం తల్లి బిడ్డను ఇంటికి తల్లిబిడ్డ వాహనంలో తరలిస్తున్నారా అని అడగటం జరిగింది. ఆసుపత్రి శుభ్రతను చూసారు. రెండు రోజులు పాటు ఈతనిఖీలను పిహెచ్‌సిలో మాత్రమే చేస్తారని అల్లూరి జిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ డా.రాకేష్ అన్నారు. వారు పరిశీలించిన అంశాలను డిల్లీలో గల ఎన్.హెచ్.ఎస్.ఆర్.సికి నివేదికను ఇస్తారన్నారు. దానికి బట్టి పిహెచ్‌సికి ఎన్ క్వాస్ సర్టిపికెట్ వస్తే ప్రతీ ఏడాది పిహెచ్‌సికి రూ.1 లక్ష వస్తుందని డా.రాకేష్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో డా.రాకేష్, రాజమండ్రి డా.నవీన, పిహెచ్‌సి



వైద్యులు డా.శ్రీదుర్గ, గా.లిఃత, సిహెచ్ఓ పద్మావతి, హెల్త్‌సూపర్‌వైజర్ సుధాకర్, యంపిహెచ్ఇఓ నాగవాసు, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, అప్పలరాజు, ఇంద్రజ, తమ్మారావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

### తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేస్తే శ్రీవారి కానుక వసూలు చేయాలి

### - తిరుపతిలోనూ అడ్డుకుంటాం

### బిజెపి రాష్ట్రఅధికారప్రతినిధి భాను

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** పరమ పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రంలో దేవదేవుడు దర్శనార్థం, ఆశీస్సులందుకోవడానికి వస్తున్న



ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు రాజకీయ వ్యాఖ్యలు చేస్తే, వారి నుంచి శ్రీవారి కానుక వసూలు చేయాలని బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి, మాజీ బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొండపై ఎవరైనా, ఏ పార్టీకి సంబంధించిన నాయకులు అయినా రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని నిబంధనలు ఉన్నాయని, అతిక్రమించి వ్యాఖ్యలు చేస్తే వారిని తిరుపతిలో అడ్డుకుంటామని అన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చిన నాయకులు స్వామివారి భక్తులుగానే ఉండాలని, ఎటువంటి రాజకీయాలు మాట్లాడకూడదని అన్నారు. ఆలయం పరిసరాల్లో రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని గతంలో టిటిడి చట్టం చేసినా అమలుచేయడంలో విఫలమైందన్నారు. ప్రశాంతత, పవిత్రతను కాపాడటంలో ప్రతి భక్తునికి, నాయకులకు ఉందన్నారు. వైకుంఠద్వారంలో బుధవారం ఉదయం వెంకన్నను భానుప్రకాష్‌రెడ్డి దర్శించుకున్నారు.

## రాష్ట్రంలోని సిఐడి కేసుల విచారణ కోర్టుల్లో పిపిల నియామకం

### -13మంది స్పెషల్ పిపిలు

**గుంటూరు లీగల్, జనవరి 4, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా సిఐడి కేసుల విచారణ కోర్టుల్లో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమిస్తు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హరిష్‌కుమార్ గుప్త ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలోని జిల్లాసెషన్ ్స కోర్టులు, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుల్లో రాష్ట్ర సిఐడి విభాగానికి సహకరించేందుకు గాను మొత్తం 13మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించారు. నేరపరిశోధన, విచారణ, కేసుల ఫైలింగ్ తదితర అంశాలపై సిఐడి పోలీసుల తరుపున ఇకపై మూడేళ్ళపాటు ఈ పిపిలు సిఐడి విచారణ కోర్టులకు హాజరుకానున్నారు. ప్రత్యేక పిపిలు గా నియమితులైన వారిలో గొట్టం శివప్రసాదరెడ్డి(గుంటూరు), బెల్లపు సత్యనారాయణ(విజయవాడ), అడపాకుల శేషుబాబు (విశాఖపట్టణం), నందూరి వెంకట సత్య లింగేశ్వర్(విజయనగరం), పిల్లి శ్రీనివాస్(కాకినాడ), మంద్ర రాజేంద్ర(ఏలూరు), కె.మెహర్ ప్రసాద్(మచిలీపట్నం), కొల్లా నాగేశ్వరరావు(ఒంగోలు), యనన్నం కనకదారి చెన్నయ్య(నెల్లూరు), పానాటి విజయకృష్ణారెడ్డి (చిత్తూరు) ,పి.రాజశేఖర్(అనంతపురం), వి.నాగలక్ష్మి(కరూ ్నలు), జి.వెంకటేశ్వరరెడ్డి(కడప) ఉన్నారు. సిఐడి కేసుల్లో ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ చట్టం, అవినీతి నిరోధక చట్ట పరిధిలోని కేసులపై కూడా ఈ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ప్రాసిక్యూషన్ నిర్వహించాల్సి ఉంటుంది. గతంలో కొన్ని కోర్టుల్లో సిఐడి పిపిలుగా కొనసాగుతున్న కొందరికి ఉద్వాసన పలికిన ప్రభుత్వం సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ నిర్వహించేందుకు గాను కొత్త నియామకాలు చేపట్టినట్లు తెలియవచ్చింది.



## వెంకన్న వైకుంఠద్వార దర్శనంలో రాష్ట్రప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరంలో రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ శుభాలు కలగాలనిశ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుతెలిపారు .

ప్రెస్ అకాడమీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబసమేతంగా తోలిసారిగా బుధవారం ఉదయం తిరుమలకుచేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని అనంతరం వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

## పంట నష్టం వస్తుందని పురుగుల మందు తాగిన రైతు మృతి

**రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త** పంటనష్టం వస్తుందని పురుగులు మందు త్రాగిన గిరిజన రైతు వైద్యసేవలు పొందుతూ మృతి చెందటం జరిగింది. రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కుంజం నాగేశ్వరరావు (48)సం. ఈఏడాది వరి, పొగాకు పంటలను వేసాడన్నారు. ఈపంటనష్టం వస్తుందని ఈనెల 2తేదీన ఉదయం ఆరు గంటలకు పొలం గడ్డి మందు త్రాగడంతో రాజవొమ్మంగి పిహెచ్‌సి కి తీసుకుని వచ్చారు. ప్రాథమిక చికిత్స చేసి రంపచోడవరం, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 4తేదీ ఉదయం తొమ్మిది గంటలకు చనిపోవడంతో అక్కడ పోలీసులకు మృతుని భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన పిర్యాదుపై సెక్షన్ 174 క్రింద కేసు నమోదు చేసామన్నారు. మృతుని ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.

## సంక్షేమంలో రాష్ట్రం మరింత ముందుకెళ్లేలా ఆశీస్సులు కోరా : మంత్రి కాకాణి

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రంపై రాజకీయాలు గురించి వ్యాఖ్యలు చేయనని, రాజకీయ అంశాలు మాట్లాడనని రాష్ట్రమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయంగా వ్యాఖ్యలు చేయడానికి కొండ దిగిన తరువాతేనని చెబుతూ, ధనుర్మాసంలో ఎంతో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నానన్నారు. రాష్ట్రప్రజలకు నూతన సంవత్సరంలో అంతా శుభాలు కలగాలని, ఈ రాష్ట్రం సంక్షేమంలో మరింత ముందుకువెళ్ళాలని దేవుణ్ని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషంగా ఉండాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని, ఆ దిశగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని కాకాణి అన్నారు . ఇందుకు అవసరమైన శక్తిని, ఆశీస్సులను కలగజేయాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు ఉదయం ఆలయంలోనికి చేరుకున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలు అందజేశారు.

## విఘ్నేష్ ఫెర్టిలిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్లో అరుదైన ఐవిఎఫ్ చికిత్సలు



సమావేశంలో మాట్లాడుతున్న ఐవిఎఫ్ చికిత్స పొందిన మహిళలు

**విజయవాడ, జనవరి 4, ప్రభాతవార్త :** విజయవాడ నగరంలో గత 15 సంవత్సరాలుగా మాతృమూర్తులకు ఎన్నో రకాల సేవలనందిస్తూ వారి ఆదరాభిమానాలను చూరగొన్న విఘ్నేష్ ఫెర్టిలిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్లో అరుదైన ఐవిఎఫ్ పద్దతి ద్వారా ఇద్దరు మహిళలు బిడ్డలకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి ఫెర్టిలిటి వైద్య నిపుణులు డా॥ కొడాలి వల్లి మాట్లాడుతూ గణపవరం'కు చెందిన ఎం.సంధ్యారాణి, కబేళా సెంటర్‌కు చెందిన ఎం.సరిత"లకు 10 సంవత్సరాల క్రితం పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ జరిగిన తరువాత దురదృష్టవశాత్తు పిల్లలు మరణించడం వల్ల వీరికి ఐవిఎఫ్ ప్రక్రియ ద్వారా పిల్లలు జన్మించారని, ఇదొక గొప్ప వరంగా భావిస్తున్నామన్నారు. 10 సంవత్సరాల తర్వాత మాతృమూర్తులై పిల్లలు ఆరోగ్యంగా ఉన్నందున, వైద్యుల శ్రద్ధకు ఇరువురు మహిళలు హాస్పిటల్‌కు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉయ్యూరు శ్రీనివాసరావు మంచి వ్యక్తి

### -రాజకీయ వేదికపైకి వచ్చారని ఉయ్యూరిని అల్లరి చేస్తున్నారు, వైకాంగ్రెస్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉయ్యూరు శ్రీనివాసరావు మంచి వ్యక్తి, తన స్నేహితుడని, అతని ఎవ్వరికి అన్యాయం చేయాలనే ఆలోచన ఉండదని వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చెందిన శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ వ్యాఖ్యానించారు. ఆయనే కాదు ఎన్నారైలను భయపెడితే ఎలా అని ప్రశ్నించారు. ఇటువంటి చర్యలు వలన రాష్ట్రంలో పేదలకు సేవలందించేందుకు ప్రవాస భారతీయులు ఎందుకు ముందుకు వస్తారన్నారు. ఉయ్యూరు శ్రీనివాసరావు ఇటీవల గుంటూరులో చీర పంపిణీ కార్యక్రమం తలపెట్టారు, చంద్రబాబు కార్యక్రమంలో అంతర్భాగంగా ఏర్పాటైన ఈ చీరపంపిణీ సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ముగ్గురు మహిళలు మృతి చెందారు. ఈ ఘటనలో ఉయ్యూరు శ్రీనివాసరావుపై కేసు నమోదైంది. మొదట ఈ కార్యక్రమాన్ని మొదట తెలుగుదేశం కార్యక్రమంగా ప్రచారం చేసిన ఆ పార్టీ తరువాత ఎన్ఆర్ఐపై నెట్టిందని మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు.

అధికార పార్టీ నేతలు తొక్కిసలాటలో ముగ్గురు మరణించడానిన్ర తీవ్రంగా ఆక్షేపించారు. ఈ కార్యక్రమానికి ముందు కందుకూరు ఘటనలో 8 మంది మరణించినా టీడీపీ గుంటూరు కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని అధికార పార్టీ నేతలు ఖండించారు. ఈ నేపథ్యంలో గుంటూరు తొక్కిసలాటకు ఉయ్యూరు శ్రీనివాసరావును బాధ్యున్ని చేయడం సరికాదని మైలవరంలో అధికార పార్టీ ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రవాస భారతీయుడు, ఉయ్యూరు పౌండేషన్ నిర్వాహకుడు శ్రీనివాస్ సమాజానికి సేవ చేయాలనే ఆసక్తితో ఉన్నారన్నారు.

చాలా కాలం నుంచి స్నేహితుడని తెలిపారు. గుంటూరులో రాజకీయ వేదికపైకి వచ్చారనే ఉద్దేశంతో కావాలని శ్రీనివాస్‌పై ఉన్నవి లేనివి కల్పించి చెప్పి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పేదల పట్ల అభిమానం ఉన్న శ్రీనివాస్ పెద్ద ఎత్తున కార్యక్రమం చేయబోయి అవస్థలు పాలయ్యారన్నారు. ప్రజలకు నష్టం కలిగించాలని కోరుకోరన్నారు.



## గిరిజన గురుకుల జె.సిని విధుల నుండి తొలగించాలి!

### -టిఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్ప నాయక్ డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, జనవరి 4 ప్రభాతవార్త:** మూడవ ఏకలవ్య ఆదర్శ గురుకులం పాఠశాలల జాతీయ క్రీడల నిర్వహణలో నిధులను దుర్వినియోగం చేసిన గురుకులం జాయింట్ సెక్రటరీ(జె.సి)ని తక్షణం విధుల నుండి తొలగించాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టిఎస్ఎఫ్) జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్ప నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు స్థానిక ఎస్వీ యూనివర్సిటీ పరిపాలనా భవనం ముందు టిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అక్కులప్ప మాట్లాడుతూ గత నెల డిసెంబర్‌లో విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల మూడవ జాతీయ క్రీడల నిర్వహణ కోసం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, శిక్షణ పేరిట ప్రభుత్వం కోట్లాది రూ॥లను కేటాయించిందన్నారు. అయితే గురుకులం జాయింట్ సెక్రటరీ ఒక్కరోజు కూడా పౌష్టికాహారం అందించకుండా, శిక్షణ, క్రీడల నిర్వహణ పేరిట భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అలాగే వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన గిరిజన క్రీడాకారులకు నాసిరకం ఆహారం పెట్టి, ఎటువంటి మెనూ పాటించకుండా నిధులను ఖర్చు చేసినట్లు దొంగ లెక్కలు చూపించారని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా గిరి పుత్రులు జాతీయ క్రీడల్లో పాల్గొనడానికి వస్తే వారికి సరైన సౌకర్యాలు కల్పించకుండా కేంద్రం విడుదల చేసిన వేల కోట్ల రూ॥లను దారి మళ్లించి, అధికారులకు, ప్రభుత్వానికి లెక్కలు చెప్పకుండా మోసం చేసిన అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రం నీ జాగీరా జగన్‌రెడ్డి?

### -నారా లోకేష్ ధ్వజం



**అమరావతి,జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాష్ట్రం నీ జాగీరా జగన్‌రెడ్డి అంటూ.. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేష్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైకాపా పోలీసులు బ్రిటీషు చట్టానికి బూజు దులిపి అర్ధరాత్రి జీఓ విడుదలచేస్తారని, తెల్లారేసరికి ఉల్లంఘిస్తున్నారని చట్టం మీ ఎదుగూరి సందింటికి ఎదురింటి చుట్టమా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు తన నియోజకవర్గంలో పర్యటించేందుకు జగన్‌రెడ్డి ఆక్షలేందని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం కుతంత్రాలన్నింటినీ కుప్పంలో ప్రయోగిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు ప్రచారరథం స్వాధీనం చేసుకున్నారని, తెదేపా కార్యకర్తలను కొట్టిస్తున్నారని విమర్శించారు.. అంతేకాకుండా తెదేపా నేతలను కూడ నిర్బంధించటం హేయమని అన్నారు. తమపై ఎన్నిఅరాచకాలకు పాల్పడినప్పటికీ ప్రభుత్వంపై ఇపుడున్న ప్రజావ్యతిరేకత తగ్గదని అన్నారు. తమ పార్టీ అధినేతకు జనాదరణ ఇంకా పెరుగుతూనే ఉంటుందన్నారు. 35ఏళ్లుగా కుప్పం జగన్‌రెడ్డి లాంటి కుట్రదారులను ఎంతోమందిని చూసిందన్నారు. తెలుగుదేశం కోట కుప్పంలో మీ కుప్పిగంతులు చెల్లవన్నారు. పసుపు సైన్యం కదం తొక్కుతోందని, జగన్‌రెడ్డి తల్లకిందులుగా తపస్సు చేసినా తమ పార్టీ అధినేత చంద్రబాబు కుప్పం పర్యటన ఆపలేవని పేర్కొన్నారు.

## 6,7,8 తేదీలలో తాడేపల్లిగూడెంలో జాతీయ స్థాయి గేదెలు, ఆవుల అందాలు, పాల పోటీలు

### - దేశీయ గోజాతి సంవర్ధక అసోసియేషన్ అధ్యక్షుడు రంగరాజు

**తాడేపల్లిగూడెం,జనవరి04,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఈ నెల 6,7,8 తేదీలలో మూడు రోజులు పాటు జాతీయ స్థాయిలో గేదెలు, ఆవుల అందాలు, పాల పోటీలు జరగనున్నాయి. దేశీయ గోజాతి సంవర్ధక అసోసియేషన్ అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు (రంగరాజు) ఆధ్వర్యంలో ఈ పోటీలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. తాడేపల్లిగూడెం నుంచి నల్లజర్ల వెళ్లే రహదారిలో పెదతాడేపల్లి గ్రామం పరిధిలో ఉన్న భారతీయ విద్యా భవన్స్ ప్రాంగణం ఈ పోటీలకు ముస్తాబవుతోంది. దీనికి సంబంధించి భారతీయ విద్యా భవన్స్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు వివరాలు వెల్లడించారు. 2010 నుంచి దేశీయ గోజాతి సంవర్ధక అసోసియేషన్ తన కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలలో పర్యటించి గోజాతి, పశుజాతి మీద ఆసక్తి ఉన్న రైతులను కలిసి అన్ని రకాల బ్రీడ్ సేకరించి ఇక్కడ పెట్టడం జరిగిందని తెలిపారు. మేలు రకం జాతి సెమన్ ను సేకరించి సెమన్ బ్యాంక్‌లో నిల్వ చేసి రైతులకు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు.

గతంలో రాజమండ్రి, భీమవరంలలో రెండేసి సార్లు చొప్పున జాతీయ స్థాయిలో ఆవులు, గేదెలు అందాలు, పాల పోటీలు నిర్వహించామని, తాడేపల్లిగూడెంలో ఇది రెండోసారి అని రంగరాజు తెలియజేసారు.

ఈ విధంగా 6వ జాతీయ స్థాయి పోటీలను ఈ నెల 6,7.8 తేదీలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. మోపురం ఉన్న జాతి ఆవులు, మొర్ర గేదెలకు పాల పోటీలు నిర్వహిస్తామన్నారు. 7వ తేదీ శనివారం ఉదయం, సాయంత్రం, 8వ తేదీ ఆదివారం ఉదయం ఇలా మూడు పూటలు పాలు తీసి అత్యధికంగా పాలు ఇచ్చిన వాటిని మొదటి మూడు స్థానాలకు ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని రంగరాజు వివరించారు. ప్రథమ బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 75 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 50 వేల రూపాయల నగదు ను అందించడం జరుగుతుందని వెల్లడి ంచారు. ఒంగోలు ఆవు, అన్ని రకాల ఆవులు, గేదెలు ఇలా మూడు కేటగిరిలుగా పాల పోటీలు, బహుమతులు ఉంటాయన్నారు.

ఇక జాతుల ప్రదర్శనకు సంబంధించి ఆవులు, గేదెలను ఆ జాతి లక్షణాలను అతి సూక్ష్మంగా పరిశీలించి జాతుల వారీగా ఛాంపియన్, ఛాంపియన్ (రిజర్వు) లుగా ఎంపిక చేయడం జరుగు తుందన్నారు.

ఛాంపియన్ స్థానంలో ఉన్న వాటికి రూ.30 వేలు, ఛాంపియన్ (రిజర్వు) స్థానంలో ఉన్న వాటికి 20 వేల రూపాయలు మొత్తాన్ని నగదు బహుమతి ఇస్తారన్నారు.



బివి సాగర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్స్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీమంత్రి, ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

## జగ్గయ్యపేట ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్స్

**జగ్గయ్యపేట, జనవరి 4, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్‌టిసి డిపో క్రీడా మైదానంలో ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న బివి సాగర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్స్ పోస్టర్లను మాజీమంత్రి, ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బుధవారం ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్స్‌లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, తృతీయ బహుమతిగా రూ.20 వేలు వంతున నగదు బహుమతి ప్రధానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## కొత్తూరులో విషాదం - క్వారీ చెరువులో జారి పడి ఇద్దరు చిన్నారులు మృతి

**తాడేపల్లిగూడెం,జనవరి04,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కొత్తూరు గ్రామంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. చెరువులోకి స్నానానికి దిగిన చిన్నారుల్లో ఇద్దరు నీట మునిగి మృత్యు వాత పడ్డారు. మరో ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు జిల్లా పెదవేగి మండలం సూర్యారావుపేటకు చెందిన అబ్బసాని మల్లయ్య, వీరమ్మ, అబ్బసాని ముత్యాలు, వెంకమ్మలు సంచార జీవితం గడుపుతుంటారు. గ్రామాలు తిరుగుతూ మేకలు మేపుకుంటూ, యాచిస్తూ జీవనం సాగిస్తుంటారు. ఈ క్రమంలో వారు కొద్ది రోజులు క్రితం కొత్తూరు గ్రామానికి సంచారంలో భాగంగా వలస వచ్చారు. బుధవారం ఉదయం వీరు యధావిధిగా మేకలు మేపేందుకు వెళ్లారు. ఈ సమయంలో వారి పిల్లలు ఐదుగురు సమీపంలోని చెరువులోకి స్నానానికి దిగారు. కొత్తూరు సచివాలయానికి, స్కూలుకు సమీపంలోనే ఈ చెరువు ఉండడం గమనార్హం. అబ్బసాని కుమారి, జాన్, పండు, రాజు, సునీతలు స్నానానికి దిగగా జాన్ కాలు జారి లోతుకు వెళ్లిపోయాడు. ఆ బాలుడ్ని రక్షించేందుకు కుమారి ప్రయత్నించి ఆమె కూడా జారిపోయింది. మిగిలిన ముగ్గురు సురక్షితంగా బయటపడి కేకలు వేయడంతో చుట్టుప్రక్కల జనం వచ్చి చెరువులోకి జారిపోయిన వారిని ఇద్దరి కోసం గాలించారు. ఈ ప్రమాదంలో అబ్బసాని కుమారి (15), అబ్బసాని జాన్ (5) ప్రాణాలు కోల్పోయారు. రూరల్ సిఐ మూర్తి, ఎస్ఐ శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్పంచ్ హనుమంతు, సచివాలయ సిబ్బంది సహాయ చర్యలను పర్యవేక్షించారు.

## కోటప్పకొండ దిగువున వేదిక నిర్మాణానికి భూమిపూజ

**నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ దిగువున పర్యాటక కేంద్రంలో నిర్మించే వేదిక నిర్మాణానికి బుధవారం కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్‌లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు మాట్లాడారు. వేదిక నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన కపలవాయి విజయ్‌కుమార్‌ను వారు అభినందించారు. అదే విధంగా రెండు రోజుల క్రితం రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. కేంద్ర పర్యాటకశాఖామంత్రి కిషన్‌రెడ్డి సహకారంతో కోటప్పకొండకు ప్రసాద్ స్కీంలో రూ.10 కోట్ల నిధులను కోటప్పకొండ అభివృద్ధి పనులకు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నివేదికలు అందించామన్నారు. మొదటి విడతలో రూ.5 కోట్లు కేంద్రం నుండి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కొండ దిగువున నిర్మించే వేదికతో వెయ్యి మందితో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. 8వతేదీ ఆదివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి మెట్ల మార్గం నుండి కొండపైకి వెళ్లడం జరుగుతుందన్నారు. పాత కోటయ్యస్వామి వద్దకు నిర్మించే మెట్ల మార్గాన్ని, రోప్ వేకు సంబంధించిన ఏర్పాట్లను ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్, పుణ్యస్నానాల ఘాట్ వద్ద శివ కుటుంబం విగ్రహాలు, ఆర్చి నిర్మాణ పనులు జరుగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పొన్నపాటిఈశ్వరరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సంక్షేమం కొనసాగాలంటే జగన్‌ను తిరిగి సిఎం చేసుకోవాలి

**నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త :** సంక్షేమం కొనసాగాలంటే జగన్‌ను తిరిగి సిఎం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టౌన్‌హాల్లో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో గత మూడున్నర ఏళ్ళుగా సంక్షేమ విప్లవాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి అర్హునికి ఇంటి వద్దకే ఆయా ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయన్నారు. పెన్షన్‌లతో పాటు డయాలసిస్ వారికి రూ.10 వేలు, పక్షవాతం వారికి రూ.5 వేలు, వికలాంగులకు రూ.3వేలు ప్రభుత్వం అందిస్తూ సిఎం జగన్ వారికి కొండంత అండగా నిలిచారని తెలిపారు. కష్టకాలం లోనూ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు కలిగే విధంగా సంక్షేమ సాయాన్ని అందించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తుందంటూ చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. కేంద్రం రూ.120 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. కందుకూరు, గుంటూరులో ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇరుకు వీధుల్లో సభలు పెట్టవద్దని ఆంక్షలు విధించడంపై దానిని తప్పుబట్టి ఎల్లో మీడియా, ప్రతిపక్షాలు గొడవలు చేయడం వారి చిల్లర రాజకీయాలకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం 65 సంవత్సరాలకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తే సిఎం జగన్ 60 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. అమ్మఒడి, చేయూత, రైతు భరోసా, ఆసరా వంటి పథకాలు ఆయా కుటుంబాలకు ఎంతో లబ్దిని కలిగిస్తున్నాయని, ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు కొరకు తిరిగి సిఎం జగన్‌కు మద్దతు తెలపాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి.రవీంద్ర, ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ - శ్రీనివాసరావు, మాగులూరి రమణారెడ్డి, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఆరుద్రోత్సవం

**నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఆరుద్రోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి బుధవారం తెలియజేశారు. జనవరి 5వతేదీ గురువారం రాత్రి 2 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. స్వామివారికి విశేష ద్రవ్యములతో అభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. త్రికోటేశ్వరస్వామికి విశేష పుష్పాలంకరణ జరుగుతుందన్నారు. ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం పౌర్ణమి రోజున కార్యక్రమం విశేషంగా నిర్వహిస్తున్నామని, భక్తులు విజయవంతం చేయాలని ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి కోరారు.

## కోళ్ళఫారంతో విద్యార్థులకు అనారోగ్యం

**నకరికల్లు, జనవరి 4 ప్రభాతవార్త :** కోళ్ళఫారంతో తరచుగా విద్యార్థులు అనారోగ్యం భారిన పడుతున్నారు. గుండ్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఉర్దూ స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు అధికారులకు కోళ్ళఫారం అక్కడి నుండి తొలగించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పాఠశాలకు సమీపంలో కోళ్ళఫారాన్ని ఏర్పాటు చేయవద్దని తెలియజేశామన్నారు. ఎటువంటి అనుమతి పత్రాలు తీసుకోకుండా కోళ్ళఫారం నిర్వహణ కొనసాగుతుందన్నారు. కోళ్ళఫారం వలన పాఠశాలలోని విద్యార్థులకు భరించలేని వాసన, తరచుగా అనారోగ్యం కలుగుతున్నాయన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కోళ్ళఫారాన్ని తొలగించాలని, వేరే ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరారు.



## అంతర్జాతీయ సంస్థకు సెక్రటరీగా రాకేష్

**నకరికల్లు, జనవరి 4 ప్రభాతవార్త :** అంతర్జాతీయ తెలుగు సాహిత్య సంస్థ అయిన శ్రీశ్రీ కళావేదికకు జిల్లా జనరల్ సెక్రటరీగా గూండాల రాకేష్ నియమితులయ్యారు. బుధవారం నియామకపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ జిల్లా జనరల్ సెక్రటరీగా తనను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సుమారు 113కు పైగా జాతీయ కవి సమ్మేళనాలను సంస్థ నిర్వహించిందని తెలిపారు. తమ నియామకానికి సహకారం అందించిన ప్రతాప్, కె.ప్రభావతి, ఈశ్వర్, భూషణం, హరిసర్వోత్తమనాయుడుకు గూండాల రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## నల్లపాటి ఇంట్లో విషాదం

**నరసరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఛైర్మన్ నల్లపాటి చంద్రం ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన సతీమణి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము మాతృమూర్తి అయినటువంటి ప్రమీలాదేవి కన్నుమూశారు. ఆమె మరణవార్త తెలుసుకొని నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రమీలాదేవి మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు, కొల్లి బ్రహ్మయ్య, డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నల్లపాటి ప్రమీలాదేవి మృతికి రంగస్థలి కళాకారులు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని రంగస్థలి తరపున తెలియజేశారు.



## నేడు ఎమ్మెల్యే శంకరరావు చేతుల మీదుగా నూతన పెన్షన్ల పంపిణీ

**క్రోసూరు, జనవరి 4 ప్రభాతవార్త :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం 10 గంటలకు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. కార్యక్రమానికి పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ముఖ్యఅతిథిగా హాజరైన నూతనంగా పెన్షన్ మంజూరైన వారికి పెన్షన్ అందించనున్నారు. ఈ కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, వాలంటీర్లు, పెన్షన్‌దారులు హాజరు కావాలన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డు అందుకున్న ఎస్తేరురాణి

**పెదకూరపాడు, జనవరి 4 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ డిపియిపి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండి ఎస్తేరురాణి తిరుపతిలో మహాత్మ జ్యోతిరావుపూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పుదుచ్చేరి గవర్నర్ డాక్టర్ తమిళిసై సుందరరాజన్ హాజరై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రసిద్ధులైన మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో తనను ఎంపిక చేసినందుకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు తులసీరామ్, జ్యూలీ సభ్యులకు ఎస్తేరురాణి కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఈ ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని ఎస్తేరురాణి తెలియజేశారు.



## భవిత సెంటర్ నందు వైద్య శిబిరం

**బెల్లంకొండ, జనవరి 4 ప్రభాతవార్త :** భవిత సెంటర్ నందు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యావనరుల కేంద్రంలో డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో రోగ నిరోధకశక్తిని పెంపొందించుకు నేందుకు ఆహారంతో పాటు జాగ్రత్తలు పాటించాలన్నారు. చలికాలంలో ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. ఆహారపు అలవాట్లు బ్యాలెన్స్ గా ఉండాలన్నారు. చలికాలం ఉష్ణోగ్రతలు భిన్నంగా ఉంటాయని తెలిపారు. జలుబు, జ్వరం, కీళ్ళవాపు నొప్పులు కలుగుతాయన్నారు. ఉసిరికాయ, నెయ్యి, బెల్లం, పసుపు, వెల్లుల్లి రోజూ ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. పాలల్లో పసుపు కలుపుకొని పడుకునే ముందు తాగాలన్నారు. ఈ సందర్భంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ నిర్మల, రోశమ్మ, కోటేశ్వరమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 'డాక్టర్ శాంతి సేవలు అభినందనీయం'

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 4, ప్రభాతవార్త :** డాక్టర్ శాంతి సేవలు అభినందనీయమని ఏపి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతలు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా ఉమెన్ స్టడిస్ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వి.శాంతిశ్రీని ఆంధ్రప్రదేశ్ బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్మానం చేసింది. ఫుడ్ అండ్ న్యూట్రిషనల్ సైన్సెస్ విభాగాధిపతిగా వివో ఎస్ చైర్మన్‌గా ఉమెన్స్ స్టడిస్ డైరెక్టర్‌గా శాంతిశ్రీ విలువైన సేవలను అందిస్తున్నారు. మహిళా అధ్యాపకురాలిగా ఎంతో విలువైన సేవలు అందిస్తున్న శాంతిశ్రీని గుర్తించి గౌరవించడం జరిగిందని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున అభినందనలు తెలిపారు. అనంతరం శాంతిశ్రీ మాట్లాడుతూ తన ఎదుగుదలకు తోడ్పాటును అందిస్తున్న కుటుంబ సభ్యులకు యూనివర్సిటీ యాజమాన్యానికి అధ్యాపకులకు పరిశోధకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



## చరిత్ర విభాగంలో పిహెచ్‌డి ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 4, ప్రభాతవార్త :** వర్సిటీలోని హిస్టరీ విభాగంలో గొంతెల్లమ్మ సోషియో హిస్టారికల్ స్టడీస్ ఇన్ వెస్ట్ గోదావరి అండ్ కృష్ణా డిస్ట్రిక్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను పెరవలి మండలంలోని కానూరు కి చెందిన మొసలి దానరాజుకు యూనివర్సిటి పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. దానరాజుకు పరిశోధనలో పర్యవేక్షకులుగా ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి వ్యవహరించారని పేర్కొన్నారు.



## బ్రిటిష్ వారిని గడగడ లాడించిన స్వాతంత్ర్య సమరసింహం నడింపల్లి'

**గుంటూరు కల్చరల్, జనవరి 4, ప్రభాతవార్త :** బ్రిటిష్ వారిని గడగడ లాడించిన స్వాతంత్ర్య సమరసింహం నడింపల్లి నరసింహారావు అని భారతదేశ చరిత్రలో ప్రప్రదమంగా బ్రిటిష్‌వారి ఆంక్షలను ఉల్లంఘించి గుంటూరు పట్టణ పురపాలక సంఘ భవనంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ధీశాలి నడింపల్లి అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో గుంటూరు నగర మొదటి మున్సిపల్ చైర్మన్ నడింపల్లి జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నడింపల్లి నరసింహారావును గుంటూరు కేసరి అని ప్రజలు పిలుచుకునేవారని ఆయన నిజంగా సింహామేమని అన్నారు. గాంధీ, నెహ్రూ రాజాజీ లాంటి అనేకమంది జాతీయ నాయకులతో సన్నిహిత సంబంధాలున్న నడింపల్లికి గుంటూరు మీద వల్లమాలిన అభిమానమన్నారు. మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాటా ్లడుతూ నడింపల్లి ప్రజ్ఞావంతుడని, బారిస్టరుగా, నాయకుడిగా, సాహసిగా ప్రజలందరి అభిమానం పొందాడన్నారు. నడింపల్లి చరిత్రను నేటితరం ప్రజలు గుంటూరు రాజకీయ, సాంఘిక తదితర చారిత్రక పరిణామాలను అవగాహన చేసుకోవడానికి తెలుసుకోవాల్సి ఉందన్నారు. తొలుత నడింపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజన్న, ఘనశ్యామాచార్యులు, జయశ్రీ తదితరులు నివాళులర్పించారు.

## పిహెచ్‌డి ప్రదానం

**గుంటూరు కల్చరల్, జనవరి 4, ప్రభాతవార్త :** స్థానిక సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాల హిందీ విభాగాధిపతి కోడి విజయకుమారి కి ఆంధ్రవిశ్వవిద్యాలయం పిహెచ్‌డీ ప్రధానం చేసింది. ఆమె "నాసీరా శర్మకి ఉపన్యాసోం మే చిత్రిత్ నారీకి సమస్యాయే" అంశంపై పరిశోధన చేశారు. ఈ సందర్భంగా కోడి విజయకుమారి మాట్లాడుతూ ప్రొఫెసర్ సయ్యద్ మెహరూన్ మార్గదర్శకత్వంలో ఈ పరిశోధనను నిర్వహించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.జ్యోత్స్న కుమారి, సహచర అధ్యాపకులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు చిన్నాభిన్నం

**గుంటూరు మెడికల్, జనవరి 4, ప్రభాతవార్త :** నానాటికీ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణంగా వాహన చోదకులు మరణించడంతోపాటు వారి కుటుంబాలు చిన్నాభిన్నమౌతున్నాయని న్యూరోసర్జన్ డాక్టర్ ఉప్పుటూరి హేమంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని అమృత హాస్పటల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు అనేకమంది తలకు తీవ్రగాయాలై కోమాలోకి వెళ్తున్న కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకుండా వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోవడంతో ఎక్కుమంది మృత్యువాత పడుతున్నారని స్పష్టంచేశారు. సిబ్బందికి అమృత హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ మద్ది వినోద్‌కుమార్, డాక్టర్ ఉప్పుటూరి అంజిత్, డాక్టర్ హేమంత్ హెల్మెట్లు అందజేశారు.



## క్రీడాదుస్తులు పంపిణీ

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 4, ప్రభాతవార్త :** బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే 18వ జాతీయ అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీల్లో పాల్గొనే గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ జట్టుకు రేమాండ్స్ షోరూమ్, గుంటూరు రౌండ్‌టేబుల్ గుంటూరు లేడిస్ సర్కిల్ 39చైర్ పర్సన్ మధుస్మిత స్పాన్సర్ చేసిన క్రీడాదుస్తులను స్థానిక చంద్రమౌళినగర్‌లోని "నాథ్ వెల్‌నెస్ వరల్డ్"లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తమ క్లబ్ ద్వారా క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. అంతర్జాతీయ అథ్లెట్ (మాజీ) కృష్ణమోహన్, రేమాండ్స్ షోరూమ్ అధినేత హరికృష్ణ, గుంటూరు రౌండ్‌టేబుల్ చైర్‌పర్సన్ టి.బాలకృష్ణలు అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. సభలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ గుంటూరుకు చెందిన 13మంది క్రీడాకారులు, ఇద్దరు అధికారులు ఈనెల 10వ తేదిన పాట్నాకు బయల్దేరుతున్నట్లు తెలిపారు. ఈ జట్టుకు రేమాండ్స్ షోరూమ్ అధినేత టి.అరుణ్‌కుమార్ స్పాన్సర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం సభ్యులు అంకాల సుబ్బారావు, కోచ్‌లు కె.రవి, శివారెడ్డి.ఎస్, భాష్యం కృష్ణారావు, అశోక్, దుర్గారావు పాల్గొన్నారు.



## చీకటి జీవోలతో ప్రజాస్వామ్యానికి తూట్లు

### : మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు

**సత్తెనపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :** చీకటి జీవోలతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నియంత్రిస్తూ జీవో తీసుకురావడం జరిగిందన్నారు. జీవో నెం.01 కాపీని పార్టీ శ్రేణులతో కలిసి తగులపెట్టారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకుల గొంతు నొక్కాలని చూడటం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్యంపై ముఖ్యమంత్రికి ఏ మాత్రం గౌరవం లేదన్నారు. నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభం కాబోతున్న తరుణంలో ఇలాంటి జీవోలను కట్టడి చేయలేరని వై.వి.ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భీమినేని వందనాదేవి, చౌటా శ్రీనివాసరావు, ఆళ్ళ సాంబయ్య, బత్తుల చంద్రశేఖర్, పి.పెద్దిరాజు, శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ బిక్షాటన

**సత్తెనపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :** సత్తెనపల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బిక్షాటన కార్యక్రమం జరిగింది. నాయకులు బొర్రా అప్పారావు, కొమ్మిశెట్టి సాంబశివరావు, రంగిశెట్టి సుమన్, నాదెండ్ల నాగేశ్వరరావు, అమరనేని నాగేశ్వరరావులు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం అనంతరం పోలీసులు అనుమతి లేదని వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



## గర్నెపూడిలో కోడెల మొబైల్ అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని గర్నెపూడి గ్రామంలో కోడెల మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా నిరు పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడారు. ఇసాక్ ఫౌండేషన్ సహకారంతో రూరల్ మండలల్లో అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయసాధన కోసం, చంద్రబాబునాయుడు సంకల్పం కోసం నిరుపేదలకు అన్నం పెట్టేందుకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్తులు నిర్వాహకులను అభినందించారు.



## సమాజంలో పత్రికా స్వేచ్ఛ ప్రతి ఒక్కరి బాధ్యత

**సత్తెనపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :** సమాజంలో పత్రికా స్వేచ్ఛ ప్రతి ఒక్కరి బాధ్యత అని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. వార్త దినపత్రిక యాజమాన్యం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రిపోర్టర్ బుజ్జిని ప్రత్యేకంగా అభినందించారు. పత్రికల మనుగడకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడెల శివరామ్‌తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## హమాలీల కూలి రేట్లు పెంచాలి

**పెదకూరపాడు, జనవరి 4 ప్రభాతవార్త :** ప్రజా పంపిణీ వ్యవస్థలో పని చేస్తుంటూ సివిల్ సప్లయీస్ ముఠా కార్మికులకు రేట్లు పెంచాలని పెదకూరపాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా హమాలీలు ఏఐటియుసి పిలుపులో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో బియ్యం గోడౌన్ వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సివిల్ సప్లయ్ హమాలీలు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. కూలీ రేట్లు అగ్రిమెంటు కాలపరిమితి 20,21 డిసెంబర్ 31 ముగిసిందని 2022 జనవరి 1 నుంచి నూతన అగ్రిమెంట్ చేయాల్సి ఉండగా 2023 సంవత్సరం జనవరి 4 వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్ యాజమాన్యం సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎటువంటి పరిష్కారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెదకూరపాడు సిపిఐ కార్యదర్శి పరగటిరాజు మాట్లాడుతూ కరోనా మొదటి రెండు దశ విజృంభించి అనేక లక్షల మంది మరణించిన కూడా తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కార్మికులు పని చేశారని గుర్తు చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం చొరవ తీసుకొని కూలీ రేట్లు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల ఏఐటియుసి హమాలీల కార్యదర్శి టి.ప్రసాద్‌శేఖర్, నాగేశ్వరరావు, సుధాకర్, యోహోవా, కొండలు, రాజారత్నం, సాంబశివరావు, అనీలు, యాకోబు, ప్రభుదాసు పాల్గొన్నారు.



## పసుపులేటి ఆంజనేయులు మృతి పార్టీకి తీరనిలోటు

**సత్తెనపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :** పసుపులేటి ఆంజనేయులు మృతి పార్టీకి తీరనిలోటని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. బుధవారం కాపు నాయకులు పసుపులేటి ఆంజనేయులు దశదిన కర్మ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారికి ధైర్యం భగవంతుడు ప్రసాధించాలని కోరుకున్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని డాక్టర్ కోడెల శివరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## మాజీ ఎంపిపికి నివాళులు

**రాజుపాలెం, జనవరి 4 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజుపాలెం మండల నాయకులు, నరసరావుపేట పార్లమెంట్ గడపగడప ఇన్‌ఛార్జి బాసు లింగారెడ్డి సతీమణి శివకుమారికి పార్టీ నాయకులు నిమ్మకాయల రాజనారాయణ బుధవారం నివాళులర్పించారు. 15వ జ్ఞాపకార్థ ప్రార్థనకు హాజరైన ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, బండి సుబ్బారెడ్డి, సర్పంచ్ అంచుల రామాంజనేయులు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## నేడు నూతన పెన్షన్ల పంపిణీ

**అచ్చంపేట, జనవరి 4 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం 9 గంటలకు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. కార్యక్రమానికి పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ముఖ్యఅతిథిగా హాజరైన నూతనంగా పెన్షన్ మంజూరైన వారికి పెన్షన్లు అందిస్తారు. ఈ కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, వాలంటీర్లు, పెన్షన్‌దారులు హాజరు కావాలన్నారు.

## మ్యాచ్ మధ్యలో లైటర్ కావాలన్న లబుషేన్



**సిడ్నీ:** ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా జట్లమధ్య సిడ్నీవేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ తొలిరోజు ఆసక్తికరమైన సన్నివేశం కనిపించింది. ప్రపంచనంబర్‌వన్ టెస్ట్‌ప్లేయర్ మార్నస్ లబుషేన్ సిగరెట్ లైటర్ కావాలంటూ డ్రెస్సింగ్‌రూమ్‌వైపు సైగచేసాడు. ఊహించని ఈ హఠాత్పరిణామంతో మైదానంలో ఉన్నవారితోసహా వ్యాఖ్యాతలు సైతం విస్తుపోయారు. ఎందుకు లైటర్ అడుగుతున్నాడో తెలియక ఆసీస్ డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉన్నవారు కాసేపు తలలు పట్టుకున్నారు. కామెంటేటర్ ఇషాగుహా అయితే లబుషేన్ సిగరెట్ కాల్చాలని అనుకుంటున్నాడేమో అంటూ సహచరులతో చర్చించాడు. మయొత్తానికి లబుషేన్ చేసిన ఈసంజ్ఞ తొలిరోజు ఆటకు హైలైట్‌గా నిలిచింది. అప్పటికే చాలాసేపు హెల్మెట్‌తో సమస్యగా ఉన్న లబుషేన్ పలుసార్లు తీస్తూ వేసుకున్న లబుషేన్ దాన్ని రిపేర్‌చేసేందుకుగాను సిగరెట్‌లైటర్ తేవాలని డ్రెస్సింగ్‌రూమ్‌కు మెసేజ్‌చేసాడు. లబుషేన్ సైగచేసిన తర్వాత డ్రెస్సింగ్‌రూమ్ సిబ్బందికి అతనెందుకు లైటర్ ఆడుగుతున్నాడో అర్థంకాలేదు. కాసేపటికి సమాచారం తెలిసి వారు లైటర్‌ను తీసుకెళ్లి లబుషేన్ సమస్య పరిష్కరించారు. ఈలైటర్‌తో లబుషేన్ హెల్మెట్ లోపలిభాగంలో కాలుస్తూ రిపేర్‌చేసాడు.



# శ్రీలంకతో భారత్ అమీతుమీ!

## నేడు పుణేలో రెండో టి20

**ముంబయి:** కొత్త ఏడాదిని థ్రిల్లింగ్ విక్టరీతో ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధంగా ఉంది. ఎలంకతోమూడు టి20ల సిరీస్‌లోభాగంగా గురువారం పూణె వేదికగా జరిగే రెండో టి20లో అమీ తుమీ తేల్చుకోనుంది. తొలిమ్యాచ్‌విజయంతో ఉత్సాహంగా ఉన్న టీమిండియా అదేజోరులో రెండో టి20ని కూడా గెలిచి మరో మ్యాచ్ మిగిలిఉండగానే 2:0తో సిరీస్ కైవసంచేసుకోవాలనుకుంటున్నది. తద్వారా మూడో టి20ని ప్రయోగాలకు వాడుకోవచ్చని, బెంచ్‌బలాన్ని పరీక్షించుకోవచ్చని భావిస్తోంది. గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిన శ్రీలంకజట్టు రెండో టి20 గెలుపే లక్ష్యంగా బరిలోకి వస్తోంది. సిరీస్‌రేసులో రెండో మ్యాచ్ గెలిచి నిలవాలన్న పట్టుదలతో ఉంది. తొలిమ్యాచ్‌లో అనూహ్యకాంబినేషన్‌తో దిగిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని రాబట్టింది. టీమ్‌కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు లేకుండానే బరిలోకి దిగే అవకాశం ఉంది. పూణె పిచ్‌స్లోగా ఉన్న నేపథ్యంలో టీమిండియా స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో బరిలోకి దిగాల్సిన అవసరం ఉంది. దీపక్‌హుటా, అక్షర్‌పటేల్, యుజ్వేంద్ర చాహల్‌రూపంలోముగ్గురు స్పిన్నర్లున్నా నాలుగో స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ లేదా వాషింగ్టన్ సుందర్‌ను తీసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే హర్షల్ పటేల్ బెంచ్‌కు పరిమితం కానున్నాడు. ముగ్గురు స్పిన్నర్లతో సరిపెట్టుకుంటామని భావిస్తే మాత్రం టీమ్ కాంబినేషన్‌లో ఎలాంటి మార్పు ఉండదు. పిచ్‌కండిషన్స్ బట్టి తుదిజట్టును ఎంపికచేస్తారు. ఇక స్టార్ బ్యాటర్ సంజుశాంసన్ రెండో టి20 ఆడటంపై సందేహాలే. మోకాలి గాయంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. తొలిటి20లో క్యాచ్ అందుకునేందుకు డైవ్‌చేసినపుడు సంజు మోకాలికి గాయం అయింది. ప్రస్తుతంముంబయిలోనే ఉన్న ఆతడు వైద్యపరీక్షల్లో ఉన్నాడు. సంజూ దూరమైతే రాహుల్‌త్రిపాఠికి ఛాన్స్ వస్తుంది. లేదంటే సుందర్ ఆడతాడు. ఓపెనర్లుగా ఇషాన్‌కిషన్, శుభమన్‌గిల్‌లు కొనసాగుతారు. ఫస్ట్‌డౌన్‌లో సూర్యకుమార్‌యాదవ్ బరిలోకి వస్తాడు. నాలుగోస్థానంలో సంజూశాంసన్, ఐదోస్థానంలో హార్థిక్‌పాండ్యా, ఆరోస్థానంలో దీపక్‌హుడా బరిలోకి దిగనున్నాడు. దీపక్ హుడా తొలిమ్యాచ్‌లో దుమ్మురేపాడు. ఇక జట్టులో పేసర్లుగా శివమ్‌మావి, ఉమ్రాన్ మాల్లిక్‌లుంటారు.ఇక తుదిజట్టులో ఇషాన్‌కిషన్, శుభమన్‌గిల్ సూర్య కుమార్ యాదవ్, సంజూ శాంసన్/ రాహుల్ త్రిపాఠి, హార్థిక్ పాండ్య దీపక్‌హుడా, అక్షర్‌పటేల్, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, హర్షల్ పటేల్/ కుల్దీప్ యాదవ్/ వాషింగ్టన్ సుందర్, శివంమావిలు ఉంటారని అంచనా.

## వైడ్ ఇవ్వలేదని అంపైర్‌పై తిట్లపురాణం!

**ముంబై:** శ్రీలంకతో జరిగే తొలి టి20లో మ్యాచ్ విన్నింగ్ పర్‌ఫార్మింగ్‌చేసిన టీమిండియా ఆల్‌రౌండర్ దీపక్ హుడాపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో సహనం కోల్పోయిన దీపక్‌హుడా అంపైర్‌పై నోరుపారేసుకున్నాడు. అసభ్యపదజాలం ఉపయోగించాడు. దీనికి సంబంధించిన విడియోనెట్టింటవైరల్‌కాగా దీపక్‌పై నెటిజన్లు మండిపడుతున్నారు. అంపైర్లను గౌరవించడంనేర్చుకోవాలని హితవు చెపుతున్నారు. అంపైర్ల తప్పిదంతో సహనం కోల్పోవడం సహజమే అయినా అసభ్యపదజాలం ఉపయోగించడం సరికాదని క్రికెట్‌మ్యాచ్‌లను కోట్లమంది వీక్షిస్తారన్న ఇంగితం ఉండాలని మండిపడుతున్నారు. భారత్ ఇన్నింగ్‌స 18వ ఓవర్‌లో ఈఘటన జరిగింది. కసున్‌రజితా వేసిన ఈ ఓవర్‌ఐదో బంతిని ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ దిశగా వేయగా వైడ్‌గా వెళ్లింది. అయితే దీపక్‌హుడా ఆఫ్‌స్టంప్‌వైపు కదలడంతో అంపైర్ అనంతపద్మనాభన్ వైడ్ ఇవ్వలేదు. దీనితో అసహనంతో దీపక్ హుడా నీ అక్క..అంటూ హిందీలో రాయలేని బూతుపదం ఉపయోగించాడు. ఇదికాస్తా స్టంప్‌మైక్‌లో రికార్డయింది. తర్వాత బంతిని సింగిల్‌తీసిన దీపక్‌హుడా వైడ్‌కోసం అంపైర్‌తో వాగ్వాదానికి కూడా దిగాడు.





## బాబానీమ్‌కరోలి ఆశీస్సులుపొందిన కోహ్లీ కపుల్!

**ముంబయి:** టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ దంపతులు బృందావనంలోని బాబానీమ్ కరోలి ఆశ్రమాన్ని సందర్శించారు. బుధవారం ఆశ్రమంలోని బాబా నీమ్‌కరోలి సమాధిస్థలిఖ దర్శించిన కోహ్లీ, అనుష్కలు బాబా ఆసీస్సులుపొందారు. ఎంతోపేరొందినీ ఆశ్రమానికి పెద్దసంఖ్యలోజనం వస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని బృందావనంలో ఉన్న ఈ ఆలయాన్ని 1967లో ప్రారంబించారు. ఆశ్రమంలోనే నీమ్‌కరోలిబాబా మహాసమాధి మందిర్‌ను నిర్మించారు. ఇక్కడ సీతారామ లక్ష్మణ, హనుమాన్ మందిరంతోపాటు రూమ్‌లను సైతం నిర్మించారు. యుపిలోని ఫిరోజాబాస్‌లోని అక్బర్‌పూర్‌లో ఒక బ్రాహ్మణకుటుంబంలో కరోలిజన్మించారు. ఇక కోహ్లీపరంగాచూసేన టి20 ప్రపంచకప్ ఆడిన తర్వాత భారత్ తిరిగొచ్చిన విరాట్ న్యూఇయర్ సెలబ్రేట్‌కోసం భార్య అనుష్కతోకలిసియుఎఇ వెళ్లాడు.అక్కడినుంచి రాగానే కోహ్లీ దంపతులు బృందావనం వెళ్లి బాబా నీమ్‌కరోలి ఆశ్రమాన్ని సందర్శించారు. విరాట్ దంపతులు బాబా నీమ్‌కరోలి అనుచరులు. వీరిద్దరూ 2022 నవంబరులో ఉత్తరాఖండ్‌లోని ఆయన ఆశ్రమాన్ని కూడా సందర్శించారు. ఆశ్రమంలో ఆలివ్‌జాకెట్, బ్లాక్‌టీషర్ట్‌తో విరాట్, బ్లాక్‌క్యాప్ ధరించగా బ్లాక్‌స్వెట్టర్‌తో అనుష్కశర్మ మాస్క్‌తో తనముఖాన్ని కవర్‌చేసింది. వీరిద్దరిఫోటోలు ఇపుడు నెట్టింట వైరల్ అయ్యాయి.




## బుల్లెట్‌వేగంతో ఉమ్రాన్‌మాలిక్ బౌలింగ్

### శ్రీలంక కెప్టెన్‌ను ఔట్‌చేసిన కాశ్మీరీ పేసర్

**వాంఖడే:** ముంబయిలోని వాంఖడే స్టేడియంలో శ్రీలంకతో జరిగిన తొలివన్డేలో భారత్‌రెండుపరుగులతేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. కీలకదశలో లంక కెప్టెన్ షనక వికెట్‌తీసిన ఉమ్రాన్‌మాలిక్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. షనకనౌట్‌చేసిన బంతిని ఉమ్రాన్ గంటకు 155 కిలోమీటర్ల వేగంతో సంధించాడు. భారత బౌలర్ విసిరిన ఫాస్ట్ బాల్ రికార్డులు నమోదుచేసింది. అంతకుముందు ఈరికార్డు జస్‌ప్రీత్ బుమ్రా పేరిట ఉంది. 153.36 కిలోమీటర్ల వేగంతో బుమ్రా సంధించాడు. ఇన్నింగ్స్ 17వ ఓవర్ బౌలింగ్‌చేసిన ఉమ్రాన్ మాలిక్ బుల్లెట్ లాంటి బంతితో షనకనుపెవిలియన్‌చేర్చాడు. బౌండరీకోసం యత్నించిన షనక ఎక్స్‌ట్రాకవర్‌లో ఉన్న చాహల్‌కు క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. షనకను ఔట్‌చేసిన బంతిని ఉమ్రాన్ మాలిక్ గంటకు 155 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసాడు. 2018:19లో జరిగిన బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీలో అడిలైడ్ వేదికగా జరిగిన తొలిటెస్టులో బుమ్రా గంటకు 153.36 కిలోమీటర్లవేగంతో బంతిని విసిరాడు. తర్వాతస్థానంలో మహ్మద్‌షమీ 153.3 కిలోమీటర్లవేగంతో సంధిస్తే నవదీప్‌సైనీ 152.85 కిలోమీటర్లవేగంతో బంతులు సంధించారు. ఈ మ్యాచ్‌లో దసున్‌షనకను ఔట్‌చేయడంద్వారా మాలిక్ మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఈమ్యాచ్‌లో ఉమ్రాన్ నాలుగు ఓవర్లలో 27 పరుగులిచ్చి రెండు వికెట్లుతీయగా అంతర్జాతీయ టి20ల్లోకి ఎంట్రీ ఇచ్చిన శివమ్‌మావి నాలుగు వికెట్లుతీసి అందరినీ ఆకట్టుకున్నాడు.

## ఐపిఎల్‌కంటే వన్డే వరల్డ్‌టోర్నీ ముఖ్యం

### మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌కంటే వన్డేప్రపంచకప్‌కే ప్రాధాన్యతనివ్వాలని టీమిండియా మాజీఓపెనర్ గౌతమ్ గంభీర్ అనానడు. ఐపిఎల్ కంటే ప్రపంచకప్ గెలవడం ముఖ్యమన్నాడు. ఈ ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డేప్రపంచకప్‌కోసం టీమిండియా పకడ్బందీగా సిద్ధంకావాలనిసూచించాడు. అవసరమైతే ఈ మెగా టోర్నీకోసం ఐపిఎల్ 2023సీజన్ ఆడకుండా ఆటగాళ్లను పక్కనపెట్టాలనికూడా తెలిపాడు. సుమారు రెండున్నరనెలలపాటు ఐపిఎల్‌జరుగుతుందని, ఆటగాళ్లపై పని ఒత్తిడిభారం కాకుండా బిసిసిఐ ప్రణాళికలు వేయాలనిగంభీర్‌సూచించాడు. అందుకోసం ఫ్రాంచైజీలతో సంప్రదింపులు జరపాలని కోరాడు. ప్రపంచకప్‌కోసం కీలక ఆటగాళ్లను ఐపిఎల్‌లో ఆడించకపోయినా ఫ్రాంచైజీలు బాధపడకూడదని చెప్పాడు. ప్రపంచకప్ కంటే ఏదీ ముఖ్యమైందికాదని సూచించాడు. ఐసిసి వన్డేప్రపంచకప్ 2023ను దృష్టిలోపెట్టుకుని భారత భవిష్యత్తుపర్యటనల ప్రణాళిక ఉంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో పాల్గొనే టాప్ ఆటగాళ్ల ఫిట్‌నెస్ ఫామ్‌పై ఎప్పటికప్పుడు ఫ్రాంచైజీలతో కలిసి ఎన్‌సిఎ పర్యవేక్షించాలనిసూచించాడు. 2023 ప్రధాన లక్ష్యం వన్డే ప్రపంచకప్ టోర్నీయే కావాలని అన్నాడు. పెద్దప్లేయర్ ఐపిఎల్ మిస్ అయినా పెద్దనష్టమేం లేదన్నాడు. ఐపిఎల్‌ప్రతి ఏడాద ఇజరుగుతుందని వరల్డ్‌కప్ నాలుగేళ్లకోసారి మాత్రమే వస్తుందని, తనవరకూ తాను ఐపిఎల్ నెగ్గడం కంటే ప్రపంచకప్ సాధించడమే ముఖ్యమని గంభీర్ స్పష్టంచేసాడు.

# లాభాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు

**న్యూఢిల్లీ, జనవరి 4:** ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గడచిన ఆర్థిక సంవత్స రంలో (2021-22) 51శాతం పెరిగి రూ.2.49 లక్షల కోట్లుగా ఉంది. ఓఎన్‌జిసి,ఇండియన్‌ఆయిల్, పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, సెయిల్ అత్యధిక లాభాలను తెచ్చి పెడు తున్నా యి. 2020-21లో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం రూ.1.65 లక్షల కోట్లుగా ఉంది. ఇక నష్టాలతో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల నష్టం అంతకుముందు ఆర్థిక సంవ త్సరంలో ఉన్న రూ.23వేల కోట్ల నుంచి రూ.15వేల కోట్లకు తగ్గింది. అంటే నష్టాన్ని 38శాతం తగ్గించుకున్నట్లు తెలుస్తోం ది. బిఎస్‌ఎన్‌ఎల్, ఎంటిఎన్‌ఎల్, ఎయిర్ ఇండియా అస్సెట్ హోల్డింగ్స్, ఈస్టర్న్‌కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, అలయన్స్ ఎయిర్ ఏవియేషన్ ఎక్కువనష్టాలతో నడుస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల స్థూల ఆదాయం 2021-22లో రూ.31.95 లక్షల కోట్లుగా ఉంది. ఇది అంతకుముందు ఆర్థికసంవత్సరంలో రూ.24.08 లక్షల కోట్లుగా ఉంది. అంటే యేడాదిలో 33శాతం వృద్ధి చెం దింది. ముఖ్యం గా పెట్రో లియం రిఫైనరీ మార్కెటింగ్, ట్రేడింగ్ అండ్ మార్కె టింగ్, పవర్ జనరేషన్ కంపెనీలే ఆదాయంలో 69శాతం వాటా సమకూరుస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరినట్లయింది. 2021-22 సంవత్సరానికి ప్రభు త్వ రంగ సంస్థలు ప్రకటించిన డివిడెండ్ రూ.1.15 లక్షల కోట్లుగా ఉంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ రూ.73 వేల కోట్లు గానే ఉంది. ఇక ప్రభుత్వరంగ సంస్థలు ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్ డ్యూటీ జిఎస్‌టి, కార్పొరేట్ పన్ను, కేంద్ర ప్రభుత్వ రుణాలపై వడ్డీ చెల్లింపులు, డివిడెండ్, ఇతర సుంకాల రూపంలో కేంద్ర ప్రభుత్వ ఖజానాకు 2021-22లో రూ.5.07 లక్షల కోట్ల భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టాయి. ఇది అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.4.97 లక్షల కోట్లుగా ఉంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు రెండు రోజుల లాభాలకు బ్రేక్ పడింది. బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలను కలవరపెట్టాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబరు సమావేశ మినిట్స్ బుధవారం రాత్రి వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. సెన్సెక్స్ చివరికి 636.75 పాయింట్లు క్షీణించి 60,657.45 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 189.60 పాయింట్లు నష్టపోయి 18,042.95 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతీ సుజుకీ, టిసిఎస్ ఈ రెండు షేర్లు మాత్రమే లాభపడ్డాయి. టాటా



స్టీల్, టాటా మోటార్స్, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.78 వద్ద నిలిచింది. రేడియంట్ క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ షేర్లు బుధవారం మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర 94రూపాయలతో పోలిస్తే షేరు 10శాతం పెరిగి 103 రూపాయల వద్ద నమోదైంది. ఢిఫెన్స్ కంపెనీ అపోలో మైక్రోసిస్టమ్స్ షేరు గత ఆరు నెలల్లో 161 శాతం లాభాలను అందించింది. బుధవారం ఇంట్రాడేలో 5శాతం పెరిగింది. చివరికి 3.46 శాతం లాభపడి రూ.317.30 వద్ద నిలిచింది. టివిఎస్ ఎలక్ట్రానిక్స్ షేర్లు 20శాతం పెరిగి 352.35 రూపాయల వద్ద అప్పర్‌సర్క్యూట్‌కి చేరింది.

## కొత్త యేడాదిలో అంబానీ ఫస్ట్ డీల్..

**ముంబై, జనవరి 4:** ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా కొనసాగుతూ వస్తున్న ముఖేష్ అంబానీ కొత్త యేడాదిలో నయా డీల్‌కు తెర తీశారు. ఈయనకు చెందిన రిలయన్స్ రిటైల్ ముఖ్యమైన ప్రకటన చేసింది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కంపెనీ గుజరాత్‌కు చెందిన సోస్యో హుజూరి బేవరేజెస్‌లో 50శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది కూల్ డ్రింక్స్ తయారు చేసే కంపెనీలు. సోస్యో బ్రాండ్ కింద కూల్ డ్రింక్స్ తయారు చేసి విక్రయిస్తోంది. ఇప్పుడు రిల యన్స్ రిటైల్‌కు చెందిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఈ బ్రాండ్‌ను సొంతం చేసుకుంది. కొత్త డీల్ ప్రకారం చూస్తే, సోస్యో హజూరి బేవరేజెస్‌లో అంబానీలకు 50శాతం వాటా, మిగిలిన సగం వాటా హజూరి కుటుం బానికి ఉంటుంది. సోస్యో హజూరి బేవరేజెస్ కంపెనీ 100 యేళ్ల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తూ రావడం విశేషం. భారత స్వాతంత్ర్య పోరాటంలో స్వదేశీ ఉద్య మం ఉత్పత్తి సోస్యోను 1923ఓ అబ్బాస్ అబ్దుల్ రహీం హజూరి స్థాపించారు. దేశీయ సాఫ్ట్ డ్రింక్స్ మార్కెట్లో కార్యకలాపాలు అందిస్తున్న ప్రముఖ కంపెనీల్లో సోస్యో హజూరి బేవరేజెస్ కూడా ఒకటిగా కొనసాగుతోంది.




రిలయన్స్ రిటైల్ తాజా జాయింట్ వెంచర్‌తో బేవరేజెస్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకో నుంది. రిలయన్స్ రిటైల్ ఇప్పటికే చంపా బ్రాండ్‌ను కూడా కొనుగోలు చేసిన విషయం విదితమే. సోస్యో ఫార్ములేషన్ అనుభవంతో కస్టమర్లకు ఇంకా వినూత్న మైన ప్రొడక్టులను కూడా అందుబాటులోకి తెచ్చే అవకా శం ఉంటుంది. ఆర్ఆర్‌వి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ మాట్లాడు తూ, వంద యేళ్ల నాటి చరిత్ర కలిగిన స్వదేశీ బేవరేజెస్ బ్రాండ్ సోస్యోను తమ కన్స్యూమర్ బ్రాండ్ పోర్ట్‌ఫోలియోలోకి ఆహ్వానిస్తున్నామ న్నారు. తమ బల మైన నెట్‌వర్క్, పరిజ్ఞానం, వినియోగదారులవల్ల సోస్యో బ్రాండ్ ఎదుగుదలకు మరింత దోహదపడతామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రిల యన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌తో భాగస్వామ్యం కుదుర్చు కోవడం ఆనందంగా ఉందని సోస్యో హజూరి బేవరేజెస్ చైర్మన్ అబ్బాస్ హజూరి తెలిపారు. తమకు బలమైన, సుముఖమైన భాగస్వామి లభించిందని, దీనివల్ల సోస్యో వేగంగా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

## 'బికె మోడీ' రియాల్టీలో వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జనవరి 4:** రానున్న ఐదేళ్లలో దేశీయంగా రియాల్టీ, వెల్‌నెస్ విభాగాలలో కార్యకలాపాల విస్తరణపై దృష్టిపెట్టినట్లు బికె మోడీ గ్రూప్ తాజాగా పేర్కొంది. భారీ వృద్ధి అవకాశాలున్న ఈ రెండు రంగాలలో బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసే ప్రణాళికల్లో ఉన్నట్లు వెల్లడించింది. రియాల్టీ, వెల్‌నెస్ విభాగాలలో కొత్త టెక్నాలజీలకు వీలున్నట్లు గ్రూప్ వ్యవస్థాపకులు బికె మోడీ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రతిపాదిత ప్రాజెక్టులలో విదేశీ ఇన్వెస్టర్లను భాగస్వాములు చేయనున్నట్లు తెలియచేశారు. ఒక డెవలపర్‌తో కలిసి ఇప్పటికే ముంబైలో వాణిజ్య రియాల్టీ ప్రాజెక్ట నిర్మాణాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ బిజినెస్‌ను మరింత విస్తరించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ స్మార్ట్ సిటీ ఆలోచనపై స్పందిస్తూ యుపిలోని రామ్‌పూర్‌లో మిక్స్‌డ్ వినియోగానికి వీలైన ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నట్లు మోడీ తెలియచేశారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14